


www.voodayam.com

Estd :1999

# వుదయం

బుధవారం, డిసెంబర్ 03, 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 283 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal






## పీఎంవో.. ఇక సేవాతీర్థ్

- కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలు న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి
- కొత్త భవనంలోకి మారనున్న ప్రధానికి కార్యాయలం

12



## 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం

- 9న లోక్‌సభలో డిబేట్!
- డిసెంబర్ 8న వందేమాతరంపై చర్చ
- కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడి

12



## అక్రమంగా ప్రవేశించే వారికి.. రక్షణలు కల్పించాలా..?

- రోహింగ్యాల అక్రమ వలసలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు
- రోహింగ్యా శరణార్థుల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్
- సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ

12

# పనుల్లో వేగం పెంచాలి

### తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌పై అధికారులకు సూచనలు

హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో వార్ రూమ్ ఏర్పాటు

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వార్ రూమ్‌లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ పనుల తీరుపై పర్యవేక్షణ



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

వార్ రూమ్ ను మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సందర్శించారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పన తోపాటు ఈనెల 8, 9న భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ సమ్మిట్ విజయవంతానికి ఏర్పాటు చేసిన కమిటీలు, వాటి పనితీరు, ప్రగతి తదితర అంశాలను డిప్యూటీ సీఎం కూలంకుషంగా చర్చించారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతానికి ఏర్పాటుచేసిన ఇన్విటేషన్, హాస్పిటాలిటీ, వేదిక, లాజిస్టిక్స్, ట్రాన్స్ పోర్ట్, ప్రోగ్రాం, కల్చరల్ ఈవెంట్స్, కమ్యూనికేషన్,...

మిగతా 12 లో..



# వేగంగా అమలు చేయాలి

పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి
- విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించాలి

**వుదయం, అమరావతి ప్రతినిధి**

విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో విద్యుదుత్పత్తి, పంపిణీలో వ్యయం తగ్గింపు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. "విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఎంవోయూలు కుదుర్చుకోవాలి. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంవోయూలు చేసుకోవాలి. రాష్ట్రంలో పీఎం కుసుమ్ సహా రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి. ఒప్పందాలు చేసుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లో కార్యాచరణ ప్రారంభించేలా చూడాలి. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు మరో ఏడాది ప్రోత్సాహకాలు కొనసాగించాలి. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు వినియోగించాలి. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల్లోనూ విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఆర్టీసీకి త్వరలోనే వెయ్యి ఈవీ బస్సులు వస్తాయి. రాష్ట్రంలో 5వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి"అని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. సమీక్షలో విద్యుత్ వ్యవస్థపై గత ప్రభుత్వ విధానాలు ప్రస్తావనకు వచ్చాయి. అసమర్థ నిర్ణయాలతో ...

మిగతా 12లో..

'డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్ ఆఫ్ ఇండియా'గా

# తెలంగాణ

### రాష్ట్రంలో డ్రోన్ మాన్యుఫ్యాక్చరింగ్, టెస్టింగ్ కారిడార్‌కు ప్రణాళికలు

- రూ.850 కోట్లతో మహేశ్వరంలో 'జేఎస్ డబ్ల్యూ యూఏవీ ఫెసిలిటీ'
- ఏటా 300 వరకు వీటీఏటీ డ్రోన్ల ఉత్పత్తి... కొత్తగా 300 మందికి ఉద్యోగాలు
- 'భూమి పూజ' కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి




**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

తెలంగాణను 'డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్ ఆఫ్ ఇండియా'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అడ్వాన్స్‌డ్ అన్ మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్స్, డిఫెన్స్ ఇన్నోవేషన్ లో రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్ గా మార్చేలా 'ఎకోసిస్టం'ను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో డ్రోన్ మాన్యుఫ్యాక్చరింగ్, టెస్టింగ్ కారిడార్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. మంగళవారం జేఎస్ డబ్ల్యూ, షీల్డ్ ఏఐ సంయుక్తంగా రూ.850 కోట్లతో మహేశ్వరంలోని ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చర్ క్లస్టర్(ఈఎంసీ)లో ఏర్పాటు చేయనున్న 'జేఎస్ డబ్ల్యూ అన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికిల్(యూఏవీ) ఫెసిలిటీ' భూమి పూజకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... డ్రోన్లు, శాటిలైట్లు, సైబర్ సిస్టమ్స్, ఏఐ అనేవి ఇకపై భవిష్యత్తు సాంకేతికతలు కావని, అవి ఇప్పటికే ఆధునిక యుద్ధాల నిర్వహణ వ్యవస్థగా మారాయన్నారు. ఇప్పుడున్న..

మిగతా 12లో..




## బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీఐటీయూ నేతల పిలుపు
- ఈనెల 7-9 తేదీల్లో రాష్ట్ర మహాసభలు

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

సిఐటియు రాష్ట్ర ఐదో మహాసభలు 2025 డిశంబర్ 7 నుంచి 9వరకు మెదక్ పట్టణంలో జరుగుతున్నాయి. డిసెంబర్ 7న బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఆ సభలో జాతీయ నేతలు పాల్గొనున్నారని, కావున కార్మిక వర్గం పెద్ద ఎత్తున బహిరంగసభలో పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కేంద్రం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో మెదక్ లో జరగబోయే రాష్ట్ర మహాసభల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షలు చుక్క రాములుమాట్లాడుతూ.. మహాసభల ప్రారంభ రోజున మెదక్ పట్టణంలో బహిరంగసభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు ముఖ్యవక్తగా సిఐటియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ ప్రధాన కార్యదర్శి,...

మిగతా 12 లో..

# రాజ్ భవన్.. ఇక నుంచి లోక్ భవన్

### కేంద్ర ప్రభుత్వం ఆదేశం.. ఉత్తర్వులు జారీ




అన్ని రాష్ట్రాల్లోని గవర్నర్ల నివాసాల పేర్లను రాజ్ భవన్ నుంచి లోక్ భవన్‌గా మార్చాలంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు రాష్ట్రాలు ఆ మేరకు పేర్లను మార్చాయి. తాజాగా హైదరాబాద్‌లోని రాజ్ భవన్ పేరును కూడా అధికారులు లోక్ భవన్‌గా మార్చారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

**- వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

## గ్లోబల్ సమ్మిట్ అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానాలు

- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం
- అందించనున్న మంత్రులు

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

TELANGANA RISING GLOBAL SUMMIT

హైదరాబాద్‌లో ఈనెల 8,9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రాష్ట్రాల సీఎం లను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. స్వయంగా మన రాష్ట్ర మంత్రులు వెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి ఈ సదస్సుకు ఆహ్వానిస్తారు. ఎవరెవరు ఏ ఏ రాష్ట్రాలకు...

మిగతా 12 లో..

ప్రతిపక్షాల మెడలో కట్టిన భారీ మొద్దు..

# రాహుల్ గాంధీ నాయకత్వం

### ఆయనకు దేశ భవిష్యత్తుపై విజన్ లేదు..

- జాతీయస్థాయిలో కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీగా పూర్తిగా విఫలం
- మోడీకి అతిపెద్ద బలంగా రాహుల్ గాంధీ, ఆయన నాయకత్వం
- ఏనాటికైనా ప్రాంతీయ పార్టీలే బీజేపీకి ప్రత్నామ్నాయం
- తెలంగాణ ప్రభుత్వం నుంచి ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నది
- చెన్నైలో జరిగిన శివ్ నాడార్ ఫౌండేషన్ సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు



**చెన్నై** : జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా తీవ్రంగా విఫలమైందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఒక ఎజెండాను, ఒక మోడల్‌ను దేశానికి అందించడంలో దేశంలోనే అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. దేశ ప్రధానికి అతిపెద్ద బలంగా రాహుల్ గాంధీ, ఆయన నాయకత్వం మారాయని అన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత దేశంలో కాంగ్రెస్ పార్టీ సాధించింది ఏమీ లేదని, మరోవైపు రాహుల్ గాంధీకి దేశ భవిష్యత్తుకు సంబంధించిన దీర్ఘకాల విజన్ లేదు అన్నారు. దేశంలోని ఆర్థిక వ్యవస్థ పైన, ఉద్యోగ ఉపాధి అవకాశాల పైన, ఇన్నోవేషన్ పైన, పారిశ్రామిక ప్రగతి పైన రాహుల్ గాంధీ భవిష్యత్తు గురించి మాట్లాడడం ఏనాడు చూడలేదని కేటీఆర్ అన్నారు. ఈ అంశాలు రాహుల్ గాంధీకి ఒక విజన్ ఉన్నట్లు అనిపించడం లేదు అన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులు భవిష్యత్తులోనూ కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బీజేపీని ఎదుర్కోవడం కష్టమని, ఆ పని కేవలం ప్రాంతీయ పార్టీలకే సాధ్యం అవుతుందని అన్నారు. బీహార్ వంటి రాష్ట్రాల్లో తోక పార్టీ లాంటి కాంగ్రెస్.... అనేక స్థానాల్లో పోటీ చేస్తామని మొండికి వేయడం వల్లనే బీజేపీకి రాజకీయ లబ్ధి చేకూరుతుందని అన్నారు. గతంలో కేసీఆర్ గారు ప్రాంతీయ పార్టీల వేదిక ఒకటి ఏర్పాటు చేసి దేశానికి ప్రత్యామ్నాయ నమూనాను అందించాలని ప్రయత్నం చేశారని, దురదృష్టవశాత్తు అది ముందుకు పోలేదన్నారు. దేశంలోని ప్రతిపక్షం మెడలో కట్టిన పెద్ద మొద్దు లెక్కన రాహుల్ గాంధీ నాయకత్వం తయారైంది అన్నారు. అందుకే వరుసగా ఒక రాష్ట్రం తర్వాత ఇంకొక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ కోల్పోతూ వస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చినప్పుడు కనీసం లక్ష కోట్ల ప్రాజెక్ట్ వ్యయం లేని కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి జరిగిందని మాట్లాడడం అయన అజ్ఞానానికి నిదర్శం అన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దేశ ద్రోహులుగా ముద్ర వేసి వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. బిజెపి పది సంవత్సరాల్లో విభజన రాజకీయాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లిందని, అయితే బిజెపి విభజన రాజకీయాలను ఎండగట్టడంలో ప్రతిపక్షాలుగా మేము విఫలం అయ్యామని కెటిఆర్ అన్నారు.

చెన్నైలో మంగళవారం జరిగిన శివ్ నాడార్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మక సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్ట్ శోమా చౌదరి ఆధ్వర్యంలో ఐటీసీ గ్రాండ్ చోళా వేదికగా ఈ కార్యక్రమం జరుగుతోంది. ఈ సదస్సులో "రిబూటింగ్ ది రిపబ్లిక్" అనే అంశంపై కేటీఆర్ తన అభిప్రాయాలు పంచుకున్నారు. దేశాభివృద్ధిలో రాజకీయాలు మరియు టెక్నాలజీ పాత్ర, ఇన్నోవేషన్ హబ్‌ల ఆవశ్యకత, సమ్మిళిత ఆర్థికాభివృద్ధిపై కేటీఆర్ తన ఆలోచనలను పంచుకున్నారు. ఈ వేదిక ద్వారా జాతీయ రాజకీయాలకు సంబంధించిన పలు కీలక అంశాలను కూడా ఆయన ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న పరిణామాల పైన కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాల పాటు అనేక రంగాల్లో ముఖ్యంగా ఆర్థిక ప్రగతి అద్భుతంగా సాధించిన తెలంగాణ రెండు సంవత్సరాల్లో వెనుకబడడం బాధాకరమన్నారు. మంచిగా నడుస్తున్న వ్యవస్థలను ఇబ్బందులకు గురి చేసినందుకే రాష్ట్రం ప్రస్తుతం వేగంగా ముందుకు పోవడం లేదన్నారు. ఒకప్పుడు థామస్ పెయిన్.. ప్రభుత్వాల నుంచి ప్రజలను కాపాడుకోవడమే దేశభక్తుల యొక్క ప్రథమ కర్తవ్యం అని చెప్పిన మాటలు ఇప్పుడు తెలంగాణలోని పరిపాలనను చూస్తే గుర్తుకు వస్తుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..

మిగతా 12 లో..

# మహా ధర్నా ఎవరికోసం? ఎందుకోసం?

- మీ వైఫల్యాలను ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారా?
- మీ నాటకాలను జర్నలిస్టులు గమనిస్తున్నారు
- డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్




**వుదయం, కరీంనగర్**

తమ అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరు జర్నలిస్టుల సమస్యలపై భారీ ధర్నా పేరుతో కొత్త నాటకాలకు తెరతీసారని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. వాస్తవానికి ఈ నాయకుల కారణంగానే రాష్ట్రంలోని మెజారిటీ జర్నలిస్టులు ప్రభుత్వానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ప్రభుత్వానికి మధ్య అగాథం పెంచి ప్రస్తుతం దానిని తమ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం కరీంనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లుగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు రాకపోవడానికి కారణాలు, కారకులు ఎవరని ప్రశ్నించారు. అక్రిడిటేషన్ విధివిధానాలు నిర్ధారించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ ఇంతకాలం ఏం చేసిందని? ప్రశ్నించారు.అక్రిడిటేషన్ విధి విధానాల రూపకల్పన పూర్తయిందా? సంబంధిత నివేదిక ప్రభుత్వానికి సమర్పించారా? సమర్పిస్తే ప్రభుత్వమే కాలయాపన చేస్తుందా? వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత రూపకల్పన కమిటీకి చైర్మన్‌గా ఉన్న వ్యక్తిపై ఉందన్నారు. తమ వైఫల్యాలను ప్రభుత్వంపై రుద్దేందుకు సంఘాల పేరుతో కొందరు ఆడుతున్న కపటనాటకాలను జర్నలిస్టు సమాజం గమనిస్తూనే ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో సమాచార శాఖ వైఫల్యం చెందిందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు మాట్లాడడం, ప్రభుత్వ చలువతో అధికారంలోకి..

మిగతా 12 లో..

వుదయం



# రహదారి విస్తరణల్లో బాధితులకు పూర్తి న్యాయం

- నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్
- ఆర్డీపి-2, ఎన్‌హెచ్-340 రహదారుల విస్తరణపై సమీక్ష
- పత్రాలు సమర్పించేవారికి త్వరితగతిన పరిహారం



**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి** :నగరంలో కొనసాగుతున్న రహదారి విస్తరణ పనుల్లో భూమి, భవనాలు కోల్పోయే బాధితులందరికీ పూర్తి స్థాయి న్యాయం చేస్తామని కమిషనర్ తెలిపారు. నగరపాలక కార్యాలయంలో కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు (ఆర్డీపి-2), చెక్‌పోస్ట్ నుండి ఎస్ఎస్ గార్డెన్స్ వరకు రహదారి విస్తరణ పురోగతిపై పట్టణ ప్రణాళిక అధికారులతో కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాధితులకు ట్రాఫిక్ నియంత్రణకు రహదారుల విస్తరణ ఆవశ్యకతను వివరించి, యాజమాన్య పత్రాలను తీసుకోవాలని ఆదేశించారు. కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణలో ప్రభావితమవుతున్న 82 ఆస్తుల యజమానులతో మాట్లాడి, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

ఎన్‌హెచ్-340సి రహదారి విస్తరణకు సంబంధించిన 201 ప్రభావిత ఆస్తుల యజమానులతో ఇరువైపులా సమగ్రంగా మాట్లాడి, వారి సందేహాలను నివృత్తి చేయాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నగరాభివృద్ధికి ప్రజల సహకారం కీలకం కాబట్టి, స్వచ్ఛంద సహకారం అందిస్తే అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని కమిషనర్ పేర్కొన్నారు. సమీక్షలో ఇంచార్జీ సిటి ప్లానర్ బి.వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ ఇంస్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెంచలయ్యను హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి

## అనంతసాగరం మండలం సిపిఎం నాయకులు



**ఆత్మకూరు రూరల్ అనంతసాగరం డిసెంబర్ 2వ తేదీ ఉదయం ప్రతినిధి** సిపిఎం పార్టీ సభ్యుడు పెంచలయ్యను గంజాయి ముఠా చేసిన హత్యకు అనంతసాగరం బస్ స్టాండ్ సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంతాపం తెలిపి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగళ పుల్లయ్య, సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటీ కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ పెంచలయ్య నెల్లూరు RDT కాలనిలో సిపిఎం పార్టీ సభ్యుడుగా,ప్రజానాట్యమండలి నాయకుడు ఉన్నాడు.RDT కాలనిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమలు జరగకుండా ముఖ్యంగా గంజాయి,మాదక ద్రవ్యాలు తమ కాలనీలో అమ్మకుండా ఉండటానికి RDT కాలని అభివృద్ధి సంఘం ఏర్పాటు చేసి యువతను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడానికి వారికి అవగాహన కల్పిస్తూ గంజాయి,డాక్స్ ముఠాకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుండేవాడని అన్నారు.తమ గంజాయి వ్యాపారాలకు అడ్డుగా ఉన్నదని కక్ష పెంచుకోన గంజాయి ముఠా శుక్రవారం సాయంత్రం అత్యంత దారుణంగా హత్య చేశారని అన్నారు. పెంచలయ్య ను హత్య చేయించిన అరవ కామాక్షి,ఆమె ముఠా సభ్యులను కఠినంగా శిక్షించాలని అలాగే జిల్లాలో గంజాయి ముఠాలు ఎక్కువగా ఉన్నాయని వారి వల్ల జిల్లాలో హత్యలు జరుగుతున్నాయని అన్నారు. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లాలో నేరాలు ఎక్కువ జరుగుతున్నాయని పోలీసులు వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి ముఠాలను ఏ రాజకీయ పార్టీ కూడా ప్రోత్సహించకూడదని అలాంటి వారిని దూరంగా పెట్టాలని అన్నారు. జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను నిషేధించాలని అన్నారు.అనంతసాగరం మండలకేంద్రం లో బంద్ జయప్రదంగా నిర్వహించడానికి స్వచ్ఛందంగా మూసివేసిన దుకాణాదారులకు, వ్యారస్తులకు,టిఫిన్ , టీ అంగడిదారులకు, పాఠశాలల యాజమాన్యంలకు, ప్రజలకు, పోలీస్ సిబ్బంది కి,సిపిఎం పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ బంద్ కు అనంతసాగరం గ్రామ నాయకులు సద్ద రవీందర్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు ,వేము పెంచలయ్య,గాడి సుధాకర్, జక్రయ్య, నాగులూరు వెంకటేష్, సందాని, మస్తాన్,ఫక్రూసా, ఇమ్రాన్ ,వంశీ, పెంచల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

- 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్
- ఇప్పటి వరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కంట్రోల్ రూమ్ ను పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్



**విజయవాడ డిసెంబర్ 2 వుదయం ప్రతినిధి** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇప్పటి వరకు రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రైతులు ధాన్యం విక్రయ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విజయవాడ కానూరు సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులోకి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏ సమస్యైనా వెంటనే తెలియజేయడానికి 1967 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ నంబర్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు టోకెన్ రావడంలో ఆలస్యం ఆర్ఎస్కే /మిల్లులో తూకం సమస్యలు, ఎఫ్‌టిఓ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత, ఏదైనా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ఆగిపోవడం... తదితర సమస్యలపై 1967 కి కాల్ చేయవచ్చు అన్నారు. కాల్ చేసే ముందు రైతులు ఈ వివరాలు సిద్ధం చేసుకోవాలి: ఆధార్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్,టోకెన్ నెంబర్, గ్రామం పేరు,ఆర్ఎస్కే వివరాలు కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపబడుతుంది. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు అధికారులు ఫాలోఅప్ చేస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై అధికారులు మండలాల వారీగా రైతులు, రైస్ మిల్లర్లు, ఆర్ఎస్కే నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని తక్షణ సూచనలు అందిస్తున్నారన్నారు.

## నేడు మండలి గొట్టిపాటి జయంతి వేడుకలు

### ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**అవనిగడ్డ డిసెంబర్02(వుదయం ప్రతినిధి):** రైతు పెద్ద, పద్మభూషణ్ గొట్టిపాటి బ్రహ్మయ్య 127వ జయంతి, దివిసీమ గాంధీ, తెలుగు జాతి రత్నం మండలి వెంకట కృష్ణారావు శత జయంతి బుధవారం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గొట్టిపాటి బ్రహ్మయ్య, మండలి వెంకట కృష్ణారావు గురుశిష్యులుగా ఉండే వారని, వారిద్దరి జయంతి సందర్భంగా ఘంటసాలలోని శ్రీ అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో సంస్మరణ సభ, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణా,గుంటూరు జిల్లాల శాసన మండలి సభ్యులు, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండపం వద్ద ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆస్టర్ రమేష్ హాస్పటల్స్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరు మండల పరిధిలోని తాళ్ళమాపురం రాజువారిపేట రోడ్డు నుండి సగిలిగుడ్డుపల్లెకు బిటి రోడ్డు 48 లక్షల వ్యయంతో సగిలిగుడ్డుపల్లె నందు అంతర్గత సిసి రోడ్డు 15 లక్షల వ్యయంతో పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏఈగణేష్ ,సిగినేని కొండారెడ్డి,కట్టమీది మోహన్ రెడ్డి,రఘురామిరెడ్డి,రాజేష్, కట్టమీద రామకృష్ణారెడ్డి,కట్టమీది జయవర్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మల్లిఖార్జున,తాళ్ళమాపురం సర్పంచ్ కొండారెడ్డి, రామచంద్రారెడ్డి,దండు శీను,గంగిరెడ్డి,ఈశ్వర్ రెడ్డి,రమేష్,సుబ్బయ్య,కల్లూరు నిరంజన్ రెడ్డి, ప్రసాద్,భాస్కర్ రెడ్డి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి :గిడ్డమ్మ శ్రావణి




**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి** :ఈనెల 4 వ తేదీ ఎమ్మిగనూరు పట్టణంలోని తెరు బజార్ గల మంజునాథ మినీ ఫంక్షన్ హాల్ లో జరిగే ఏపీ మహిళా సమాఖ్య జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి లు పిలుపునిచ్చారు మంగళవారం నాడు స్థానిక సి ఆర్ భవన్ నందు ఏపీ మహిళా సమాఖ్య నగర ముఖ్య నాయకులు సమావేశం నగర కార్యదర్శి వి భారతి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న గిడ్డమ్మ శ్రావణి లు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్ మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఎన్నికలకు ముందు మహిళలకు ఇస్తామన్న హామీలు పూర్తిగా అమలు చేయకుండా మాటలకే పరిమితమైందని వారు విమర్శించారు మహిళలకు ఉచిత బస్సు అని ఆర్భాటాలు చేస్తున్నారు తప్ప వారి అవసరాలకు అనుగుణంగా బస్ సర్వీసులు నడపడం లేదని విమర్శించారు, మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు చొప్పున సంవత్సరానికి 18,000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు అమలు చేయలేదని వారు విమర్శించారు, రాష్ట్రంలో మహిళా హోం శాఖ మంత్రి ఉన్నప్పటికీ మహిళలకి దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు రాష్ట్రంలో రోజురోజుకు గంజాయి విపరీతంగా పెరిగిపోయి వాటి మత్తులో మహిళల పైన దాడులు చేస్తున్నారని వాటిని అరికట్టాల్సిన పాలకులు ప్రకటనలకే పరిమితమయ్యారు తప్ప మహిళల రక్షణ గురించి పట్టించుకోవడం లేదన్నారు ఇలాంటి తరుణంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం డిసెంబర్ 4వ తేదీన ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దుర్గ భవాని పాల్గొంటున్నారని ఈ సమావేశంలో మహిళల సమస్యల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు జనరల్ బాడీ సమావేశం వేదిక కానుందని కావున సమావేశానికి ఏపీ మహిళా సమాఖ్య నాయకురాలు అందరూ హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏపీ మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు రేణుక, నగర నాయకురాలు ప్రభావతి, సుధా, పావని, సులోచనమ్మ, ఆశా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల దినోత్సవం సదస్సు వాయిదా



### దివ్యాంగు పోరాట సమితి కమిటీ నిర్ణయం

**బద్వేల్, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** బద్వేలు పట్టణంలో ఈనెల డిసెంబర్ 07 తేదీన జరగవలసిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం సదస్సును అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడమైనదని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు తెలియజేశారు. బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లో ఉన్న మార్కెట్ యార్డులో సంఘం సభ్యులు సమావేశం జరిగింది అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి తేదీని తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.ఈ సమవేశానికి పి బాలు గౌరవ సలహాదారులు,ఆహ్వానితులు పి రమణ, దివ్యాంగుల పోరాట సమితి బద్వేల్ పట్టణ కమిటీ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు ప్రధాన కార్యదర్శి చింతకుంట రఫీ, పట్టణ ఉపాధ్యక్షులు ఖాదర్బాషా సహాయ ఉపాధ్యక్షులు కదిరుల్ల, కోశాధికారి కేసి మౌలాలి,సభ్యులు హుస్సేన్, లక్ష్మీ పాలెం గుర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే దాసరి సుధ

**బద్వేల్, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** స్థానిక బద్వేల్ పట్టణంలోని ప్రభుత్వ వైద్య శాలను మంగళవారం ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అక్కడి ప్రజలతో,రోగులతో మాట్లాడుతూ అక్కడ అందుతున్న సేవలను గురించి ఆరా తీయడం జరిగింది.జనరల్ వార్డు, ఓ.పి నీ,రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం ప్రత్యేకంగా డయాలసిస్ యూనిట్ ను ప్రత్యేకంగా పరిశీలించి అక్కడ అందుతున్న డయాలసిస్ సేవలు గురించి చర్చించారు.అనంతరం డాక్టర్స్ తో మాట్లాడుతూ వచ్చే ప్రజల పట్ల ఆప్యాయంగా పలకరిస్తూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని వైద్యులకు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ సాయికృష్ణ, జిల్లా కార్యదర్శి నాగేశ్వర్ రావు, బి.కోడూరు మండల ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు సునీల్,కౌన్సిలర్ మౌలాలి ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.



## అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** ప్రొద్దుటూరులోని ధర్మల్ రోడ్డులో ఉండే విశ్వప్రేమ వృద్ధాశ్రమంలో 2025 డిసెంబర్ 1వ తేదీ సోమవారం అంబాసిడర్స్ ఆఫ్ క్రైస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వృద్ధులకు కమిటీ పెద్దలు స్వయంగా భోజనం వడ్డించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నక్కోళ్ల బాలు, వైస్ ప్రెసిడెంట్ వినయ్, సెక్రటరీ పీ టీ శామ్యూల్, జాయింట్ సెక్రటరీ స్వరూప్, ప్యానెల్ మెంబర్ సునీల్ మెంబర్స్ గోన కాలేబు,డేవిడ్, ఉదయ్, విజయ్ భాస్కర్, రమేష్, మాలే కాలేబు సునీల్ కుమార్ రూఫస్ తదితరులు పాల్గొన్నారు.




## ఎయిడ్స్ నివారణపై అవగాహన ర్యాలీ

**వేంపల్లె, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** ఎయిడ్స్ వ్యాధి నివారణపై విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. మంగళవారం కళాశాల రెడ్ క్రాస్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పోస్టర్, పెయింటింగ్ ప్రజెంటేషన్, రంగోలి పోటీలు నిర్వహించారు. అనంతరం రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.సుధాకర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, దీని నివారణకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు డా.గంగాధర్, డా.నాగలక్ష్మి దేవి, డా.రామకృష్ణ, అరవింద్, షఫివుద్దీన్, మాధవరావు, రాజారెడ్డి, రేష్మ, పీడీ తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి కనిపించలేదా

### 10వ వార్డు కౌన్సిలర్ గరిపాటి లక్ష్మి దేవి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ ఛైర్మన్ ఛాంబర్ లో ఆమె విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి మున్సిపాలిటీకి ఆదాయం ఏవిధంగా తీసుకుని రావాలో ఆలోచించాలే కానీ, మున్సిపాలిటీకి సంబంధించిన స్థలాలను రిజిస్టర్ ఆఫీసు లాంటి వాటికి ధారాదత్తం చేయాలని చూడటం సరి కాదన్నారు. తమని అభివృద్ధి నిరోధకులని కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు అన్నారని, తమ కౌన్సిల్ హయాంలో మున్సిపాలిటీ పరిధిలో జరిగిన అభివృద్ధి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రిజిస్టర్ ఆఫీసుకు ధారాదత్తం చేయాలని చూస్తున్న స్థలం ప్రక్కన వున్న మున్సిపాలిటీ పెట్రోల్ బంక్ తమ కౌన్సిల్ హయాంలోనే ఏర్పాటు చేశామని దీని వలన మున్సిపాలిటీ కి దాదాపు 5 లక్షల ఆదాయం, పలువురికి ఉపాధి లభిస్తోందని, విజయకుమార్ సర్కిల్ వద్ద కూడా తమ కౌన్సిల్ ఏర్పాటు చేసిన మున్సిపల్ రూముల వలన మున్సిపాలిటీకి దాదాపు 2 లక్షల వరకు ఆదాయం వస్తోందని వివరించారు. చౌడేశ్వరి అమ్మవారి ఆర్చ్ ఏర్పాటు సమయంలో నాగరాజు తెలిపిన విధంగా 10 లక్షల రూపాయలు ఖర్చు చేయలేదని, 8 లక్షల 90 వేల రూపాయల వరకే ఖర్చయిందని, అక్కడ విరాళాలు ఇచ్చిన దాతల పేర్లు ఏర్పాటు చేయడంతో పాటు గతంలో కరపత్రాలు కూడా వేశామన్నారు. చౌడేశ్వరి నగర్ (సుబ్బిరెడ్డికొట్టాల) రామాలయం కూడా చందాల ద్వారా దూపదీప నైవేద్యాలతో అభివృద్ధి లోకి తెచ్చానని, అక్కడ కూడా తాను ఏదైనా అవినీతి చేసి వుంటే అదే ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యే వరద అనుచరుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో చెప్పించాలని సూచించారు. అలా చెప్పిస్తే తాను రాజకీయాలకు స్వస్తి పలుకుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మోడెం సందీప్, వైసీపీ యువజన విభాగం పట్టణాధ్యక్షులు ద్వార్శల గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## తిక్కారెడ్డి ని కలిసిన వడ్డేర కుల సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీధర్



**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి** : కర్నూలు లో వడ్డే ఓబన్న విగ్రహా నిర్మాణం కోరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి వడ్డే ఓబన్న విగ్రహా నిర్మాణం కోరకు మాకు సహాయసహకారాలు అందిచాలని కర్నూలు జిల్లా వడ్డేర సంఘం నాయకులు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సినీ నటుడు సాతునూరు మంజునాథ్ ఆధ్వర్యంలో వడ్డేర కుల సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీధర్, జాతీయ పారిశ్రామికవేత్త క్రిష్ణయ్య, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్, జాతీయ యువజన అధ్యక్షులు వేముల భరత్ తదితరులు కలిశారు. అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ కర్నూలు లో వడ్డే ఓబన్న విగ్రహా నిర్మాణం ఏమి కావాలో అన్ని సహాయం చేస్తాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వడ్డేర సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి



**చింతూరు డిసెంబర్ 02: వుదయం న్యూస్** జిల్లాలో ఉన్న జిసిసి హమాలి కార్మికులకు రెండు నెలలుగా వారు చేస్తున్న పనికి రావలసిన వేతన బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని తక్షణమే పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో చింతూరు జిసిసి కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ లు మాట్లాడుతూ జిసిసి పరిధి నుండి హమాలి కార్మికులను సివిల్ సప్లై పరిధిలోకి తీసుకురావడం జరిగిందని. జిసిసిగా నిర్వహణ ఉన్న సందర్భంగా వారానికి ఒకసారి పేమెంట్ ఇచ్చేవారని, కానీ సివిల్ సప్లై లోకి మార్పు చెందిన తర్వాత రెండు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కార్మికుల కుటుంబాలు పోషించుకోవడం కష్టతరంగా మారిందని అన్నారు. సివిల్ సప్లై అధికారులు గడిచిన సోమవారం నాటికే పేమెంట్ క్లియర్ చేస్తామని చెప్పి మాట ఇచ్చి తప్పారని విమర్శించారు. చింతూరు పాయింట్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు 5 లక్షల రూపాయలు పెండింగ్లో ఉన్నదని, తక్షణమే హమాలీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు అయ్యప్ప స్వామి, రాఘవయ్య, బిస్మారావు, మంగరాజు, రాజయ్య, చంద్రయ్య, చిట్టిబాబు, భద్రయ్య, రామారావు, రాముడు, రాంబాబు, సుబ్బారావు, నాగు, ముత్తయ్య, సీతారామయ్య, నాగార్జున, రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## యూనియన్ 3వ మహాసభలు జయప్రదం చేయండి

**ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్. మునియప్ప**

**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి :** కర్నూల్ నగర హోటల్స్ & బేకరీ వర్కర్స్ యూనియన్ ముఖ్యుల సమావేశం స్థానిక ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో జి.పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్. మునియప్ప నగర అధ్యక్ష కార్యదర్శులు జి. చంద్రశేఖర్ బి .వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్. కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్. మునప్ప మాట్లాడుతూ హోటల్ అండ్ బేకరీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) 3వ మహాసభలు జనవరి 7 తారీకు 2026 సంవత్సరం ముఖ్యుల సమావేశంలో వారు ప్రకటించడం జరిగింది. కర్నూల్ నగరంలో హోటల్స్, బేకరీలలో వంట మాస్టర్లు, సప్లయర్స్, క్లీనర్స్ గా వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి పని చేసే చోట ఎటువంటి భద్రత లేక చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారంగా రావాల్సిన కార్మిక బెనిఫిట్స్ ఉన్న యజమాన్యం వారు పూర్తిగా పథకాలపై నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు. కర్నూల్ నగరంలో హోటల్స్ & బేకరీ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కార్మికులుగా ఏర్పడి 19-11-2019 సంవత్సరంలో యూనియన్ స్థాపించడం జరిగింది. నాటి నుండి నేటి వరకు అనేక కార్మిక సమస్యల కొరకు పోరాడుతూ జనవరి ఏడో తారీఖు 2026 సంవత్సరంలో మూడో మహాసభ చాలా ఘనంగా జరుపుకోవాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. సమావేశంలో సెక్రెటరీ టి. రామాంజనేయులు, ఉపాధ్యక్షులు నాగేంద్ర ,నరసింహ, సహాయ కార్యదర్శులు ఆనందు, మృతుజావలి ,రామకృష్ణ సీనియర్ మాస్టర్స్ అయ్యన్న ,శ్రీకాంత్, మధు, విజయ్, నాగరాజు, రామచంద్ర, ఆటో యూనియన్ నాయకులు ఈశ్వర్ ,రాము, గణేష్, తదిత రులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఏ సంఘంలోకి మానుగుంట రవిశంకర్



**పొద్దుటూరు, డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి :** వైయస్సార్ కడప జిల్లాలో ఉపాధ్యాయుల సేవలో గత రెండు దశాబ్దాల కాలంగా వివిధ సంఘాలలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఎన్నో ఉపాధ్యాయ ఉద్యమాలలో భాగస్వామ్యం వహించిన మానుగుంట రవిశంకర్ ఎన్ టి ఏ కార్య క్రమాలకు ఆకర్షితులై మాజీ శాసనమండలి సభ్యులు అశోక్ బాబు మరియు ఎన్టిఏ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు సమక్షంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ లో చేరారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యాలయం మంగళగిరి నందు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని కలసి సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్య మరియు ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ప్రాతినిధ్యం చేయడం జరిగినది. ఈ సందర్భంగా రవిశం కర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అత్యంత చురుకుగా సమస్య కంటే ముందే పరిష్కారాన్ని కనుగొనడంలో ఎన్ టి ఏ నాయకత్వం ముందు వరుసలో ఉందని, కడప జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం నకు తన వంతు కృషి చేస్తానని అదేవిధంగా కడప జిల్లాలో ఎన్ టి ఏ సంఘ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎన్ టి ఏ సంఘంలో చేరిన మిత్రులు రవిశంకర్ కి వైయస్సార్ కడప జిల్లా నోబుల్ టీచర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏబి. రామకృష్ణమరాజు, యు రామసుబ్బన్న, జిల్లా గౌరవాధ్యక్షులు కూరాకు రవీంద్ర ,జిల్లా ట్రెజరర్ అవధానం చలపతి రాజు, రాష్ట్ర నాయకులు అబ్దుల్ గఫూర్, నారాయణరెడ్డి, ఆదిల్ భాష జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ ఓబులేసు అఫ్జల్ భాష బాల సుందరం తదితరులు మానుగుంట రవిశంకర్ కు హృదయపూర్వక స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.





## వర్షాకాలంలో ఏటా తప్పని తిప్పలు

నల్ల వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలంటూ పరిసర 5 గ్రామాల ప్రజల విన్నపం

**ఆత్మకూరు రూరల్ దేవుర్ల డిసెంబర్ 2 వుదయం ప్రతినిధి :** దేవుర్ల మండలంలోని నల్లవాగు పరిసరప్రాంతాలు ఐదు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షాలు ప్రారంభమైతే ఆ ఐదు గ్రామాల ప్రజల్లో గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. ఎప్పుడు రాకపో కలాగిపోతాయో.. తమ వ్యవసాయ పనులకుఆటంకం ఏర్పడుతుందోనని ఆందోళన చెందుతుంటారు. దేవుర్ల మండలం లోని తూర్పు కంభం పాడు, యనమదల, కోటి తీర్థం, బిల్లుపాడు, కాకిమాను గ్రామాల ప్రజలు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో ప్రతి ఏటా వీరికి ఈ తిప్పలు తప్పడం లేదు. వర్షాకాలంలో మండలంలోని యనమదల గ్రామ సమీపంలో ఉన్న నల్లవాగు పొంగి ప్రవహిస్తుం టుంది. ఐక్య ప్రభుత్వ కాలంలో నిర్మించిన ఈ వంతెన పై భారీ వర్షాల పడిన సమయంలో నాలుగడు అడుగుల ఎత్తున నీళ్లు ప్రవహిస్తుం టాయి. దీంతో వర్షాల పడినన్ని రోజులు రాకపోకలు నిలిచిపోతుంటాయి. కాగా తూర్పు కంభం పాడు, యనమదల గ్రామాలకు చెందిన రైతులకు వాగుకు ఇవతల పొలాలు ఉన్నాయి. ఈ వాగు పొంగి ప్రవహించే సమయంలో వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నారు. దిత్వా తుఫాను కారణంగా గత నాలుగు రోజులు గా కురుస్తున్న వర్షాలకు ఈ వాగు పొంగి ప్రవహిస్తున్నసంగతి తెలిసిందే. ఎదనపర్తి రిజ ర్వాయర్ నుంచి బ్యాక్ వాటర్ వస్తుండడంతో ఈ వాగు పొంగి ప్రవహిస్తుంది.దీంతో సోమవారం రాకపోకలు నిలిచిపోయాయి. నీటిమట్టం కొంత తగ్గడంతో మంగళవారం రాకపోకలు జరుగుతున్నాయి. ఐదు గ్రామాల ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు సంబంధిత అధికారులు ఈ వాగుపై కొత్తగా హై లెవెల్ వంతెనను నిర్మించాలని ఐదు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థిని చితకబాదిన అపరిచిత వ్యక్తి

మోపిదేవి జెడ్పీ పాఠశాలలో ఘటన
ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం





**మోపిదేవి డిసెంబర్02 (వుదయం ప్రతినిధి):** అవ్యక్తికి పాఠశాలలో ఏ విధమైన ఉద్యోగం లేదు, పాఠశాలకు సంబంధం లేని ఆ వ్యక్తి తొమ్మిదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని నెదురు కర్రతో చితక బదిన ఘటన మోపిదేవి జెడ్పీ పాఠశాలలో శనివారం సాయంత్రం జరిగినా ఆలస్యంగా వెలు గులోకి వచ్చింది. అవనిగడ్డకు చెందిన ఓ వ్యక్తి మోపిదేవి జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తను సమీప బంధువు కావడంతో సొంత ఖర్చులతో పాఠశాలలో సామాను సమకూడనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సమాచారం. ఆ వ్యక్తి శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఓ విద్యార్థిని వెదురు కరలతో ఒళ్లంతా చితకబాది, రక్తం వచ్చేలా గాయపరచుతం జరిగింది . పాఠశాలకు సంబంధం లేని వ్యక్తి పాఠశాల మొత్తం మీద అజమాయిషి చలాయించడంతోపాటు ఓ విద్యార్థిని చితక బాదుతున్న సహచర బాధ్యతగల ఉపాధ్యాయులు ఎవరు నిలువరించకపోవడం మరింత విచారకరమని విద్యార్థి తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు . ప్రభుత్వ పాఠశాలలో సంబంధం లేని వ్యక్తులు విద్యార్థులను గాయపరుస్తున్నా అందుకు బాధ్యలయిన వ్యక్తులపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై విద్యార్థి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పాఠశాల అల్లరి అవుతుంది అంటూ కొంత మంది పెద్దలు సర్దుబాటు చేసే ప్రయత్నం చేయటం కోసమెరుపు.

## చిన్నారులకు క్రిస్మస్ గిఫ్ట్ బాక్సుల పంపిణీ




**ఆత్మకూరు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి :** ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్లమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఎడ్వర్డ ఆధ్వర్యంలో చిన్నారులకు బియ్యం నిత్యవసర సరుకులు క్రిస్మస్ బహుమతులను అందజేశారు. బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రపురం గ్రామంలోని మహిమ వర్షిప్ చర్చ్ ఆవరణంలో చిన్నారులకు బియ్యం మరియు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా పాస్టర్ జాషువా డానియల్ మాట్లాడుతూ సండే స్కూల్ చిన్న పిల్లలు, పేద మరియు అనాథ చిన్నారులు ఎన్నో ఆపదలను ఎదుర్కొంటూ ఉన్నారని, వారికి సహాయం అవసరం ఉందని తెలియజేశారు. ఈ నేపథ్యంలో వారికి బియ్యం, నిత్యవసర సరుకులు మరియు క్రిస్మస్ గిఫ్ట్ బాక్సుల పంపిణీ అందించా లని ఎడ్లమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ను కోరగా, వారి అభ్యర్థన మేరకు ఈరోజు చిన్నారులకు సహాయం అందించినట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్లమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ తరపున శ్రీ పి. ఎడ్వర్డ్ స్వయంగా హాజరై బియ్యం మరియు అవసరమైన వస్తువులనుమరియు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని చిన్నారులకు ఆట బొమ్మలు ఇతర వస్తువులతో కలిగిన టువంటి గిఫ్ట్ బాక్స్ లు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులందరూ ఆనందం వ్యక్తం చేశారు.

## అన్నదానమే హిందూ సంప్రదాయాల గొప్పతనానికి నిదర్శనం



జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ

**విజయవాడ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి) :** అన్నదానమే హిందూ సంప్ర దాయాల గొప్పతనానికి నిదర్శనమని అన్నదానాన్ని మించిన మరో దానం లేదని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. మంగళవారం అయ్యప్ప నగర్ లోని అయ్యప్పల అన్నదాన కేంద్రంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుటుంబ సభ్యుల పేరుతో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో గద్దె అనురాధ, గద్దె క్రాంతి కుమార్ లు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ ఎవరికి ఏ దానం చేసినా ఇంకా మరేదో కావాలనిపించవచ్చునని, కానీ అన్నదానం మాత్రం స్వయంపూర్తి కలిగించే మహాదానమని, ఆకలితో ఉన్న మనిషికి అందించే అత్యుత్తమ సేవ అని గద్దె అనురాధ పేర్కొన్నారు. అన్నదానం యొక్క ఆవశ్య కతను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశారని గద్దె అనురాధ గుర్తుచేశారు. అయ్యప్ప దీక్ష భక్తి, శ్రద్ధ, నియమాలు మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనసూత్రాన్ని కూడా అందిస్తుందని ఆమె అన్నారు. అయ్యప్ప నగర్‌లో గత ఆరు సంవత్సరాలుగా నిరంతరంగా అన్నదానం జరుగుతున్న విషయం ఎంతో గొప్పదని తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను గద్దె అనురాధ అభినందించారు. ఈ కార్యక్రమంలో గద్దె క్రాంతి కుమార్, శాయన బుజ్జి, యుగంధర్, ఉమామహేశ్వర రావు, వెంకటేశ్వరరావు, పేరేపి ఈశ్వర్, కామినేని రవి, గల్లా రవి, హయత్ ఖాన్, కర్ణా రమేష్ తదితరులు ఉన్నారు.

# ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి

- చేతి వృత్తుల పరిరక్షణ, సామాజిక భద్రత, సంక్షేమమే లక్ష్యం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజ నేయులు
- భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమాఖ్య కడప జిల్లా విస్తృత సమావేశం




**గోపవరం, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** చేతి వృత్తుల పరిరక్షణ, సామాజిక భద్రత, సంక్షేమమే లక్ష్యంగా చేతి వృత్తి దారులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేల్ పట్టణంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి వి. భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమాఖ్య కడప జిల్లా విస్తృత సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన చేతి దారుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు మాట్లాడుతూ తరతరాలుగా ఎంతో వృత్తిని పుణ్యంతో సమాజా నికి సేవలందిస్తున్న చేతి వృత్తి దారులు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక పారిశ్రామిక విధానాల వల్ల సాంప్రదాయ చేతి వృత్తి దారులు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ లేక చేతి వృత్తిదారులు దుర్భరమైన జీవితా లను గడుపుతున్నారు. మారిన సాంకేతిక యంత్ర పరికరాలు మార్కెట్లోకి రావడంతో ఆ పరికరాలను కొనుగోలు చేయడానికి చేతుర్తి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకరించకపోవడం వల్ల సాంప్రదాయ పరికరాలతో వృత్తులు చేస్తున్న చేతి దారులు నేడు పోటీలో నిలదొక్కలేకపోతున్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు విశ్వకర్మ యోజన పథకం పేరుతో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సూపర్ సిక్స్ వాగ్దానాల అమలు పేరుతో పేదలకు, చేతి వృత్తి దారులకు ఏమాత్రం అమలు కావడం లేదు.మరొక వైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశం లో ఉన్న వనరులను కార్పొరేట్ కంపెనిలకు అప్పగిస్తూ అనుసరిస్తున్న విధానాల వల్ల డబ్బున్న కార్పొరేట్ శక్తులు సంప్రదాయ చేతి వృత్తిల్లోకి ప్రవేశించి ఎన్నో తరాలుగా చేస్తున్న వృత్తులను కబలిస్తున్నారు చేతి వృత్తిదారులు నేడు మార్కెట్లో నిలబడలేక అర్ధాకాలి తో ఆకలి చావులతో జీవిస్తున్నారు. అనేకమందివృత్తులను వదలి ఇతర వ్యాపకాల్లోకి వెళ్తూ వలసలు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను అమలు తో పాటు చేతి వృత్తి దారులందరూ తమ సొంత కాళ్లపై నిలబడి ఆత్మగౌరవంతో జీవించేందుకు ఐక్యమై చేతివృత్తిదారులం దరూ ఐక్యంగా ఉదృతమైన పోరాటాలు చేయడం ద్వారానే తమ సమస్యలనుపరిష్కరించుకోగలరని తెలియజేశారు.

**మార్కెట్లో నిలబడలేని చేతి వృత్తి దారులు : చంద్ర**

సమావేశంలో పాల్గొన్న సిపిఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ నిరంతరం ఎంతో వృత్తి నైపుణ్యం తో శ్రమతో సమాజానికి సేవలందిస్తూ సంపదను సృష్టిస్తున్న చేతి దారులకు, శ్రమజీవులకు పంచకుండా కార్పొరేట్ కంపెనీల లాభాలే లక్ష్యంగా దేశంలో ఉన్నవనరులన్నీ కారు చౌకగా అప్ప జెప్పున్నారు మరొకవైపు మార్కెట్లో నిలబడలేని చేతి వృత్తి దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . సిపిఐ పార్టీచేతి వృత్తి దారులు చేసే పోరాటాలకు అండగా నిలబడు తుందని తెలియజేశారు. ఈ సమావేశంలో చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి వి. వీరశేఖర్ మాట్లాడుతూ జిల్లావ్యా ప్తంగా చేతి వృత్తి దారులందరూ సమగ్రంగా తమ సమస్యల పరిష్కారానికి చర్చించుకుని పోరాటాలకు రూపకల్పన చేసుకుని సన్నద్ధం కావాలని పోరాటాల్లో చేతి వృత్తిదారులం దరూ భాగస్వాములు కావాలని కోరారు. సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, క్షవర వృత్తిదారుల సంఘం నాయకుడు కోడూరు కేశవ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ వెంకటరాముడు, రజక వృత్తారుల సంఘం నాయకుడు పొంగూరు నాగరాజు, తదితర చేతి వృత్తి దారుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమకు ప్రపంచ ప్రఖ్యాతి తెచ్చిన మహనీయుడు కృష్ణారావు

- గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ నాయకులు గుత్తికొండ కళ్యాణ్
- కృష్ణారావు శత జయంతి సందర్భంగా తెలుగురావుపాలెం నాయకుల ఘన నివాళి



**అవనిగడ్డ డిసెంబర్02 (వుదయం ప్రతినిధి):** దివిసీమకు ప్రపంచ ప్రఖ్యాతి తెచ్చిన మహనీయుడు ఎంవీ కృష్ణారావు అని గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ నాయకులు గుత్తికొండ కళ్యాణ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ఆర్త జన బంధువు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి నియోజక వర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఘంటసాల మండలం తెలుగురావుపాలెం గ్రామం నుంచి టీడీపీ నేత గుత్తికొండ కళ్యాణ్, మాజీ సర్పంచులు పైడిపాముల నెహ్రూ, ఆరుంబాక రవి, టీసీ డైరెక్టర్ గుత్తికొండ వెంకట హేమ కుమార్, గుత్తికొండ సీతా రామాంజనేయులు, వెనిగళ్ల వెంకట్రావు, పర్వ తనేని లవకుశ మురళీకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తి కిరీటంలా నిలిచే స్థాయిలో తెలుగు భాషకు సేవ చేసిన కృష్ణారావు కృషికి గుర్తుగా రాష్ట్ర అధికార భాషా కమి షనుకు మండలి వెంకట కృష్ణారావు పేరు పెట్టడం గర్వకారణం అన్నారు. స్వచ్ఛమైన రైతుగా తన నియోజకవ ర్గంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగేం దుకు విస్తృత ప్రణాళికతో కృషి చేసిన కృషి చేసిన కృష్ణారావు తెలుగు భాష పునరుజ్జీవానికి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా నిలువెత్తు తెలుగు సంతకం అనే గుర్తింపు పొందారని తెలిపారు. తండ్రి బాటలో నియోజ కవర్గ సమగ్ర ప్రగతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదర్శనీయ నాయకులు అన్నారు.

మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినా రాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాస రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్ర శేఖర్, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, విశ్వనాథుని మురళీ మోహన్, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, మండలి రామ్మోహనరావు, విశ్వనాథపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, మత్తి శివపార్వతి, బడే సుబ్బారావు, షేక్ బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారా యణ, తోట రాంబాబు, గరికపాటి శ్రీను, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, తెలుగురావుపాలెం నుంచి శశికాంత్, వసంతరావు, ప్రవీణ్, సుధీర్ బాబు, పృథ్వీరాజ్, హర్షవర్ధన్, అనిల్, రాహుల్, రవి, రాజేష్, రాకీ తదితరులు పా ల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఐసీటీసీ సెంటర్‌కు రాష్ట్ర ఉత్తమ సేవల అవార్డు





**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా, కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందుగల మైక్రోబయా లజీ విభాగం పరిధిలో పనిచేస్తున్న ఐసీటీసీ సెంటర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవల అవార్డు అందుకుంది. హెచ్ఐవి స్క్రీనింగ్ సేవలు, కౌన్సెలింగ్ నాణ్యత, డేటా మేనేజ్‌మెంట్ మరియు పేషెంట్ కేర్‌లో చూపుతున్న నిరంతర ప్రొఫెషనల్ పనితీరుకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేయబడింది జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా మైక్రోబయాలజీ విభాగా ధిపతి & ప్రొఫెసర్ డా. రెణుకాదేవి, ప్రొఫెసర్ డా. నాగజ్యోతి, ఐసీటీసీ ఇన్‌ఛార్జ్ డా.శరణ్య, అలాగే విభా గంలోనీ ఇతర వైద్యులను వారి సేవలు మరియు కౌన్సిలర్స్& లాబ్ టెక్నీషియన్లు ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

**అవార్డు రావడం అభినందనీయం**
**సూపరింటెండెంట్, డా. కె వెంకటేశ్వర్లు**

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల బ్లడ్ బ్యాంక్ కు రాష్ట్రంలోనే అత్యధికంగా బ్లడ్ యూనిట్ల ను కలెక్ట్ చేసినందుకుగాను రాష్ట్రస్థాయిలో మొట్టమొదటి స్థానం లభించడం, అందుకుగాను డిసెంబర్ 1న ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రైస్ అందుకోవడం పట్ల బ్లడ్ బ్యాంక్ సిబ్బందిని మరియు డాక్టర్లను అభినందించారు. బ్లడ్ బ్యాంక్ యందు సంవత్సరకాలంలో 11531 బ్లడ్ యూనిట్స్ కలెక్ట్ చేసినందుకు గాను సేవల విషయంలో ఉత్తమ సేవలు అందించినందుకు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం జరిగింది అని అన్నారు. డిసెంబరు 1వ తేదీన విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బ్లడ్ బ్యాంక్ తరఫున స్టేట్ ఫస్ట్ అవార్డు తీసుకోవడం జరి గినది అని అన్నారు. బ్లడ్ బ్యాంక్ వైద్యులను మరియు సిబ్బందికని అభినందించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సుదీర్, డాక్టర్ రసూల్, డా.కిరణ్ కుమార్, డాక్టర్. రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు సారథి చంద్రబాబు

- గద్దె క్రాంతి కుమార్
- ప్రజాదర్బార్ కార్యక్రమంలో వినతులు స్వీకరణ



**విజయవాడ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి):** సంక్షేమ అంటే కేవలం పథకాలు ప్రకటించి వదిలేయకుండా ఆ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తూ సంక్షేమ పాలనకు సారథిగా నిలిచారని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ కొనియాడారు. మంగళవారం ఉదయం 19వ డివిజన్ లబ్బీపేట వైవిరావు హాస్పిటల్ ఏరియాలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్ర మంలో టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని ప్రజల సమస్యలు విని వారి నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ పేదల జీవితాల్లో గౌరవాన్ని భరోసాన్ని పెంచే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ సంక్షేమ పాలనకు నాంది పలుకుతుందన్నారు. ప్రజాదర్బారో పేద ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికా రుల సమాయక్తం చేస్తూ ప్రజల వద్దకే పాలన అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమంలో ఎటువంటి రాజీపడటం లేదని, ఈ 17 నెలల ప్రభుత్వ కాలంలో కేవలం సామాజిక పెన్షన్ల కోసం చేసిన రూ.50,563 కోట్ల రూపాయల భారీ వ్యయమే దానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో భాగం సాయి ప్రసాద్, ఎస్.ఫిరోజ్, వటాల హరిప్రసాద్, జితేంద్ర, ఖలీల్, దున్నా ఏసురత్నం, సిరాజ్, పిడతల కోటి, హుస్సేన్, జహీర్, నామాల జ్యోతి, విజయ్, కంచర్ల శ్రీను, వాసు, ఇంతియాజ్, గఫార్ తదితరులు పాల్గొ న్నారు.

## ఫిట్‌నెస్ ఫీజు పెంపు పై ఫైర్

డిసెంబర్ 10 నుంచి ఏపీలో సరుకు రవాణా బంద్ : ఎస్ఐఎన్టిఏ



**అమరావతి డిసెంబర్ 2 వుదయం ప్రతినిధి** 12 ఏళ్లకు పైబడిన వాహనాల ఫిట్‌నెస్ ఛార్జీలను కేంద్ర ప్రభుత్వం రూ.1,340 నుంచి రూ.33,040కు ఒక్కసారిగా భారీగా పెంచడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియే షన్ ( ఎస్ ఐ ఎన్ టి ఏ ) డిసెంబర్ 10 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సరుకు రవాణాను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. రైల్వే గూడ్స్ యార్డులు, షిప్ యార్డులు, సివిల్ సప్లై గోదాముల నుంచి 12 ఏళ్లకు పైబడిన వాహ నాలతో సరుకు రవాణా పూర్తిగా నిలిపివేయనున్నట్లు సంఘం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంతో లారీ యజమానులపై అపార మైన ఆర్థిక భారం పడుతుందని సంఘం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్ ఫీజు పెంపుపై కేంద్రం పునర్విమర్శ చేసి తగ్గించాలని డిమాండ్ చేస్తూ తమ నిరసన కొనసాగుతుందని తెలిపారు. సమస్యకు పరిష్కారం లభించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం

నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి అమలు ఎప్పుడో
ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. మంగళ వారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో అనేక హామీలు ఇంకా అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామీల్లో ప్రధానమైన నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి ఇంకా అమలు కాలేదని, ఎప్పుడూ అమలవుతుందో! అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. వీటిని జనవరి నుంచేనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పారని, అబద్ధాలు చెప్పడం మానుకో వాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## ఢిల్లీలో మంత్రి లోకేష్‌ని కలిసిన ఎంపీ

**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి :** ఢిల్లీలోని పార్లమెం టులో గల టీడీపీ పార్లమెంటరీ కార్యాలయానికి వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు.పార్లమెంట్ సమావేశాలలో పాల్గొంటున్న ఎంపీ, మొంథా తుఫాను ప్రభావం వలన రాష్ట్రంలో జరిగిన నష్టం అంచనా సమగ్ర నివేది కను కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ కు అందించేం దుకు వచ్చిన లోకేష్ ను కలిసి శాలువాతో సత్కరించారు. జిల్లా లో మొంథా తుఫాను వల్ల కలిగిన నష్టాన్ని లోకేష్ కి వివరించారు.

## సంపాదకీయం

# గ్రామాభివృద్ధి.. మన చేతుల్లోనే!

భారతీయ ప్రజాస్వామ్యంలో అత్యంత బలమైన పునాది గ్రామం. గ్రామం బలపడితేనే దేశం బలపడుతుంది. ఈ గ్రామ పాలనలో అత్యంత ప్రధానమైనవి గ్రామపంచాయతీ ఎన్నికలు. చట్టసభల ఎన్నికల కంటే సాధారణంగా చిన్నవి అనుకున్నా, నిజంగా చూసుకుంటే మన దైనందిన జీవితంపై ప్రతిరోజూ ప్రభావం చూపేది గ్రామస్థాయి పరిపాలనే. నీరు, రహదారులు, వీధి దీపాలు, చెత్త నిర్వహణ, పాఠశాల పరిస్థితి కాకుండా, సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికలు.. ఇవన్నీ నిర్ణయించే బాధ్యత గ్రామపంచాయతీలోని సర్పంచ్‌దే. అందుకే ఈ ఎన్నికల్లో ఓటు వేయడం 'హక్కు' మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించే బాధ్యత కూడా. ఈ నేపథ్యంలో ప్రతి ఓటరు ఏ విషయాలను ఆలోచించి ఓటు వేయాలి సర్పంచ్ అభ్యర్థిని ఎంపిక చేసే ముందు ఎలాంటి అంశాలను పరిశీలించాలి అనే అంశంపై లోతైన చర్చ చేసుకోవాలి. ఎన్నికల ముందు అభ్యర్థులు హామీల వరద పారిస్తారు. అప్పుడు ఓటరు మాయ మాటలకు లోనుకాకుండా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి, 'ఇప్పటి వరకు అభ్యర్థి ఏం చేశారు' అనే ప్రశ్నే అత్యంత ప్రధానమైనది. గతంలో పదవిలో ఉన్న అభ్యర్థి అయితే అతని పనులు పరిశీలించాలి. కొత్త అభ్యర్థి అయితే గ్రామం కోసం చేసిన సామాజిక సేవలు చూసుకోవాలి. వాగ్దానాల జాబితా పొడవుండొచ్చు, కానీ హామీలను సాధించే, నెరవేర్చే కృతనిశ్చయం అభ్యర్థి కలిగి ఉండాలి. అభివృద్ధి అనేది కాగితంపై గీసిన ప్రణాళిక కాదు, అది రహదారుల రూపంలో, పరిశుభ్రమైన వీధుల రూపంలో, పారదర్శక పాలన రూపంలో కనిపించాలి. సర్పంచ్ ఒక పదవి మాత్రమే కాదు, గ్రామానికి చెవి, కళ్ళు, హృదయం. కాబట్టి అభ్యర్థి వ్యక్తిత్వం అత్యంత కీలకం. నిజాయితీ ఉన్నవాడా ప్రజల మాట వినగలడా వివాదాలను శాంతితో పరిష్కరించగలడా? అహింసను నమ్ముతాడా అని ఆలోచించాలి. గ్రామ రాజకీయాలు ఎక్కువగా వ్యక్తిగత విభేదాలపై తిరుగుతాయి. అలాంటి సమయంలో నాయకుడు కోపానికి లోనుకాకుండా, ప్రజల మధ్య సమైక్యతను పెంచే వాడై ఉండాలి. చాలా గ్రామాల్లో 'మా ఇంటివాళ్లే రావాలి', 'అది మా వర్గం', 'మా గోత్రం' అనే భావాలతో ఓటు వేయడం సంప్రదాయం అయిపోయింది. కానీ గ్రామ అభి వృద్ధికి ఈ భావజాలం అడ్డంకి. సర్పంచ్ అభ్యర్థిని ఎంపు కోవడంలో చూడవలసింది, అభ్యర్థి సామర్థ్యం, జ్ఞానం, దూరదృష్టి మాత్రమే.. ప్రజలు కుటుంబ సంబంధాల్ని పక్కనబెట్టి సమర్థవంతుడైన అభ్యర్థిని ఎన్నుకుంటేనే గ్రామ పరిపాలనలో నూతన మార్పులు వస్తాయి.. సర్పంచ్‌కు ఉన్నత విద్య తప్పనిసరి కాకపోయినా, పనుల నిర్వహణ, ప్రణాళికలు రూపొందించడం, డేటా అర్థం చేసుకోవడం, ప్రభుత్వ పథకాలపై అవగాహన ఇవన్నీ అతనికి తప్పనిసరైన నైపుణ్యాలు. అభ్యర్థి వద్ద ఇవి ఉన్నాయా ప్రభుత్వ పథకాల వినియోగం ఎలా చేయాలో తెలుసా? బడ్జెట్‌పై అవగాహన ఉందా టెండర్లు, నిర్మాణ పనులు, పారదర్శక ఖర్చులపై అవగాహన ఉందా? విద్య ఉన్నవారు మాత్రమే మంచి నాయకులు అవుతారు అనేది నిజం కాకపోయినా, తెలివితేటలు, నేర్చుకోవాలన్న మనస్తత్వం మాత్రం ఉండాలి. గ్రామ సమస్యలకు క్రియాత్మక పరిష్కార ప్రణాళికలు ఉన్నవాడై ఉండాలి. కేవలం 'తీర్చేస్తాం', 'చేస్తాం' అంటూ సభలలో చెప్పడం సరిపోదు.. ఎలా చేస్తాడు ఏ నిధులతో చేస్తాడు ఏ సమయంలో పూర్తి చేస్తాడు అనే ప్రశ్నలకు సమాధానం చెప్పగల అభ్యర్థినే ప్రజలు ఎన్నుకోవాలి. గ్రామ పంచాయతీ నిధులు పెద్దవి కావచ్చు, చిన్నవి కావచ్చు... కానీ వాటిపై పారదర్శకత లేకపోతే అవినీతి వేళ్లూనుకుంటుంది. అభ్యర్థి మనకు నిర్థారించవలసిన అంశాలు, ప్రతి రూపాయి ఖర్చులో పారదర్శకత, పనుల నాణ్యత పర్యవేక్షణ. గ్రామసభ సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించడం, పారదర్శకతను పాటించే నాయకుడే నిజమైన ప్రజా నాయకుడు. సంప్రదాయాలు, పండుగలు, సమాజ కార్యక్రమాల్లో గ్రామాన్ని ఒక్కటిగా ఉంచే నాయకుడే గ్రామ అభివృద్ధికి దారితీయగలడు. ఎన్నికల సమయంలో చాలా చోట్ల డబ్బు, బహుమతులు, విందులు ఇవ్వడం సాధారణం. అవి తీసుకుని ఓటు వేయడం మన వ్యక్తిగత ప్రయోజనం అనిపించినా, గ్రామ భవిష్యత్తుకు అది పెద్ద నష్టం. డబ్బు ఇచ్చే నాయకుడు పదవిలోకి వెళ్లాక మరింత డబ్బు సంపాదించడానికే ప్రయత్నిస్తాడు. అందువల్ల ఓటర్లు 'ఈరోజు ప్రయోజనం' కన్నా 5 సంవత్సరాల అభివృద్ధి గురించి ఆలోచించాలి. గ్రామాభివృద్ధి అనేది మాంత్రికం కాదు, అది సమష్టి కృషి. కానీ ఆ కృషికి దిశ నిర్దేశి, గ్రామాన్ని ముందుకు నడిపేది సర్పంచ్ మాత్రమే. మంచి నాయకుడు ఉంటే గ్రామం అద్భుత మార్పులు చూడగలదు. చెడు నాయకుడు ఉంటే గ్రామం సంవత్సరాల పాటు వెనుకబడిపోవచ్చు. అందుకే ఓటు వేయడానికి ముందు ఓటరు నిశితంగా ఆలోచించాలి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేయడం అంటే కేవలం ఓటు చెల్లించడం కాదు. మన గ్రామ భవిష్యత్తుకు ఓ నిర్ణయం తీసుకోవడం. మన పిల్లల రేపటి పరిస్థితులు, మన జీవన ప్రమాణాలు, గ్రామ అభివృద్ధి.. ఇవన్నీ మన ఓటుతోనే నిర్ణయించబడతాయి. అందుకే జాగ్రత్తగా ఆలోచించి, అభ్యర్థి పనులు చూసి నిర్ణయించి, సామర్థ్యాన్ని పరిశీలించి మాత్రమే సర్పంచ్ అభ్యర్థిని ఎన్నుకోవాలి. గ్రామం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది, రాష్ట్రం అభివృద్ధి చెందితేనే దేశం బలపడుతుంది. ఆ బలం మన చేతుల్లో ఉన్న ఓటుతో ప్రారంభమవుతుంది.

# దివ్యాంగులకు చేయూత మానవ ధర్మం

అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన నిర్వహించబడుతుంది. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుంది. గతంలో యుద్ధాలలో వికలాంగులైన సైనికులు మాత్రమే ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారము నాడు వికలాంగుల దినోత్సవము జరుపుకునేవారు. దానిని ఐక్యరాజ్య సమితిలో ఆమోదించి అన్ని రకాలుగా వికలాంగులైన వారందరు ప్రపంచ యావత్తు ఈ వేడుకలను నిర్వహించుకోవాలని ప్రతి సంవత్సరము మార్చి 3వ ఆదివారాన్ని "ప్రపంచ వికలాంగుల దినోత్సవము"గా ప్రకటించబడినది. అలాగే 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరముగా ఐక్యరాజ్య సమితి ప్రకటించటం ఆ సంవత్సరములో ఎన్నో కార్యక్రమాలు రూపొందించడం జరిగింది. వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్య సమితి 1981 సంవత్సరాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరంగా ప్రకటించింది. అలాగే, 1983 నుండి 1992 వరకు ఐక్యరాజ్య సమితి వికలాంగుల దశాబ్దంగా ప్రకటించింది. ఎన్నో వర్గాల వారికి అనగా కార్మికులకు మేడే – మే 1వ తేదీన, పిల్లలకు చిల్డ్రన్ స్డే నవంబర్ 14వ తేదీన, మహిళలకు ఉమెన్స్ డే మార్చి 8వ తేదీన చివరకు ప్రేమికులకు వాలెంటైన్స్ డే ఫిబ్రవరి 14వ తేదీన ఇలా ప్రతిదానికి ఒక నిర్దిష్టమైన తేది ఉంటే వికలాంగులకు మాత్రం నిర్దిష్ట మైన లేది. నాడు కాకుండా మార్చి 3వ ఆదివారం "ప్రపంచ వికలాంగుల దినోత్సవము" జరుపడం వలన ప్రతి సంవత్సరము ఏదో ఒక తేదీన రావడం వలన ఫలాన తేది వాడు వికలాంగుల దినోత్సవము అని గుర్తించ లేకపోవడం జరిగినది. ఈ విషయమై 1994వ సంవత్సరము మొదటి లోనే ఐక్యరాజ్య సమితిలో మరొక పర్యాయం చర్చించి మార్చి 3వ ఆదివారం నాడు జరుపుతున్న "ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని" 1994 నుండి డిసెంబర్ 3వ తేదీనాడు "అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవముగా" జరపాలని ప్రకటించ బడినది. ఆ నాటి నుండి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు ప్రతి సంవత్సరము డిసెంబర్ 3వ తేదీనాడు యావత్తు ప్రపంచములో నిర్వహించ బడుచున్నవి. 1995 వికలాంగుల హక్కుల చట్టం వచ్చినప్పటి నుండి వికలాంగుల సంక్షేమము మరియు అభివృద్ధి కై పలు పథకాలు ప్రవేశ పెట్టబడినవి. వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో 1981లో ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ ఏర్పాటు చేయడం, తరువాత 1983లో వికలాంగుల సంక్షేమ శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. వాస్తవానికి ఆంగ్ల భాషలో హ్యాండి క్యాప్ డ్, డిజేబుల్డ్, ఫిసికల్లీ ఛాలెంజ్డ్ అని రకరకాల పదాలు వాడుతున్నా, తెలుగులో అంగ వికలులను "వికలాంగులు" కాకుండా "దివ్యాంగులు"గా పేర్కొనడం సమంజసంగా భావించి, సాధ్యమైనంత వరకూ వికలాంగులు అనే పదం వాడుక భాషలో తీసేసి, అలాగే దివ్యాంగులు పదమే వాడుతున్నారు. సమాజంలోని దివ్యాంగుల పట్ల స్వాభావిక గౌరవం, వ్యక్తిగత స్వయం ప్రతిపత్తి, వివక్షత లేని సమాజం, అవకాశాల సమానత్వం, అవరోధ రహిత వాతావరణం నిర్మాణం కొరకు, దివ్యాంగుల హక్కులకు కలుగ జేయడానికి కేంద్ర ప్రభుత్వం 2016లో దివ్యాంగుల హక్కుల చట్టాన్ని రూపొందించింది. దీన్ని రాష్ట్ర స్థాయిలో అమలు చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల హక్కుల నియమాలు 2018లో రూపొందించారు. ఈ చట్టంలో భాగంగా దివ్యాంగులకు అన్ని రంగాలలో సమానత్వం కల్పించడానికి ప్రత్యేక హక్కులతో పాటు 5% రిజర్వేషన్ కల్పించారు. వారి స్వావలంబనకై తెలంగాణ రాష్ట్రం లో గత తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు ఏడు లక్షల 30 వేల దివ్యాంగులకు ప్రతి నెల మూడు వేల పదహారు రూపాయలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నది. అలాగే వారికి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో వెళ్లడానికి అవరోధ రహిత వాతావరణం కల్పించుటకు, అన్ని సంస్థల్లో ర్యాంపులు నిర్మాణమే గాక అచట దివ్యాంగులు ఉపయోగించుకునే మూత్రశాలలు, వీల్ చైర్ లు ఏర్పాటు చేయడానికి ఈ చట్టం వీలు కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించడానికి స్వయం ఉపాధి పథకం కింద 60 శాతం నుంచి 80 శాతం వరకు సబ్సిడీతో రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నది. దివ్యాంగులకు వారి కార్యక్రమాలు నిర్వహించడం కొరకు వారికి కావలసిన ఉపకరణాలను అందజేయడం ఉచితంగా అందచేయడం జరుగుతున్నది. ప్రస్తుతం పెరుగుతున్న సాంకేతికను జోడించి అనేక అభివృద్ధి చెందిన ఉపకరణాలను కూడా అందజేయడం జరుగుతున్నది. అలాగే కొవిడ్-19 పరిస్థితుల్లో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా వారికి కావాల్సిన సేవలు అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కూడా ఏర్పాటు చేసింది. ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కి ఫోన్ చేసిన దివ్యాంగులకు వారికి కావలసిన నిత్యావసర వస్తువులు మందులు ఉపకరణాలు, అలాగే వారికి కావలసిన అనుమతి పత్రాలను అంద జేయడానికి ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులోకి తెచ్చారు.

# రాష్ట్రపతులకు ఆదర్శం రాజేంద్రప్రసాద్

ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా.రాజేంద్రప్రసాద్ (1884 డిసెంబర్ 3 –1963 ఫిబ్రవరి 28) భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించాడు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరాడు. మహాత్మాగాంధీ మద్దతుదారునిగా 1931లో జరిగిన ఉప్పుసత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాడు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షుడు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత.రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు. అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్శియను భాషలలో పండితుడు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించ బడ్డాడు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసాడు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నాడు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నాడు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందాడు. 1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యాడు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసాడు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేథాశక్తికి ఒక ఎగ్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశాడు.1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందాడు. . అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్నీ నడిపాడు. అతడు "ద్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించాడు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడు. ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసాడు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరాడు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించాడు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళాడు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందాడు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందాడు. 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింపబడ్డాడు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నాడు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసాడు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరాడు. 1918 లో'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపాడు. 1920లో భారత జాతీయ కాంగ్రెస్ ద్వారా నిర్వహించబడిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నాడు. అతడు తన లాభదాయకమైన న్యాయవాద వృత్తిని, అలాగే విశ్వవిద్యాలయంలోని అధ్యాపక వృత్తి విధులను తప్పుకున్నాడు. భారతీయ సాంప్రదాయ విధానాలలో విద్యాభ్యాసం అందిస్తున్న బీహార్ విద్యాపీఠాన్ని 1921లో తన మిత్రబృందంతో కలిసి స్థాపించి భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా నడిపాడు. 1921లో మహాత్మా గాంధీతో ఒకమారు సమావేశం తరువాత, విశ్వవిద్యాలయంలో తన సెనేటర్ పదవికి రాజీనామా చేశాడు. రాజేంద్రప్రసాద్ 1934 అక్టోబరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలకు అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. అలాగే 1939లో, నేతాజీ రాజీనామా చేసిన తరువాత, 1947లో ఇంకోసారి, మొత్తం మూడుసార్లు ఆ పదవిని చేపట్టాడు. 1942 ఆగస్టు 8 న క్విట్ ఇండియా సంధర్భంగా అరెస్టు చేసి, బాంకిపూర్ కేంద్ర కారాగానికి తరలించారు. దాదాపు మూడు సంవత్సరాల పాటు జైలు శిక్ష తర్వాత, 1945, జూన్ 15 న విడిచిపెట్టారు. 1946 సెప్టెంబరు 2 న ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం జవాహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో 12 మంది మంత్రులను ఎంపిక చేయగా, రాజేంద్ర ప్రసాద్ ఆహారం, వ్యవసాయ శాఖకు మంత్రిగా పనిచేసాడు. 1946 డిసెంబరు 11 న రాజ్యాంగసభకు అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. కృపాలానీ కాంగ్రెస్ అధ్యక్షునిగా రాజీనామా చేసిన తరువాత 1947 నవంబరు 17 న కాంగ్రెస్ అధ్యక్షునిగా భాద్యతలు స్వీకరించాడు. భారత స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నర సంవత్సరాల తరువాత 1950 జనవరి 26 న స్వతంత్ర భారత రాజ్యాంగం ఆమోదించబడింది. రాజేంద్రప్రసాద్‌ను తొట్టతొలి రాష్ట్రపతిగా ఎన్నుకున్నారు. భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాద్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించాడు. ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నెహ్రూకు వివిధ సందర్భాలలో సలహాల నిచ్చేవాడు. 1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచాడు.దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీనిగానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచాడు.

"హిందూ కోడ్ బిల్" చట్టం పై వివాదాల తరువాత అతను రాష్ట్ర వ్యవహారాల్లో మరింత చురుకైన పాత్రను పోషించాడు. 12 సంవత్సరాల పాటు భారత రాష్ట్రపతిగా సేవలందించి 1962న పదవీ విరమణ చేశాడు.1963 ఫిబ్రవరి 28న ఆయన రాం రాం అంటూ కన్నుమూశాడు. దేశ్‌రత్న అని పిలువ బడిన ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించారు.

# చరిత్రపొరల్లో దాగిన త్యాగధనుడు

భారత స్వాతంత్ర్య పోరాటం ఒకనాటిది, ఒక ఏటిది, ఒక దశాబ్దపుది, శతాబ్దపుది కాదు. అంతకన్నా ఎక్కువ సమయం కొనసాగిన నేపథ్యం ఉంది. అనేక సాయుధ పోరాటాలు, అహింసా యుత పద్ధతిలో జరిగిన ఉద్య మాలు భారత స్వాతంత్ర్యో ద్యమంలో భాగాలు. స్వాతంత్ర్య సమరయోధులు ఉద్యమాలు అనగానే 1857 విప్లవం మరిచిపోని మంగల్ పాండే, తాత్యా తోపే, బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడిన నిర్భయమైన రాణి లక్ష్మీబాయి, కిట్టూరుకు చెందిన రాణి చెన్నమ్మ, రాణి గైడిన్లు, చంద్రశేఖర్ ఆజాద్, రామ్ ప్రసాద్ బిస్మిల్, భగత్ సింగ్, సుఖ్దేవ్, రాజ్‌గురు, గురు రామ్ సింగ్, పాల్ రామసామి, రాజేంద్ర ప్రసాద్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, బాబా సాహెబ్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, మౌలానా ఆజాద్, ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్, వీర్ సావర్కర్ వంటి లెక్కలేనన్ని మంది నాయకులు, గొప్ప వ్యక్తిత్వా లన్నీ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గ దర్శకులు. అలా దేశమాత దాస్య విముక్తి గావించడం కోసం ఎందరో వీరాధివీరులు, మహ నీయులు తమ ప్రాణాలొడ్డి జీవితాలను అర్పించారు. అందులో చక్రవర్తులు, సాయుధ వీరులు, యువకులు... ఎందరో దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలనే త్యాగం చేశారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో రక్తం మరిగే అంశాలు, రోమాలు నిక్కపొడుచుకునే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. స్వేచ్ఛా భారతా వని కోసం అశువులు బాసిన ఎంతో మంది త్యాగధనుల చరిత్ర ఇప్పటి తరాల యువతకు ఎంతో ఉద్వేగ భరితంగా, మరెంతో ఉద్విగ్నంగా పరిణ మిస్తుంటుంది. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పోరాట పటిమను, తెగువను, త్యాగాన్ని చూపించారు. ఎందరో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఈ అసంఖ్యాక స్వాతంత్ర్యోద్యమాల కాలంలో ఎందరో అమరవీరులు ఉన్నారు. ఇందులో చరిత్ర చాలామందిని గ్రంథస్థం చేయలేక పోయింది. చేసినా కొందరిని చరిత్ర మరుగున పడేసింది. అలా చరిత్ర పొరల మాటున ఉన్న వారిలో యువ కిషోరం ఖుదీరాం ముఖ్యుడు. 18ఏళ్ల నూనూగు మీసాల యువ ఖుదీరాం బోస్ దేశం గర్వించదగ్గ త్యాగాన్ని మరిచినా, యాదృచ్ఛి కంగా విస్మరించినా, దేశ స్వాతంత్ర్య చరిత్ర పరిపూర్ణం కానట్టే. ఖుదీరాం బోస్ భారతీయ స్వాతంత్ర్య సమర వీరులలో మొదటి తరానికి చెందిన అతిపిన్న వయస్కుడు. భారత దేశ వాసులను వేధించిన బ్రిటిష్ అధికారిపై బాంబు వేసిన మొదటి సాహస వీరుడు ఖుదీరాం. ఆ కారణంగా అతనిని ఉరితీసే నాటికి అతని వయసు కేవలం 18 సంవత్సరాల 7 నెలల 11 రోజులు మాత్రమే. ఖుదీరాం పశ్చిమ బెంగాల్, మిద్నాపూర్ జిల్లా హబీబ్‌పూర్‌లో 1889 డిసెంబర్ 3న జన్మించాడు. చిన్ననాటి నుంచి స్వాతంత్ర్య కాంక్షతో రగిలి పోయేవాడు. మొదట్లో అఖ్రా అనే విప్లవ సంస్థలో చేరాడు. తన నాయకత్వ లక్షణాలు, సాహసో పేతమైన స్ఫూర్తితో ఆ సంస్థలో అందరి దృష్టినీ ఆకర్షించాడు. ఆయన టీచర్ సత్యేంద్రనాథ్ బోస్, భగవద్గీతలను స్ఫూర్తిగా తీసుకు న్నాడు. 1905లో బెంగాల్ విభజన అతడిలో బ్రిటిష్ ప్రభుత్వంపై మరింత కసి రేపింది. 16 ఏళ్ల వయసులోనే ప్రభుత్వ కార్యాల యాలు, పోలీస్ స్టేషన్‌లను బాంబులతో పేల్చివేశాడు. 1907 ఆగస్టు 26న ఒక కేసు విచారణ సందర్భంగా ఎంతోమంది యువకులు కోర్టు ముందర ఆసక్తిగా గుమికూడి ఉన్నారు. పరిస్థితి శాంతి యుతంగా ఉన్నప్పటికీ ఉన్నట్లుండి పోలీసులు లాఠీలను ప్రయోగించారు. ఈ వ్యవహారాన్ని అక్కడే ఉండి చూస్తున్న సుశీల్ కుమార్ సేన్ అనే 15 ఏళ్ళ యువకుడు భరించలేక ఆవేశంతో ఒక ఇంగ్లీష్ అధికారి ముక్కుమీద ఒక్కగుద్దు గుద్దాడు.

# పిల్లల ప్రాణాలకంటే.. మార్కులే ముఖ్యమా?

'నేనేమి చెప్పాలి మా స్కూల్ టీచర్లు ఇలానే ఉంటారు..' ఇది ఢిల్లీలోని ప్రముఖ సెయింట్ కొలంబా కాన్వెంట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 16 సంవత్సరాల విద్యార్థి ఆత్మహత్యకు ముందుగా తన తల్లిదండ్రులకు రాసిన సూసైడ్ నోట్‌లోని వాక్యం. ఈ చిన్న వాక్యం వెనుక ఎంత బాధ, ఎంత అవమానం, ఎంత నిస్సహాయత దాగి ఉందో ఊహించుకోవడం కూడా కష్టమే... ఈ ఘటనకు దారితీసిన కారణాలు ఏమిటి? బాధ్యత ఎవరిది? దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం, దేశంలోని మొత్తం ఆత్మహత్యల్లో 8% విద్యార్థులవే, ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. అయితే ఇటీవల ఢిల్లీలో జరిగిన ఈ ఘటన దేశ రాజధానికే కాదు, దేశవ్యాప్తంగా విద్యావేత్తలను కూడా కుదిపేసింది. ఢిల్లీ ప్రభుత్వం మాత్రమే కాదు, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ అంశంపై విచారణ ప్రారంభించింది. ఈ బాలుడు రెండవ తరగతి నుంచే ఈ స్కూల్‌లో చదువుతున్నాడు. సినిమా రంగంపై ఆసక్తి, డాన్స్, యా క్షన్, స్క్రిప్ట్ రాయడం వంటి క్రియాశీలత అతనిలో బాగా నే ఉండేది. నటుడిగా మారాలని, డిగ్రీ తరువాత ముంబై కి వెళ్లాలని కూడా తన స్నేహితులకు చెప్పేవాడట. ఇలాం టి క్రియేటివ్ టాలెంట్ ఉన్న విద్యార్థిని సరైన దిశలో ప్రోత్సహించాల్సింది పోయి, స్కూల్‌లో కొందరు టీచర్ల ప్రవర్తనే అతని జీవితాన్ని ఇంత దారుణానికి నెట్టింది. ఈ ఘటనకు నాలుగు రోజుల ముందు, డాన్స్ క్లాసులో కాలు నొప్పితో పడిపోయిన బాలుడిని డాన్స్ టీచర్ లేవనెత్తడం బదులు, 'ఓవర్ యాక్షన్ చేస్తున్నావు', 'ఇది అంతా డ్రామా' అంటూ తోటి విద్యార్థుల ముందు అవమా నించిందట. అంతేకాక, మిగతా ముగ్గురు అకడమిక్ టీచర్లు కూడా తరుచూ అతని మార్కుల గురించి అవహేళన చేస్తూ, 'పేరెంట్స్‌ను పిలుస్తాం', 'టీసీ ఇస్తాం' అంటూ బెదిరించేవారని అతని స్నేహితులు పోలీసులకు చెబుతున్నారు.స్కూల్‌లో నలుగురు కౌన్సెలర్లు ఉన్నప్పటికీ, వారికి ఈ విద్యార్థిలో మారుతున్న భావోద్వేగ పరిస్థితి గుర్తించలేక పోయారు. అలాంటప్పుడు స్కూల్‌లో కౌన్సెలర్ల ఉనికి కేవలం ఒక 'పోస్టు'గా ఉంటే ప్రయోజనం ఏముంది? అంతేకాదు తల్లిదండ్రులకు ఇందులో బాధ్యత ఉంది. చనిపోయే నాలుగు రోజుల ముందు బాలుడు తన తండ్రిని వేడుకుంటూ.. 'నన్ను వేరే స్కూల్‌కు మార్చండి' అని చెప్పినా, తండ్రి 'పరీక్షలు దగ్గరపడ్డాయి, వచ్చే ఏట మార్చుతాను' అని చెప్పాడు. పిల్లవాడు స్కూల్‌కు వెళ్లలేనంత బాధలో ఉన్నానని చెబితే, అది సాధారణ అసహనం కాదు. అది సహాయం కోసం ఇచ్చే స్పష్టమైన సంకేతం. ఈ సమయంలో తల్లిదండ్రుల తక్షణ స్పందన అవసరం ఆ పిల్లాడు తండ్రికి చెప్పినప్పుడు పరిస్థితిని అర్థం చేసుకొని స్కూల్ టీచర్లతో మాట్లాడటం, కౌన్సెలింగ్‌కు తీసుకెళ్లటం వంటివి చేసి ఉంటే ఈ రోజు ఆ విద్యార్థి బతికేవాడు. కానీ అలా జరగలేదు. విద్యా వ్యవస్థలోని లోపాలు ఈ సమస్యలకు మూలకారణం. మన విద్యా వ్యవస్థలో ఇప్పటికీ మెకాలే మోడల్‌నే పాటించే ధోరణి కొనసాగుతోంది. క్రియేటివిటీ, ప్రతిభ, నైపుణ్యాలు ఇవన్నీ పక్కన బెట్టి కేవలం మార్కులు మీదే దృష్టి పెట్టే వ్యవస్థ వల్ల విద్యార్థి మానసికంగా కుంగిపోవడానికి కారణమవుతున్నాయి. ఒక్కసారి ఆలోచించండి చదువు రాదన్న కారణంతోనే మనసులోని ప్రతిభ విలువ తగ్గిపోతుందా? తెలుగు సినీ రంగంలో హాస్య బ్రహ్మ రేలంగికి చదువు రాదని చెబుతారు. కానీ వారి ప్రతిభను ఎవరో గుర్తించి ప్రోత్సహించినందుకే ఆయన ఒక చిరస్థాయి నటుడయ్యారు. అయితే, ఇక్కడి బాలుడు ఇలాంటి అవకాశాన్ని కూడా పొందలేకపోయాడు. ఈ అవమానాలు, బెదిరింపులు, పబ్లిక్ హ్యూమిలియేషన్ ఇవి ఒక్కో చిన్న ఘటనలా కనిపించినా, ఒక సున్నితమైన మనసున్న టీనేజర్‌కు ఇవి పెద్ద గాయాలే.

ఈ ఘటనను పరిశీలిస్తే, ఈ ఆత్మహత్యకు బాధ్యత ఒక్కరిపై కాదు. ఇది ఒక క్రమపద్ధతిలో జరిగిన వైఫల్యాల సమాహారం. కొందరి టీచర్ల ప్రత్యక్ష ప్రేరేపణ, అవహేళన, పబ్లిక్ హ్యూమిలియేషన్, అనవసర బెదిరింపులు, కుంగుబాటును, ఆవేదనను అర్థం చేసుకోలేని నిర్లక్ష్యం, కేవలం మార్కుల ఆధారిత విలువల కారణంగా, క్రియేటివిటీకి స్థానం లేకపోవడం వంటివి ప్రత్యక్ష కారణాలు.. ఇక అతన్ని రక్షించాల్సిన వారందరూ తమ పాత్రను సరిగా నిర్వర్తించకపోవడంతో ఈ ఘటన జరిగింది. ఇది కేవలం ఒక విద్యార్థి మరణం, ఒక కుటుంబానికి నష్టం కాదు. అది మొత్తం విద్యా వ్యవస్థకు పెను హెచ్చరిక.ఈ చావుకు నిజమైన బాధ్యత మన వ్యవస్థదే.

## మధిరలో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవం



మధిర, డిసెంబర్ 2,(వుదయం ప్రతినిధి): మధిర పట్టణంలోని లడక బజార్ అయ్యప్ప నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం అయ్యప్ప స్వామి పల్లివేట ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉంచి అయ్యప్ప స్వాములు భజనలు చేస్తూ ఘనంగా ఊరేగించారు.స్వామివారి ఆలయాన్ని నిర్మించి 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పల్లి వేట కార్యక్రమంలో కేరళ నుంచి ప్రత్యేకంగా తీసుకువచ్చిన వాయిద్య బృందాలు,డీజే వాహనం కోలాట బృందాలు,మహిళలు, మాలదారులు స్వామివారి పాటలతో మధిర పురవీధులలో స్వామి వారి పల్లి వేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.స్వామి వారి గ్రామోత్సవం సందర్భంగా స్థానిక లడక్ బజార్ దేశభక్తి యువజన సంఘం వారి ఆధ్వర్యంలో స్వామివారి ఆలయం వద్ద నుండి రైల్వే గేట్ వరకు మామిడి తోరణాలు కొబ్బరి ఆకులు అరటి అరటి బోదేలు కాషాయ త్వరణాలతో అందంగా అలంకరించారు. గ్రామోత్సవం అనంతరం తిరిగి స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఆలయ మండపంలో ఉంచి పల్లికురుప్పు(శయ్య) కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారితో పాటు మాలదారులు, భక్తులు ఆలయ మండపంలో నిద్ర చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక నిర్వాహకులు చలువది ధర్మారావు, చలువాది శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, గురుస్వాములు వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు,చెరుపల్లి శ్రీధర్, పానికంటి గాంధీ, భాస్కర్ స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్పలు భక్తులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ నుండి టిడిపి పార్టీలోకి చేరికలు అవాస్తవం..

**సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్, టిడిపి కలసి పోటీ..**

**పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్**

కోదాడ డిసెంబర్ 2 (వుదయం) స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్, టిడిపి పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయని పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ టిడిపి అభ్యర్థిగా పోటీ చేయనున్న చౌడం వెంకట రామయ్యకు తమ పార్టీ నుండి పూర్తి మద్దతు ఇచ్చేందుకు ఇరు పార్టీలు చర్చించి నిర్ణయం తీసుకున్నామని ఇదే క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నుండి 50 కుటుంబాలు టిడిపి పార్టీలోకి చేరాయి అంటూ వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. తమ పార్టీ నుంచి ఎవరు వెళ్లలేదని 7 వార్డులలో బిఆర్ఎస్, 5 వార్డులలో టిడిపి అభ్యర్థులు పోటీ చేస్తున్నారని ఉప సర్పంచ్ పదవితోపాటు ఎంపీటీసీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ కు అవకాశం కల్పించే విధంగా ఇరు పార్టీలు కలిసి నిర్ణయించినట్లు తెలిపారు.

## నేడే ఆర్ కె పి లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం..



రామ క్రిష్ణాపూర్/ డిసెంబ ర్ 02(వుదయం ప్రతినిధి) మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో ఆర్కేపి ఉప రితల గని రెండో దశ పనులకు సింగరేణి యాజమాన్యం, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ప్రజాభిప్రాయ సేకరణను మహిళక్ష కంపెనీ సమీపంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపాలని మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణ తెలిపారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నిజామాబాద్ ప్రాంతీయ కార్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతుందని, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేసి, అనుమానాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ప్రాజెక్ట్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగదని, ప్రజలు తమ అభిప్రాయాలను నిర్భయంగా తెలపాలని ఆయన కోరారు.

## టీబీ నియంత్రణ కు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి – జిల్లా కలెక్టర్



హనుమకొండ, డిసెంబరు 02 (వుదయం జిల్లా ప్రతినిధి) : టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పట్టణ పరిధిలోని బోడగుట్ట, సోమిడి వడ్డేపల్లి, లష్కర్ సింగారం, పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాలు, హసన్ పర్తి, కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో 1,98,000 ప్రభావిత గ్రూపులకు చెందిన వారిని పరీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించవలసి ఉండగా1,30,049 మందికి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది. స్క్రీనింగ్ తక్కువగా నిర్వహించిన వడ్డేపల్లి, లష్కర్ సింగారం , కడిపికొండ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను ఇందుకు గల కారణాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దేశంలో టీబీ నిర్మూలన లక్ష్యంగా ఈ కార్యక్రమం టీబీ ముక్త్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో టీబీ నియంత్రణ కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని దానికి అనుగుణంగా స్క్రీనింగ్, ఎక్స్ రే, నాట్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన మొబైల్ ఎక్స్ రే మిషన్ ను పరిశీలించి ప్రణాళిక ప్రకారం ఎక్కడైతే ఎక్స్ రే పరీక్షలు తక్కువగా నిర్వహించారో అక్కడి ప్రజలకు అవగాహన కల్పించి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్క్రీనింగ్ బాగానే చేస్తున్నప్పటికీ పట్టణ పరిధిలో మాత్రం చాలా తక్కువగా ఉందని అన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సిబ్బంది, వనరులతో టిబి ముక్త్ భారత్ ,ఎన్సిడి, మాతా శిశు సంక్షేమంతో పాటు ఇతర అన్ని ఆరోగ్య కార్యక్రమాలు లక్ష్యాలను సాధించాలని, లేనట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య టీబీ ముక్త్ భారత్, గర్భిణీ స్త్రీల నమోదు , ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉన్న ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాలవారీగా సమీక్షించి కారణాలను తెలుసుకొని వాటిని అధిగమించి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.100 శాతం ప్రసవాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగడానికి ప్రోత్సహించిన ఆరుగురు ఆశాలను శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, పీవోడిటి డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ జ్ఞానేశ్వర్, డెమో వి అశోక్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు: జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 02(వుదయం జిల్లా ప్రతినిధి)జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రాడ్ కా ఫుల్ స్టాప్ పేరుతో 42 రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమం డిసెంబర్ 2 నుండి జనవరి 12 వరకు ప్రతి వారం ప్రత్యేక థీమ్‌తో అవగాహన కార్యక్రమాల రూపంలో కొనసాగుతుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినులకు ఆన్‌లైన్ జూమ్ మీటింగ్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి మార్గదర్శకత్వంలో రూపొందించిన “ప్రాడ్ కా ఫుల్ స్టాప్” పోస్టర్‌ను ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం విద్యార్థులందరితో సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలనే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రతిరోజూ సుమారు రూ. 2 వేల కోట్లు సైబర్ మోసాల రూపంలో నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. దీనికి నివారణ ప్రజల్లో అవగాహన పెంపునే ప్రధాన మార్గమని తెలిపారు. విద్యార్థులు సైబర్ భద్రతపై అవగాహన పెంపు ద్వారా తమ కుటుంబాలు, పరిసరాల్లోని ప్రజలను కూడా అప్రమత్తం చేయగలరని పేర్కొన్నారు. అలాగే Loan Apps, Online Links, Investment Frauds, Fraud Calls, OTP Scams, Digital Arrest, WhatsApp/Twitter Links, Online Scratch Cards, APK Files వంటి పద్ధతుల ద్వారా నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నందున ఏ అనుమానాస్పద లింకులు లేదా ఫైళ్లను క్లిక్ చేయవద్దని సూచించారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 కు కాల్ చేయాలని, అలాగే NCRP పోర్టల్ www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయగలిగితే సంబంధిత పోలీస్ అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సత్యనారాయణ, టౌన్ సీఐ నరేష్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కిషోర్ రక్ష ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలి




హనుమకొండ, డిసెంబరు 02 (వుదయం జిల్లా ప్రతినిధి) : కిషోర్ రక్ష ప్రోగ్రామ్ ను విజయవంతం చేయాలనీజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. మంగళవారం రోజున డీఎంహెచ్ఓ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్ లో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా క్లినిక్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఉద్యోగులు నిర్వహిస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టును పరిశీలించి చేరుకోవలసిన లక్ష్యాల గురించి తగు సూచనలు చేశారు. ఆరోగ్య మహిళ క్లినిక్ల ద్వారా మహిళలందరికీ ఉచితంగా పరీక్షలు, చికిత్సలు అందించడం జరుగుతుందని, మహిళలందరూ కూడా ఈ క్లినిక్ల ద్వారా సరియైన వైద్యము తీసుకోవాలని తెలిపారు .అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బానోజీపేట పరిధిలోని మైనార్టీ స్కూల్ నర్సంపేటలో నిర్వహిస్తున్న కిషోర్ రక్ష ప్రోగ్రామ్ పరిశీలించి విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న స్క్రీనింగ్ పద్ధతులను వివరిస్తూ, ప్రతి విద్యార్థికి ఎలాంటి వ్యాధి లక్షణాలున్న తగిన పరీక్షలు, చికిత్సలు అందించాలని సిబ్బందిని ఆదేశించినారు. అందుబాటులో లేని వైద్యముకు ఉన్నతమైన ప్రభుత్వ ఆసుపత్రులకు రెఫర్ చేయాలని సూచించినారు. విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలించి పౌష్టిక ఆహారము లభించే ఆహార పదార్థాలను ఎక్కువ మోతాదులో అందించి విద్యార్థులలో ఎలాంటి రక్తహీనత, బలహీనత లేకుండా చూడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ వసతి గృహ పరిధిలోనీ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ద్వారా విద్యార్థిని విద్యార్థులకు శారీరక ,మానసిక, సామాజిక అంశాలపై మంచి దృక్పథం కలిగి మంచి పౌరులుగా తయారు చేసే బాధ్యత అందరి పైన ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్క ఉద్యోగి వారి ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఖానాపురం ,బానోజీపేట వైద్యాధికారులు, సిబ్బంది, మైనార్టీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ జాతీయ సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరణ– హనుమకొండ అడిషనల్ కలెక్టర్



హనుమకొండ, డిసెంబరు 02 (వుదయం ప్రతినిధి) :పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పి జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండ గ్రంథాలయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జనవరి నెలలో 8 మరియు 9 తేదీలలో" డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇన్ అకాడమిక్ లైబ్రరీస్ నావిగేటింగ్ ఛాలెంజెస్ అండ్ లావరేజింగ్ ఆపర్చునిటీస్ "అనే అంశంపై నిర్వహించబడే రెండు రోజుల జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రోచర్ను కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డిఆవిష్కరించి నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి ఈ సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక డిజిటల్ యుగంలో గ్రంథాలయాల ఆధునీకరణ విద్యార్థి జ్ఞానసమపార్జనలో మరియు మూర్తిమత్వ నిర్మాణంలో విడదీయరాని భాగం అని తెలిపారు. పింగిళి మహిళా కళాశాల "అకడమిక్ లైబ్రరీలలో డిజిటల్ పరివర్తన: సవాళ్లను ఎదుర్కోవడం మరియు అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం"అంశంపై నిర్వహించబోయే జాతీయ సదస్సు విద్యార్థి, పరిశోధక విద్యార్థి మరియు అధ్యాపక బృంద పరిశోధన ఆసక్తిని పెంపొందించే విధంగా, వినూత్న సమాచార సముపార్జనకు ఉపయోగపడే సూచనలు ఇచ్చే విధంగా ఉండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి మాట్లాడుతూ పింగిళి కళాశాలలో అనేక రకాల విభాగాలలో ఇదివరకు జాతీయ సదస్సులు ఎన్నో నిర్వహించామనీ, విద్యార్థులు జ్ఞానాన్ని,పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కళాశాలలోని సదస్సులు ఉపయోగపడుతాయని అదేవిధంగా విద్యార్థులు డిజిటల్ సమాచారాన్ని వినియోగించుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధులు కావాల్సిందిగా సూచించారు.సదస్సు కన్వీనర్ డా.బి. యుగంధర్ మాట్లాడుతూ టి ఎస్ హెచ్ ఈ సి సౌజన్యంతో నిర్వహించనున్న ఈ సదస్సులో ఆచార్యులు,విద్యావేత్తలు,అధ్యాపకులు,పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొ. బి.చంద్రమౌళి, ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ డా. బి సురేష్ బాబు, గ్రంథాలయ విభాగాధిపతి డా.బి. యుగంధర్, డా. సారంగపాణి, ఎస్ మధు, డా. ప్రశాంతి, డా. పి. రాజిరెడ్డి, రామ రత్నమాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పత్రికారంగం నుంచి ప్రజల సమస్యల వైపు అడుగులు



పెద్దవంగర, డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి): పెద్దవంగర మండల రాజకీయ వేదికపై యువ శక్తి, సేవా తత్వం, నిజాయితీ అనే మూడు విలువలు కలిసొచ్చినప్పుడు కనిపించే పేరు —— సుంకరి ఓంకార్. ప్రజల మాట వినే జర్నలిస్ట్‌గా ప్రారంభమైన ప్రయాణం, ఇప్పుడు ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా సమస్యల్ని వెలుగులోకి తేవడం మాత్రమే కాదు... వాటి పరిష్కారం కోసం వ్యవస్థలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకున్న ఓంకార్, ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం కోరుతూ వినమ్రంగా నేడు నామినేషన్ వేయడానికి ముందుకు వస్తున్న సుంకరి ఓంకార్ పై కథనం..పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన సుంకరి ఓంకార్ పేరు ప్రజల్లో కొత్తది కాదు. గత తొమ్మిది సంవత్సరాలుగా నవతెలంగాణ రిపోర్టర్‌గా మండలంలోని ప్రతి గ్రామానికీ చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన పాత్రికేయుడు. ప్రజలు మరియు ప్రభుత్వం మధ్య వారధిగా నిలిచి, నిజాయితీతో పనిచేసిన జర్నలిస్టుగా అతనికి ఉన్న పేరు ప్రత్యేకమే.గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు, రహదారి సమస్యలు, రైతుల ఆందోళనలు, విద్యార్థుల అవసరాలు, ప్రజాపథకాల అమలు... చిన్నా పెద్దా ఎన్నో సమస్యలను ప్రజల తరపున ప్రశ్నించిన వ్యక్తి ఓంకార్. ప్రజల మాటను వినిపించడంలో, పరిష్కారాన్ని కోరడంలో అతని ధైర్యం, నిబద్ధత ప్రజల్లో అతనికి ప్రత్యేకమైన స్ఫూర్తిని తీసుకొచ్చాయి. పాత్రికేయుడిగా ప్రజాసేవ చేస్తూనే, తనలోని వినమ్రత, సేవా భావం, విలువలతో కూడిన ఆలోచన అతనిని ఒక నిర్ణయానికి తీసుకువచ్చింది.“సమస్యలను మాత్రమే రిపోర్ట్ చేయడం కాదు... ప్రజల సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారం చూపే స్థానంలో ఉండాలి.”ఆ ఆలోచనే ఇప్పుడు అతడిని స్థానిక సంస్థల ఎన్నికల వైపు నడిపించింది.“జర్నలిజం నుంచి జనంలోకి... ప్రజాసేవలో నేను సైతం”,“విలువలు కలిగిన రాజకీయమే లక్ష్యం”,“విద్యావంతుడిని... ఆశీర్వదించండి”,“అవకాశం ఇవ్వండి... అండగా ఉంటా” అంటూ ప్రజల ముందుకు వస్తున్నాడు.ప్రజల కోసం రాత్రింబగళ్లు తిరిగి సమస్యలను సేకరించిన ఓంకార్, ఇప్పుడు ప్రజల మధ్య తిరిగి సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాడు.జర్నలిస్ట్‌గా సంపాదించిన ప్రజాభిమానమే తన బలం, ప్రజాసేవే తన ధర్మం, శుభ్రమైన రాజకీయమే తన లక్ష్యం.ఈ ఎన్నికల్లో ప్రజలు తమ ఆశీర్వాదం రూపంలో అవకాశం ఇస్తే... విలువలు, పారదర్శకత, బాధ్యతతో పనిచేసే నాయకుడిగా నిలబడతానని ఆయన మాటిస్తున్నాడు.సేవతో ప్రారంభమైన ప్రయాణం... సేవతోనే కొనసాగాలని సుంకరి ఓంకార్ సంకల్పం.

## నామినేషన్లోల ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..జిల్లా కలెక్టర్



కోదాడ డిసెంబర్ 2 (వుదయం) సూర్యాపేట జిల్లాలోని కోదాడ నియోజకవర్గంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా జరుగుతున్న నామినేషన్ ప్రక్రియలో ఇలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. అనంతగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అనంతగిరి చిట్యాపురం అమీనాబాద్ కోదాడ మండల పరిధిలోని గుడిబండ కట్లూరు షుగ్రాయి అల్వాల్ పురం సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల కొరకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించి మాట్లాడుతూ నామినేషన్ కేంద్రాలలో సాయంత్రాయకొండ తర్వాత నామినేషన్ వేసే అభ్యర్థులు ఉంటే వారికి నోటాలు జారీ చేయాలని ఆదేశించారు అనంతగిరి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు అప్లై చేసే విధానాన్ని పరిశీలించారు కలెక్టర్ వెంట ఆర్డీవో సూర్య నారాయణ తాసిల్దార్లు తమ బిందు వాజిద్ అలీ ఎంపీడీవోలు హరి సింగ్ ఇజాక్ హుస్సేన్, ఎంపీఓ సుష్మ ఆర్వోలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ నాగమణికీ ఉత్తమ సేవా అవార్డు



మధిర ,డిసెంబర్2 ( వుదయం ప్రతినిధి): మధిర మండలం పి హెచ్ సీ దెందుకు రు పరిధి లొ మధిర 1ఎర్యా (మధిర లడక బజారు పల్లె దావఖన )పరిధి లొ యాదవా బజర్ బ్రాహ్మణ బజర్ అజద్ రోడ్డు లొ ఫీల్డ్ వర్క్ చేసే ఆరోగ్య శాఖ కూచెందిన అల్లిక నాగమణి కీ ప్రపంచఎయిడ్స్ దినం డిసెంబర్ 1సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున ఖమ్మం యస్ ఆర్ &బిజీ ఎన్ ఆర్ కళా శాలజరిగినఎయిడ్స్ అవగాహన కార్యక్రమం లొ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రామారావు చేతులు మీద గా ఉత్తమ ఆశ కార్యకర్త అవార్డు అందుకున్నారు అల్లిక నాగమణి వైద్య సిబ్బంది తో కలిసి ఎయిడ్స్ బాధితుల కుటుంబములకు జ్వరాలు బారిన పడిన పేషెంట్ లకు సంపూర్ణము గా వైద్య సేవలు అందించిటం ఆరోగ్య శాఖ అన్ని కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన కల్పించటం చురుకుగా పాల్గొన్నటం దీని ద్వారా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి, డీఎంహెచ్వో డాక్టర్ రామరావు ద్వారా గుర్తించి ప్రశంస పత్రం మరియుషీల్డ్ బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లొజిల్లా ప్రోగ్రాం ఆఫీస్ ర్ లు డిటిసివో డాక్టర్ వరికూటి సుబ్బారావు,డాక్టర్ వేణు మాధవ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది జిల్లా ఆరోగ్య శాఖ మస్ మీడియా విభాగం కవి అనవర్ పాషా, వడ్డా డి సుబ్రహ్మణ్యం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బొగ్గు ప్రొడక్షన్ త్వరితగతిన ప్రారంభించాలి: బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్

వుదయం, డిసెంబర్2 (బెల్లంపల్లి ప్రతినిధి) శాంతిగని మైన్ లో గత 25 రోజుల నుండి బొగ్గు ప్రొడక్షన్ నిలిచిపోయిన సందర్భంగా దాని కారణాలను అలాగే మైన్ యొక్క సేఫ్టీ, ప్రొడక్షన్ వివరాలు తెలుసుకోవడంలో భాగంగామంగళవారం రోజున ఏ ఐ టి యు సి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్ నాయకత్వంలో శాంతిగ ని మైన్ లో మైన్ లోపలికి ఇన్స్పెక్షన్ చేయడం కోసం మైన్ లోపలికి దిగడం జరిగింది బొగ్గు ప్రొడక్షన్ త్వరితగతిన ప్రారంభించాలని,కార్మికులకు అధికారులకు, పలు సూచనలు చేయడం జరిగింది. మైన్ సందర్శించిన వారిలో శాంతిగని మైన్ ఫిట్ సెక్రెటరీ దాసరి తిరుపతి గౌడ్, బెల్లంపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు బియ్యాల వెంకటస్వామి, కాశీపేట – 2 పిట్ సెక్రటరీ శ్రీనివాస్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన రమేష్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పొట్ల రాయలింగు, మైన్స్ కమిటీ సభ్యుడు దాడి రమేష్ , అండర్ గ్రౌండ్ ఇన్స్పెక్షన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లా స్థాయి క్రీడా పోటీలు:

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య**



వుదయం, డిసెంబర్ 2, (మంచిర్యాల ప్రతినిధి)దివ్యాంగులలో ఆత్మస్థైర్యాన్ని నింపేలా జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య తెలిపారు. మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలకు జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి హనుమంత రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ క్రీడాకారులు పోటీలలో నైపుణ్యం ప్రదర్శించాలని, జిల్లాలోని దివ్యాంగులకు జూనియర్స్ (18 సం.ల లోపు బాల బాలికలకు వేరువేరుగా), సీనియర్స్ (18 సం.ల నుండి 54 సం.ల వరకు మహిళలు, పురుషులకు వేరువేరుగా) వివిధ విభాగాలలో ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల 3వ విడత షెడ్యూల్ ఏర్పాట్లు పూర్తి జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 02(వుదయం జిల్లా ప్రతినిధి): 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలకు 3వ విడత షెడ్యూల్ డిసెంబర్ 3వ తేదీన ప్రకటించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాలో మూడు విడతలుగా 2వ సాధారణ గ్రామ పంచాయతి ఎన్నికలు నిర్వహించనున్నామని ఇప్పటికే మొదటి, రెండో విడత ఎన్నికల నిర్వహణకు నామినేషన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. మొదటి విడతకు గత నెల 27న నోటిఫికేషన్ జారీ చేశామని, అందుకు సంబంధించి నామినేషన్లు ఉప సంహరణ 3వ తేదీన సాయంత్రం 3 గంటలతో ముగుస్తుందని, సాయంత్రం 3 గంటల తరువాత పోటీల్లో ఉన్న అభ్యర్థుల తుది జాభితా ప్రకటిస్తారని తెలిపారు. అలాగే 2వ విడత నామినేషన్లు ప్రక్రియ డిసెంబర్ 2వ తేదీతో ముగిసినట్లు తెలిపారు. 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్లు స్వీకరణ జరుగుతుందని, 6వ తేదీన నామినేషన్లు పరిశీలన 6వ తేది 5 గంటల తరువాత నిర్ధారిత నామినేషన్ల జాబితా ప్రకటన,7వ తేదీన అపీల్స్, 8న పరిష్కారం, 9న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణ, అదే రోజున 3 గంటల తరువాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన ఉంటుందని తెలిపారు.

వుదయం

బుధవారం, డిసెంబర్ 03, 2025

# ఎన్నికలను బాధ్యత యుతంగా నిర్వహించాలి ..జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ 2 డిసెంబర్ (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలను క్షేత్రస్థాయిలో సక్రమంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో,జడ్.పి. సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్య సూచనలు చేశారు.ఎన్నికల ప్రక్రియలో అనేక దశల్లో అధికారులు పనిచేసినా, క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర ప్రిసైడింగ్ అధికారులదేనని ఆమె వివరించారు.కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు అధికారులు తప్పకుండా సమయానికి హాజరై, సంబంధిత గ్రామ పంచాయతీకి సంబంధించిన స్టేజ్–2 రిటర్నింగ్ అధికారులను అప్రమత్తం సంప్రదించాలన్నారు. వారికి కేటాయించిన ఎలక్షన్ మెటీరియల్‌ను సక్రమంగా తనిఖీ చేసి, బ్యాలెట్ పేపర్లలో తమ ప్రిసైడింగ్ స్టేషన్‌కు సంబంధించిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు.ఏవైనా సీరియల్ నంబర్లు మిస్సైన సందర్భంలో వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు.ఎన్నికల రోజు పోలింగ్ నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక, ధృవపత్రాల జారీ వంటి కార్యక్రమాలు అన్నీ స్టేజ్–2 రిటర్నింగ్ అధికారుల పర్యవేక్షణలో ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.తమకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిని గుర్తించటం, అభ్యర్థుల వివరాలను ప్రదర్శించడం, పోలింగ్ కేంద్రాన్ని ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేయడం పూర్తిగా ప్రిసైడింగ్ అధికారుల బాధ్యత అని ఆమె తెలిపారు.ఎన్నికల నిర్వహణలో అప్రమత్తంగా, బాధ్యతతో వ్యవహరించాలని, అలాగే ప్రిసైడింగ్ అధికారి పుస్తకంలో ఉన్న అన్ని అంశాలను జాగ్రత్తగా చదివి, పూర్తిగా అర్థం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకటరెడ్డి, డిపిఓ నిఖిత, జిల్లా అసిస్టెంట్ నోడల్ అధికారులు బాలు యాదవ్ బైకని, దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు శ్రీకాంత్, సాయిబాబా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలి



నారాయణపేట నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సాధారణ ఎన్నికల పరిశీలకురాలు సీతాలక్ష్మి సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి దామరగిద్ద మండలంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎన్నికల పరిశీలకురాలు మంగళవారం దామరగిద్ద మండలం విఠలా పూర్ గ్రామ పంచాయతీలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను ఆమె పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైందని, మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. వీరి వెంట స్థానిక అధికారులు వెంకటేష్ డిప్యూటీ ఎస్ఓ మరియు నటరాజ్ తదితరులు ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి




(వుదయం ప్రతినిధి) పాపన్నపేట డిసెంబర్ :2 ఈ నెల 11న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని . మెదక్ ఎస్పీ శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని అనంతుని కొత్తపల్లి లోని అనంత పద్మనాభ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన శాబాద్ తాండ, సిఎం తాండ, ఎల్లిపేట్, ఎల్పుగొండ గ్రామాలకు చెందిన ప్రజలకు మరియు కొత్తపల్లి, అబ్లపూర్,అన్నారం గ్రామాలకు చెందిన ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. ఎన్నికలలో ఎవరైనా ఎన్నిక ప్రక్రియ కోడ్ ను ఉల్లంఘించిన, అధికారుల విధులకు ఆటంకాలు కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. గ్రామాల్లో ఎలాంటి విభేదాలు, వర్గపోరు సృష్టించకుండా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. . ఓటు హక్కును ప్రశాంతంగా, స్వేచ్ఛగావినియోగించుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో గొడవలకు కారణమైన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అభ్యర్థులు మద్యం, డబ్బులు,ప్రోత్సకాలతో ఓటర్లను మభ్యపెడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యత తో ఉంచుతామన్నారు. ఎన్నికల లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా చూడాలని. ఎన్నికల సమయంలో కేసులు నమోదు కావడం మూలంగా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కునువినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రజలు ఇరు పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉందని ఎస్పీ గారు హెచ్చరించారు. యువత అనవసర గొడవలకు వెళ్లి కేసుల్లో ఇరుక్కోకూడదని, ఒక కేసు నమోదైనా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఓటరు క్యూ లైన్‌ను కచ్చితంగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్బి సీఐ సందీప్ రెడ్డి, సిసిఎస్ సీఐ రాజశేఖర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు



గద్వాల డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి) గద్వాల మండలం పూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, 50 మంది ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా గద్వాల పట్టణంలోని బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు వారికి మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచులు ఈశ్వర్ నాయుడు, లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, ఎస్సీ.ఏకోపు, రఘు నాయుడు, ఎల్కూర్ నరసింహులు, వెంకటేష్, గంగన్న, జంగంపల్లి నరేందర్, నాగేష్, దాసు, తెలుగు పరుష, గొల్ల నరసింహులు, వడ్ల కృష్ణ, సాకలి శేఖర్, ఎస్సీ శేఖర్, అశోక్, ఎస్.సి.తిమ్మన్న, వడ్డేరాముడు, గోపాల్, ఈడిగ శంకర్ గౌడ్, వడ్డే ఆంజనేయులు, గణేష్, ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పూడూరు అంజి, చింతరేవుల లక్ష్మిరెడ్డి, ముని మౌర్య,అశోక్, తిమ్మప్ప, మనోహర్,ఆంజనేయులు, రవి, వీరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి



అలంపూర్ డిసెంబర్ 2 (వు దయం ప్రతినిధి) మొక్కజొన్న కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం అలంపూర్ మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గన్ని బ్యాగులు లేక కొనుగోలు నిలిచిపోవడంతో రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, అధికారుల సమన్వయ లోపంతో కాంటలు వేసేందుకు గన్ని బ్యాగులు లేక రైతులు రోజులు తరబడి వేచి చూడవలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఎప్పుడు వర్షం పడుతుందో అనే భయంతో రైతులు భయాందోళనలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంటను అమ్ముకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్క్ ఫెడ్ డిఎంని ఫోన్లో సంప్రదించగా రేపటి వరకు గన్నిబాగులు వస్తాయని తెలియజేశారు. అధికారులు స్పందించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, లేని పక్షంలో రైతులను కలుపుకొని దీర్ఘకాల పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జి కే ఈదన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ దేవదాసు, రైతులు ఉన్నారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభల గోడపత్రిక విడుదల




మహబూబ్ నగర్ నవంబర్ 02 (వుదయం ప్రతినిధి) కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మిక వర్గం బానిసత్వంలోకి నెట్టబడుతుందని, హక్కులు లేకుండా సమ్మెలు ఆందోళనలు పోరాటాలు చేయకుండా బానిసత్వంలోకి నెట్టే చర్యలు లేబర్ కోడ్ల ద్వారా తెచ్చారని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ అన్నారు.మంగళవారంసిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహాసభల గోడపత్రికను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కమరలి, తెలుగుసత్తయ్య, వి.కురుమూర్తి, గోనెల రాములు, చంద్రకాంత్, రాజ్ కుమార్ తదితరులు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నారాయణపేట టౌన్ డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి)జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరిగే నామినేషన్ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. నారాయణ పేట మండలం చిన్నజట్రం, ధన్వాడ, మరికల్ మండల కేంద్రాల్లోని నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, అభ్యర్థులు నామినేషన్ ఫారాలు నింపే సమయంలో ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

## మల్దకల్ తిమ్మప్ప స్వామిని సందర్శించిన హంపి పీఠాధిపతి విరూపాక్షి విద్యారణ్య భారతిస్వామి



గద్వాల డిసెంబర్ 2(వుదయం ప్రతినిధి)ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కర్ణాటక లోని హంపి పీఠాధిపతులు విరూపాక్షివిద్యారణ్య భారతిస్వామి మంగళవారం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా ప్రతి ఒక్కరూ భావించాలని ఆ భగవంతుడు ఏ రూపంలో ఉన్న భక్తులను అనుగ్రహిస్తారని తెలిపారు. ఇందుకు తగిన రెండు దృష్టాంతాలను స్వామివారు భక్తులకు వివరించారు. అనంతరం స్వామీజీని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఈవో సత్య చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులను స్వామీజీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు, బాబురావు, మధుసూదన్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సంకాపురం సర్పంచ్ అభ్యర్థిగా సుజాత, కురువ రామాంజనేయులు నామినేషన్



అలంపూర్ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం సంకాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మాజీ సర్పంచ్ కురువ కురువ సుజాత, రామాంజనేయులుతో పాటు 8 మంది వార్డ్ మెంబర్లు మంగళవారం నామినేషన్ వేశారు. ఉత్తనూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు, తదితరులతో కలిసి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు, మహిళలు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు 26 వేల జీతం పెంచాలి




మహబూబ్ నగర్ నవంబర్ 02(వుదయం ప్రతినిధి)తెలంగాణ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మెడికల్ కళాశాలలు,వైద్య విధాన పరిషత్ పరిధిలోని జిల్లా ఆస్పత్రులు, ఏరియా ఆసుపత్రులు, సిహెచ్సి కేంద్రాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషెంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ డిమాండ్ చేశారు. గడువు ముగిసిన పాత టెండర్ ఏజెన్సీలను రద్దుచేసి తక్షణమే నూతన టెండర్ నోటిఫికేషన్ విడుదల చేయాలని,కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని, కార్మికులకు జాతీయ పండగ ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో భాగంగా మంగళవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులు విధులు బహిష్కరించి ఒక గంట పాటు ఆస్పత్రి ఎదుట నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో పారిశుద్ధ్యం భద్రత రోగి సంరక్షణ కోసం ప్రభుత్వం మూడు సంవత్సరాల కాల వ్యవధితో టెండర్ విధానాన్ని అమలు చేస్తుందని అయితే గత ప్రభుత్వం 2022లో టెండర్ నోటిఫికేషన్ లో ఎంపికైన ఏజెన్సీల మూడు సంవత్సరాల కాలపరిమితి ముగిసి కూడా దాదాపు ఏడు నెలలుగా గడుస్తున్నదని అన్నారు. ప్రభుత్వం నూతన టెండర్లు పిలవకుండా పాత ఏజెన్సీలకే పొడిగించడం చేత కార్మికులపై తీవ్రమైన ఆర్థిక నష్టం తో పాటు పనిభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త టెండర్ల కోసం ఇప్పటికే అనేక పర్యాయాలు వైద్యశాఖ ఉన్నత అధికారులను, వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహను కలిసి విన్నవించడం జరిగిందని అన్నారు. 2012 సంవత్సరం నుండి ఇప్పటివరకు కనీస వేతన జీవోలు సవరణకు నోచుకోలేదని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలకు పెంచే విధంగా కొత్త జీవోను తక్షణమే తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులలో సంవత్సరాల తరబడి థర్డ్ పార్టీ కాంట్రాక్టు వర్కర్స్ గా ఉద్యోగ భద్రత లేకుండా రాష్ట్రంలో వేలాదిమంది పనిచేస్తున్నారని అన్నారు. గత టెండర్ నోటిఫికేషన్లో ఏజెన్సీ కాంట్రాక్టర్లకు అనుకూలమైన అంశాలు ఉండడం చేత కార్మికులు సక్రమమైన జీతాలు పిఎఫ్ ఈఎస్ఐ చెల్లింపులకు నోచుకోలేకపోయారని అన్నారు. కావున నూతన టెండర్ గైడెన్స్ లో కార్మికుల సంక్షేమం ప్రత్యేకంగా పొందుపరిచి కార్మికులను ఆదుకోవాలని సూచించారు. కార్మికుల ఆందోళన అనే పద్యంలో ప్రభుత్వం వైద్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి వేతనాల పెంపుపై స్పష్టత ఇవ్వాలని లేనిచో ఈ నెల ఐదో తేదీన చలో హైదరాబాద్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ ఆస్పత్రి బ్రాంచ్ యూనియన్ నాయకులు కార్మికులు బి.చెన్నయ్య, జే.నరసింహ, జి.మొగులన్న, బుచ్చన్న, రాఘవేందర్, అంజి, వీరాంజనేయులు,శ్రీను, మున్నా, మన్యం, కృష్ణ, రాఘవేందర్, యాదగిరి, రామస్వామి, వెంకటయ్య, రాకేష్, వసంత, దేవి, సత్యమ్మ, మల్లమ్మ, మంగమ్మ, లక్ష్మమ్మ, శిరీష, అరుణ, అలివేల, సునీత, పద్మ, చిట్టెమ్మ, నాగలక్ష్మి, ఇందిరా, జ్యోతి, సుధా, రాధా, లక్ష్మి, అంజమ్మ, సవిత, మంజుల, మమత, సూపర్వైజర్లు దేవానంద్, శేఖర్, బాలరాజ్, శంకర్, ప్రకాష్, ఆంజనేయులు, వివేక్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల మహా ధర్నాను విజయవంతం చేయండి



నారాయణపేట టౌన్ డిసెంబర్ 02(వుదయం ప్రతినిధి)జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టి యు డబ్ల్యూ జే ఐ జే యు ఆధ్వర్యంలో ఈ నెల 3 న (నేడు) హైదరాబాద్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని టేమా పాలమూరు జిల్లా కన్వీనర్ అహ్మద్ పాష పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రెగ్యులర్ గా ఇవ్వాల్సిన అక్రిడేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని , హెల్త్ కార్డుల అంశం అసలే మరిచిపోయిందన్నారు. అక్రిడేషన్ పాలసీని వెంటనే ప్రకటించి కొత్త కార్డులను జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని వెంటనే పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి, మంత్రులకు ,వినతిపత్రాలిచ్చినా ఫలితం లేకుండా పోయిందని, అందుకే పోరాటంతోనే హక్కులు సాధించుకునేందుకు రాష్ట్ర నాయకత్వం మహాధర్నాకు పిలుపునిచ్చిందన్నారు. ఐ, పి ఆర్ కమిషనర్ కార్యాలయం వద్ద చేపడుతున్న మహా ధర్నా కు ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఎస్టీ వసతి గృహ విద్యార్థులకు అస్వస్థత

### చికిత్స చేయించి డిశ్చార్జ్ చేసినట్లు తెల్పిన జిల్లా కలెక్టర్



గద్వాల డిసెంబర్ 2(వుదయం ప్రతినిధి)గద్వాలలోని ఎస్టీ వసతి గృహ విద్యార్థుల్లో కొందరు అస్వస్థతకు గురికావడంతో అవసరమైన చికిత్స చేయించినట్లు జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ తెలిపారు.మంగళవారం ఉదయం గద్వాల ఎస్టీ బాలుర వసతి గృహ విద్యార్థులు టిఫిన్ చేసి వారి పాఠశాలలకు వెళ్లాక సమీపంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ప్రార్థన సమయంలో ఎండ కారణంగా కొంత అస్వస్థతకు గురైనట్లు తెలిపారు. వారికి ఉపాధ్యాయులు వెంటనే విశ్రాంతి కల్పించారన్నారు. కాసేపటికి మరో 12 మంది విద్యార్థులు కూడా ఇబ్బంది పడడంతో ఉపాధ్యాయులు సంబంధిత అధికారులకు తెలియజేశారని కలెక్టర్ పేర్కొన్నారు. వెంటనే ఉపాధ్యాయులు 14 మంది విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి ప్రథమ చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలిపారు. వీరందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారని, ప్రథమ చికిత్స అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉండడంతో వెంటనే విద్యార్థులందరిని డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికార యంత్రాంగం ఆసుపత్రికి వెళ్లి వివరాలు సేకరించినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎవరు కూడా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జరిగిన ఘటనపై విచారణ జరిపిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.ముగోనిపల్లి బిజేపి సర్పంచ్ అభ్యర్థిగా నారమ్మ నామినేషన్అలంపూర్ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి)రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అయిజ మండలం ముగోనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీజేపి పార్టీ బలపరచిన నారమ్మ నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజేపి జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఎస్.రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.రోడ్లు చెడిపోయాయి, నీటి సమస్యలు ఎక్కువయ్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని తెలిపారు.

# ముగోనిపల్లి బిజేపి సర్పంచ్ అభ్యర్థిగా నారమ్మ నామినేషన్



అలంపూర్ డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి)రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా అయిజ మండలం ముగోనిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్అభ్యర్థిగా బీజేపి పార్టీ బలపరచిన నారమ్మ నామినేషన్ వేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజేపి జోగులాంబ గద్వాల జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ ఎస్.రామచంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు, వీధి లైట్లు, వైకుంఠధామాలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభి వృద్ధి జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్ల క్ష్యం చేస్తోందని విమర్శించారు.రోడ్లు చెడిపోయాయి, నీటి సమస్యలు ఎక్కువయ్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతిలో వినియోగించడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ముగోనిపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించండి అని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావ్, ముగోనిపల్లి పరశురాముడు,లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, శశి, నర్సన్ గౌడ్, ఖుషి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

.....గ్రామపంచాయతీ
---జిల్లా కలెక్టర్
విజయేందిరా బోయ

మహబూబ్ నగర్ నవంబర్ 02
(వుదయం ప్రతినిధి)

గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయం వి.సి కాన్ఫరెన్స్ హాల్ లో గ్రామ పంచాయతీ ఎన్నికలనిర్వహణ పై రాజకీయపార్టీల ప్రతినిధులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ పాటించాలని కోరారు.జిల్లాలోని మొత్తం 3674 పోలింగ్ కేంద్రాలకుగాను,మూడు దశల్లో 999 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గా గుర్తించామని తెలిపారు.ఈ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సజావుగా సాగేందుకు పూర్తిస్థాయి భద్రత కోసం, వెబ్‌కాస్టింగ్, సీసీటీవీ కెమెరాలు, సూక్ష్మ పర్యవేక్షకులు (మైక్రో అబ్జర్వర్లు) వీటితోపాటు కట్టుదిట్టమైన పోలీస్ భద్రతను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలను, నివృత్తి చేస్తూ, వారి



సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకుంటామని అన్నారు.నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు పరిశీలన సమయంలోనే నమోదు చేయాలి.ఆలస్యంగా ఇచ్చే అభ్యంతరాలు స్వీకరించబడవని తెలిపారు.ఇప్పటి వరకు మొదటి దశ నామినేషన్ల స్క్రూటినీ పూర్తి అయిందని తెలిపారు. రిటర్నింగ్ ఆఫీసర్ (ఆర్.ఓ) వద్ద తిరస్కరించబడిన వారు అప్పీల్‌కు వెళ్ల వచ్చని, అయితే ఆర్.డి.ఓ వద్ద అప్పీల్ తిరస్కరించబడితే అది తుది నిర్ణయం అవుతుందని స్పష్టం చేశారు.అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు వారి తుది జాబితా లోని పేర్ల అక్షర క్రమం ఆధారంగా కేటాయిస్తామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో వివాదాలు లేకుండా ఉండేందుకు మంచి ప్రవర్తన కలిగిన ఏజెంట్లను నియమించాలని రాజకీయ పార్టీలకు సూచించారు.గ్రామపంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయ్యేలా తమ అభ్యర్థులకు కూడా మార్గనిర్దేశం చేయాలని పార్టీ నేతలను కోరారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జడ్.పి.సి.ఈ.ఓ ఇంచార్జిడి.పి.ఓ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఏ.ఐ.ఎం.ఐ.ఎం, తదితర ముఖ్య రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

ఖానాపురం,డిసెంబర్ 2
(వుదయం ప్రతినిధి):

మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు రాగంపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు దుగ్యాల రాజేశ్వరరావు, భూక్య జితేందర్, జోలం రాజమ్మ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, నాయకులు వాకుడోత్ వెంకటేష్, గొడ్డేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూసి ఆదరించండి



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మోతే రాజమౌళి

భూపాలపల్లి డిసెంబర్ 2
వుదయం ప్రతినిధి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆసి రెడ్డిపల్లె గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మోతే రాజమౌళి నామినేషన్ దాఖలు చేశారు.

రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆసి రెడ్డిపల్లి గ్రామపంచాయతీ జనరల్ గా రిజర్వేషన్ కేటాయించగా టేకుమట్ల మండల కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద నామినేషన్ పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు .

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2 లక్షల రుణమాఫీ మరియు రాష్ట్రంలో ఒక్క గుడిసె కూడా లేకుండా ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మహిళలకు ఆర్టీసీ బస్సు ఫ్రీ మరియు వంటి ఎన్నో పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చూసి ఓటేయాలని ఆయన అన్నారు. మరియు మాజీ సర్పంచ్ మారం రామ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితేనే అభివృద్ధి ఆటంకంలేకుండా జరుగుతుందని. తప్పకుండా అందరి కృషితోనే మన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండారి మల్లయ్య మరియు ప్రధాన కార్యదర్శి వేషాల కృష్ణ మాజీ వార్డ్ మెంబర్లు. మహిళలు మరియు 200 మంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శన.
అనుమతులు లేని ఆయుర్వేద కేంద్రాలపై త్వరలో చర్యలు.
వైద్య బృందం అప్రమత్తంగా ఉండాలి.
డిఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు.

ఖానాపురం, డిసెంబర్ 2
(వుదయం ప్రతినిధి):

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ ప్రసవాలు అయ్యే విధంగా గర్భిణీ స్త్రీలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రికార్డులను ఆస్పత్రిని పరిశీలించి వైద్య బృందానికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ మండలంలోని అనుమతులు లేని ఆయుర్వేద కేంద్రాలపై త్వరలో సంబంధిత అధికారుల ఆదేశాల అనుసారం చర్యలు తీసుకుంటామని డిఎంహెచ్ తెలుపుతూ, ఆస్పత్రిలో నిర్వహించే కార్యక్రమాలు ఆశా డే,ఆరోగ్య మహిళ, కిశోర రక్ష ప్రోగ్రాం తదితర కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి, ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, పల్లె డాక్టర్లు కల్పన,సతీష్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సూపర్వైజర్లు దామోదర్ రెడ్డి, దేవిక, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్ఎంలు,

ఆశా కార్యకర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల వద్ద పోలీస్ బందోబస్తు

ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలీస్
చెక్ పోస్ట్ ను పరిశీలన.

వరంగల్ పోలీస్ కమిషనర్ (సిపి) సన్ ప్రీత్ సింగ్.ఖానాపురం, డిసెంబర్ 2 (వుదయం ప్రతినిధి):



మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్( సిపి) సన్ ప్రీత్ సింగ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యేంతవరకు మండలంలోని ఇరవై ఒక్క గ్రామపంచాయతీల పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి సిపి పలు సూచనలు చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు అయిపోయింతవరకు ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను క్షుణంగా తనిఖీ చేయాలని సిబ్బందిని ఆదేశిస్తూ, జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులు ప్రయాణికులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని తెలుపుతూ వాహనదారులు ప్రయాణికులు ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా వాహనదారులు ప్రయాణికులు పాటించాలని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ రఘుపతి, కానిస్టేబుల్స్ వీరాస్వామి, సంతోష్, హోంగార్డులు ఎర్రయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



రాయపర్తి డిసెంబర్ 2(వుదయంప్రతినిధి) :
తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తల బృందం రాయపర్తి మండలంలోని వివిధ గ్రామలలో మొక్కజొన్న, కంది పంటలను సందర్శించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డాక్టర్ ఎ విజయ భాస్కర్ మాట్లాడుతూ యాసంగి మొక్కజొన్న తొలిదశలో ఆశించే కత్తెరపురుగు నివారణకు వేపనూనె (1500ppm) 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి అని సూచించారు.మొక్కజొన్న విత్తే రైతులు జంట సాళ్ల పద్ధతిలో సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ప్రస్తుతం కంది పంట పూత మరియు కాయ దశలో ఉంది. కందిలో ఆశించే మారుక మచ్చల పురుగు నివారణకు ఆసిఫేట్ 1.5 గ్రా లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిలీ, వేపనూనె (1500ppm) 5 మి.లీ .తో పాటు ఒక లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే శనగపచ్చ పురుగు నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి. లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని ఎకరానికి 4- 6 లింగాకర్షక బుట్టలనుఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతు సోదరులు వరి కొయ్యలను కాల్చకుండా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ను వేసుకుని కలియదున్నాలని సూచించారు.వరి నార్లు డిసెంబరు 20 వ తేదీ లోపల వేసుకోవాలని సూచించారు.ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా. బి. వెంకట రాజకుమార్, బి. మాధవి, వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, మార్కెట్ డైరెక్టర్ దామోదర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, తీగల సాయిలు, ఏఈఓ లు యు. సాయి, రాజేష్, క్రాంతి కుమార్, మనస్విని, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి



మైలారం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గాడి పెల్లి రాజు

రాయపర్తి డిసెంబర్ 2
(వుదయం ప్రతినిధి)

రాయపర్తి మండలం మైలారం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాడి పెల్లి రాజు ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలుపరిష్కరించడంలో ముందుంటామన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్య అయినా తీర్చడాన్ని 20 సంవత్సరాల తర్వాత ఎస్సీ రిజర్వేషన్ వచ్చిందని తన ఆశయాలను నెరవేర్చడానికి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన చెప్పారు.గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కారం కోసం తాను పనిచేస్తానని నన్ను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిఅభివృద్ధి చేసి చూపిస్తానని గాడి పెల్లి రాజు గ్రామస్తులను కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, నాయకులు గబ్బెట కొమురయ్య, గూడెల్లి వెంకటయ్య, యాకయ్య, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో దళారులదే హవా

అధికారుల పర్యవేక్షణ కరువు.?

జయశంకర్ భూపాలపలి డిసెంబర్ 02(వుదయం జిల్లా ప్రతినిధి):



ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట దళారుల పాలు కా కుండా ఉండాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మధ్యవర్తులను నమ్మకోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో పంట ఉత్పత్తులను తరలించి విక్రయించి కర్షకులకు మద్దతు ధర అందించే విధంగా మహాదేవపూర్ మండలంలోని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలపై దళారులు పడి దోచుకుంటున్నారు అని ప్రభుత్వం ధర కూడా ఇవ్వకుండా రైతులకు మాయ మాటలు చెబుతూ దళారులకు నచ్చిన ధరను రైతుకు ఇచ్చి సుమారు కొన్ని కిలోలలో అదనంగా తరుగుతీస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు కాలేశ్వరం, కన్నెపల్లి, పలుగుల, అన్నారం, బొమ్మపూర్, ఎలికేశ్వరం,సూరారం, అంటిపల్లి, కృష్ణారావుపేట్, గ్రామాలలో దళారులు రైతులను నగదు రూపంలో డబ్బులు ఇస్తామంటూ ఆశ చూపుతూ వరి ధాన్యంతో పాటు పత్తిని కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి .ధాన్యం ప్రదేశానికి సోమవారం అక్రమంగా ధాన్యం కొనుగోలు చేసే ఓ దళారి డీసీఎం వాహనంతో అక్కడికి చేరి రైతులకు మాయ మాటలు చెప్పి ధాన్యం కొనుగోలు చేసి ధాన్యం బస్తాలను వాహనంలో లోడ్ చేసుకొని దర్జాగా వెళ్లడంతో పర్యవేక్షించాల్సిన సంబంధిత .

శాఖ అధికారుల తీరుపై ప్రజల్లో పలు రకాలుగా చర్చలు జరిగాయి అదే కాక మండల కేంద్రంతో పాటు సూరారం, అంబటిపల్లి, బెంగళూరు,అన్నారం, గ్రామాలలో దళారులు తమ నివాసాల ముందు దర్జాగా కాంటాలు పెట్టి పత్తిని వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు రైతులనుకుంటున్నారు రైతులు దళారులను ఆశ్రయించకుండా నిబంధనలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ దళారులు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏ రకమైన పత్రాలతో మిల్లులకు విక్రయిస్తున్నారు అధికారుల సహకారం లేనిది ఇది సాధ్యమేనా అనే చర్చలు జరుగుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలనుకుంటున్నారు.

# కరీంనగర్ జిల్లా మేనేజర్ గా దురిశెట్టి మనోహర్

కోరుట్ల ,డిసెంబర్ 02
(వుదయం ప్రతినిధి)



తెలంగాణ రాష్ట్ర పునరుద్దరణీయ ఇంధన వనరుల సంస్థ (రెడ్కో) ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ గా రిటైర్డ్ ఏడీఈ దురిశెట్టి మనోహర్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ పదవిలో ఏడాది కాలం పాటు కొనసాగుతారు విద్యుత్ సంస్థలో మూడు దశాబ్దాలు సేవలందించిన అనుభవం వినియోగదారులు రైతులతో విస్తృత పరిచయాలు ఉండటం వల్ల హరిత ఇంధన ఉత్పత్తిలో పీఎం సూర్యఘర్ పీఎం కుసుమ్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు తదితర ప్రభుత్వ పథకాల అమలు సోలార్ రూఫ్ టాప్ ల ఏర్పాటు వ్యవసాయ భూముల్లో రైతుల ప్రైవేట్ సోలార్ ప్రాజెక్టుల స్థాపన ప్రభుత్వ భవనాలపై సోలార్ పలకల ఏర్పాటు వంటి నిర్దేశించిన లక్ష్యాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వేగవంతంగా సాధించడంలో మనోహర్ సఫలం అవుతారని భావిస్తున్నారు నియామకానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెడ్కో చైర్మన్ డాక్టర్ శరత్ ఎండీ అనిల్ తదితరులకు మనోహర్ కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ హరిత ఇంధన ఉత్పత్తికి సంబంధించి ప్రభుత్వ ప్రోత్సాహకాలు వారికి కలిగే లాభాల గురించి వినియోగదారుల్లో అవగాహన కల్పించి సమన్వయం చేస్తానని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తానని తెలిపారు



# గ్రామ పంచాయతీ ఎన్నికలు

కరీంనగర్‌లో సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు
నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో భద్రతా ఏర్పాట్లు

కరీంనగర్, డిసెంబర్ 2
(వుదయం ప్రతినిధి)

కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి, రెండవ విడత పోలింగ్ ప్రక్రియను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పోలీసు కమిషనర్ సీపీ. గౌష్ ఆలం పటిష్ట చర్యలు చేపట్టారు. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద, అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను సీపీ మంగళవారంనాడు స్వయంగా పర్యవేక్షించారు.రెండవ విడత నామినేషన్ కేంద్రాల వద్ద బందోబస్తురెండవ విడత ఎన్నికలు జరగనున్న ఐదు మండలాలు తిమ్మాపూర్, శంకరపట్నం, చిగురుమామిడి, గన్నేరువరం, మానకొండూరు లలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా ఈ కేంద్రాల్లోని భద్రతా ఏర్పాట్లను ఆయన పలుచోట్ల తనిఖీ చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలనఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సీపీ సందర్శించారు. తిమ్మాపూర్ మండలంలోని నుస్తుల్లాపూర్, నల్లగొండ, పర్లపల్లి, మొగిలిపాలెం గ్రామాల్లో; చిగురుమామిడి మండలంలోని రేకొండ, సుందరగిరి, బొమ్మనపల్లి గ్రామాల్లో; మరియు సైదాపూర్, సోమారం, శంకరపట్నం, తాడికల్ గ్రామాలతో పాటు పలుచోట్ల పోలింగ్ కేంద్రాలను సీపీ పరిశీలించారు.పోలింగ్ రోజు ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.బైండోవర్ చర్యలు, ప్రజల సహకారం ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున, శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. ఇందులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ విజ్ఞప్తి చేశారు.ఈ పర్యవేక్షణలో రూరల్ ఏసీపీ విజయకుమార్, హుజురాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్ తిమ్మాపూర్ వెంకట్ హుజురాబాద్ రూరల్ ఎస్సైలు శ్రీకాంత్ ఎల్.ఎం.డి, తిరుపతి సైదాపూర్, సాయికృష్ణ చిగురుమామిడి లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహా ధర్నా ఎవరికోసం? ఎందుకోసం?

మీ వైఫల్యాలను ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారా?
మీ నాటకాలను జర్నలిస్టులు గమనిస్తూనే ఉన్నారు.
డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్

కరీంనగర్ డిసెంబర్ 2(వుదయం ప్రతినిధి);




తమ అసమర్థతను, వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కొందరు జర్నలిస్టుల సమస్యలపై భారీ ధర్నా పేరుతో కొత్త నాటకాలకు తెర తీసారని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ ఆరోపించారు. వాస్తవానికి ఈ నాయకుల కారణంగానే రాష్ట్రంలోని మెజారిటీ జర్నలిస్టులు ప్రభుత్వానికి దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులకు ప్రభుత్వానికి మధ్య అగాథం పెంచిప్రస్తుతం దానిని తమ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. మంగళవారం కరీంనగర్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రెండేళ్లుగా జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు రాకపోవడానికి కారణాలు, కారకులు ఎవరని ప్రశ్నించారు. అక్రిడిటేషన్ విధివిధానాలు నిర్ధారించడానికి ప్రభుత్వం నియమించిన కమిటీ ఇంతకాలం ఏం చేసిందని? ప్రశ్నించారు.అక్రిడిటేషన్ విధివిధానాల రూపకల్పన పూర్తయిందా? సంబంధిత నివేదిక ప్రభుత్వానికి సమర్పించారా? సమర్పిస్తే ప్రభుత్వమే కాలయాపన చేస్తుందా?

వీటికి సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత రూపకల్పన కమిటీకి చైర్మన్గా ఉన్న వ్యక్తిపై ఉందన్నారు. తమ వైఫల్యాలను ప్రభుత్వంపై రుద్దేందుకు సంఘాల పేరుతో కొందరు ఆడుతున్న కపటనాటకాలను జర్నలిస్టు సమాజం గమనిస్తూనే ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో సమాచార శాఖ వైఫల్యం చెందిందని, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న వ్యక్తులు మాట్లాడడం, ప్రభుత్వ చలువతో అధికారంలోకి ఉండి అదే ప్రభుత్వం పై ధర్నాలకు ప్రోత్సహించడం కన్న విడ్డూరం మరొకటి ఉండబోదన్నారు.మీడియా అకాడమీ నిర్దిష్టమైన లక్ష్యాలతో ఏర్పడిందని, దానికి చైర్మన్ గా నియమించే వ్యక్తులకుఆ బాధ్యతలు కాకుండా సమాచార శాఖ నిర్వహించే బాధ్యతలు కూడా అప్పగించడం ప్రస్తుత దుస్థితికి కారణమని ఆయన అన్నారు.ఇకపై మీడియా అకాడమీకి నియమించే వ్యక్తులను కేవలం అకాడమీ పనులకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాహితం కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు తెలంగాణ జర్నలిస్టుల మద్దతు కూడ కట్టడంలో వైఫల్యం చెందిన కొందరు నాయకులు ఒకటి రెండు నెలల్లో ముగియబోతున్న తమ పదవులు కాపాడుకునేందుకు కొత్త వేషాలతో ముందుకు వస్తున్న విషయాన్ని రాష్ట్రంలోని జర్నలిస్టులు గమనించాలన్నారు.

అలాంటి వ్యక్తులు జర్నలిస్టు సంఘాల కంటే, డ్రామా కంపెనీలు నడుపుకుంటే బాగుంటుందని సూచించారు.ఈ సమావేశంలో డబ్ల్యూజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్ పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి

న్యూ స్పోర్ట్స్ పాలసీపై మంత్రుల హామీ

ధర్మపురి డిసెంబర్ 02(వుదయం విలేకరి):
హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఫెడరేషన్ కప్‌లో స్వర్ణ పతకం సాధించిన సందర్భంగా ధర్మపురి వాస్తవ్యురాలు పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి రంగు.విరించి స్వప్నిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ఇటీవల మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన నూతన క్రీడా విధానాన్ని,న్యూ స్పోర్ట్స్ పాలసీపై ప్రస్తావిస్తూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి చేస్తుందన్నారు.క్రీడాకారుల అవసరాలపై మరింత వివరణా త్మకంగా చర్చించేందుకు స్వప్నికను క్రీడాశాఖ మంత్రి వాకిటి.పవర్ లిఫ్టింగ్ క్రీడను, క్రీడాకారులను సమగ్రంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీహరి హామీ ఇచ్చారు.క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడమే స్పోర్ట్స్ పాలసీ లక్ష్యం అని,పవర్ లిఫ్టింగ్ కు కావలసిన సహకారం,సదుపా యాలు అందించేందుకు క్రీడాశాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందని, క్రీడాకారుల అభివృద్ధి మా బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.క్రీడాకారిణి స్వప్నిక, తమకు అందించిన అవకాశానికి, ప్రోత్సాహానికి స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.






# నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

అడిషనల్ కలెక్టర్
అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్,డిసెంబర్2
(వుద యం ప్రతినిధి);

గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులతో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, పోలింగ్ వరకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకూ తావివ్వకుండా, పారదర్శకంగా సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలకు అవసరమైన అన్ని మెటీరియల్స్ సిద్ధంగా ఉండాలన్నారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న ,రెండవ విడత పోలింగ్ డిసెంబర్ 14 న, మూడో విడత పోలింగ్ డిసెంబర్ 17న జరగనున్న దృష్ట్యా పిఓ ,ఏపిఓలకు, సూక్ష్మ పరిశీలకులకు మరోసారి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నోడల్ అధికారులు అవసరమైతే వారి కార్యాలయం నుండి లేదా ఇతర సిబ్బందిని సహాయకులుగా నియమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎన్నికల సిబ్బంది, జోనల్ అధికారుల నియామకం గురించి చర్చించారు.ఎక్కడా అలసత్వానికి తావివ్వవద్దని, ఎన్నికల పట్ల ఎవరైనానిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల నియమాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. నోడల్ అధికారులు మరోసారి ఎన్నికల నియమ, నిబంధనలను క్షుణ్ణంగా సరిచూసుకొని పొరపాట్లు దొర్లకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, పంచాయతీ ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.




# బిజినెస్



## ఎల్ఐసీకి ప్రభుత్వం ఎలాంటి ఆదేశాలు ఇవ్వదు



పెట్టుబడి నిర్ణయాలపై ప్రభుత్వ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)కి ఎలా పెట్టుబడి పెట్టాలనే దానిపై ఎటువంటి సలహా లేదా దిశానిర్దేశం ఇవ్వలేదని ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం స్పష్టం చేసింది.ఎల్ఐసీ తీసుకునే పెట్టుబడి నిర్ణయాలు స్వతంత్రంగా ఉంటాయని, కఠినమైన చర్యలు, రిస్క్ అంచనా, సరైన అనుమతుల ద్వారానే జరుగుతాయి. బీమా చట్టం–1938 నిబంధనలు, అలాగే ఐఆర్‌డీఏఐ, ఆర్‌బీఐ, సెబీ నిబంధనల ఆధారంగా ఎల్ఐసీ పెట్టుబడులు పెడుతుంది. ఈ విషయం గురించి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. మంత్రిత్వ శాఖ లేదా ఆర్థిక సేవల విభాగం, ఎల్ఐసీ లేదా ఇతర ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలకు అదానీ గ్రూప్ కంపెనీలలో పెట్టుబడి పెట్టడంపై ఎలాంటి ఆదేశాలు లేదా సలహాలు ఇవ్వలేదని స్పష్టం చేశారు. అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి ఎల్ఐసీకి ఆర్థిక మంత్రిత్వశాఖ ఆదేశాలిచ్చినట్టు అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్ట్ రెండు నెలల క్రితం కథనం వెలువరించిన సంగతి తెలిసిందే. దీన్ని ఎల్ఐసీ ఖండించింది. పెట్టుబడులు పూర్తిగా తమ సొంత నిర్ణయమని ప్రకటన జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే పార్లమెంట్‌లో అడిగిన ఓ ప్రశ్నకు నిర్మలా సీతారామన్ సమాధానమిచ్చారు. ఎల్ఐసీ పెట్టుబడులకు సంబంధించి సొంతంగానే నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. ఎల్ఐసీ పెట్టుబడులు ఎన్ఎస్ఈ, బీఎస్ఈల లోని టాప్ 500 కంపెనీలలో పెట్టుబడి పెడుతుందని ఆర్థిక మంత్రి చెప్పారు. ప్రస్తుతం ఎల్ఐసీ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం పెద్ద కంపెనీలలో ఉన్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నాటికి నిఫ్టీ 50 కంపెనీలలో ఎల్ఐసీ పెట్టుబడుల విలువ రూ. 4.31 లక్షల కోట్లు, ఇది మొత్తం ఈక్విటీ పెట్టుబడిలో 45.85 శాతానికి సమానమని వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ డెట్ సెక్యూరిటీలలోని పెట్టుబడులను కలుపుకుంటే ఇది రూ. 9.4 లక్షల కోట్లు ఉంటాయని నిర్మలా సీతారామన్ చెప్పారు.

## పారిశ్రామికోత్పత్తి మందగమనం



దేశ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) మందగించింది. ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ పడిపోవడంతో అంతిమంగా పారిశ్రామిక ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ముఖ్యంగా విద్యుత్, మైనింగ్, తయారీ రంగాలు అత్యంత పేలవమైన డిమాండ్‌ను చవి చూశాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది అక్టోబర్‌లో పారిశ్రామికోత్పత్తి సూచీ 0.4 శాతానికి మందగించింది. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్ఎస్ఓ) సోమవారం విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. ఐఐపీ 0.4 శాతానికి పరిమితమై ఏడాది కనిష్ట స్థాయిని చవి చూసింది. 2024 అక్టోబర్‌లో 3.7 శాతం వృద్ధిని కనబర్చింది. ఈ ఏడాది సెప్టెంబర్ ఐఐపీ గణాంకాలను 4 శాతం నుంచి 4.6 శాతానికి సవరించింది. ఐఐపీలో ప్రధానమైన తయారీ రంగం 2025 అక్టోబర్‌లో 1.8 శాతం పెరుగుదలతో సరిపెట్టుకుంది. గతేడాది ఇదే నెలలో తయారీ రంగం 4.4 శాతం వృద్ధిని సాధించింది. ఇదే నెలలో మైనింగ్ ఉత్పత్తి మైనస్ 0.9 శాతంగా ఉండగా.. గడిచిన అక్టోబర్‌లో రెట్టింపై మైనస్ 1.8 శాతానికి క్షీణించింది. విద్యుత్ ఉత్పత్తి 2024 అక్టోబర్‌లో మైనస్ 2 శాతంగా ఉండగా.. 205 అక్టోబర్‌లో మరింత పతనమై మైనస్ 6.9 శాతానికి కుంచించుకుపోయింది. క్యాపిటల్ గూడ్స్ విభాగం 2.4 శాతానికి తగ్గగా.. ఏడాది క్రితం 2.9 శాతం పెరుగుదల ఉంది.

### నవంబరులో వాహన విక్రయాల రికార్డు

పండగ సీజన్ తరవాతా కొనుగోలుదార్ల నుంచి గిరాకీ బాగుండటంతో, గత నెలలో వాహన టోకు విక్రయాలు పెరిగాయి. దిగ్గజ సంస్థలు మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా 2024 నవంబరుతో పోలిస్తే, గత నెలలో బలమైన గణాంకాలను నమోదు చేశాయి. మారుతీ సుజుకీ ఇండియా 40 ఏళ్లలోనే అత్యధికంగా నవంబరులో 2,29,021 వాహనాలను విక్రయించింది. ఇందులో దేశీయ డీలర్లకు 1,70,971 వాహనాలను సరఫరా చేసింది. 2024 నవంబరులో సరఫరా చేసిన 1,41,312 వాహనాలతో పోలిస్తే ఇవి 21% అధికం. ఎగుమతులు 28,633 నుంచి 46,057కు పెరిగాయి. తేలికపాటి వాణిజ్య వాహనం సూపర్ క్యారీ వాహనాలు 3622 అమ్ముడయ్యాయి. చిన్న కార్లు, స్పోర్ట్స్ వినియోగ వాహనాల (ఎస్‌యూవీ)తో పాటు అన్ని విభాగాల్లో సంస్థ వృద్ధి కనబరిచింది. పెండింగ్‌లోనే 1.50 లక్షల కార్లు: నవంబరులో రిటెయిల్ వృద్ధి 31 శాతమని మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి (మార్కెటింగ్, విక్రయాలు) పార్థో బెనర్జీ వెల్లడించారు. చిన్న కార్లలో ఎస్‌ప్రెసో, ఆల్టో, కె10, సెలెరియో, వ్యాగన్‌ఆర్ విక్రయాల్లో 37% వృద్ధి నమోదైందని తెలిపారు. తమ మొత్తం వాహన విక్రయాల్లో ఎస్‌యూవీల వాటా 30 శాతమని పేర్కొన్నారు. ప్రస్తుతం 8 మోడళ్ల నిల్వలు లేవని, బుకింగ్‌లు సుమారు 1.5 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. కార్లకు గిరాకీ బలంగా ఉంటుందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ 5–6% వృద్ధి నమోదు చేస్తుందని అభిప్రాయపడ్డారు.



## కనిష్ట స్థాయికి రూపాయి విలువ



మన దేశ కరెన్సీ రూపాయి విలువ ఆల్‌టైమ్ కనిష్టానికి చేరింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ప్రతికూల ధోరణి, విదేశీ నిధుల ఉపసంహరణ కారణంగా సోమవారం అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 34 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ట స్థాయి రూ. 89.79కి చేరుకుంది. డాలర్ బలంగా ఉండటం, అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల భారత కరెన్సీని దెబ్బతీశాయని ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. మరోవైపు, దిగుమతిదారుల నుంచి డాలర్ డిమాండ్ కూడా మన కరెన్సీపై ఒత్తిడి పెంచింది. ఈ వారం ఇంటర్‌బ్యాంక్ విదేశీ ద్రవ్య మార్కెట్లో రూపాయి రూ. 89.45 వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత మరింత బలహీనపడి రూ. 89.79కి పడిపోయింది. ఎఫ్‌పీఐలు మన మార్కెట్ల నుంచి నిధులను వెనక్కి తీసుకోవడం, అధిక వాల్యూయేషన్, చమురు బంగారం కొనుగోళ్ల కారణంగా రూపాయి ఒత్తిడిలోకి చేరిందని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వైజర్ ఎల్ఎల్‌పీ హెడ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలి అన్నారు. అమెరికాతో వాణిజ్య చర్చల ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని, ఏడాది చివరి నాటికి పరిష్కారం లభిస్తుందనే అంచనాలున్నాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ఉదయం సానుకూలంగానే ట్రేడింగ్ మొదలైనప్పటికీ కొద్దిసేపటి తర్వాత నష్టాల్లోకి జారాయి. ఇందుకు ప్రధానంగా ఆర్‌బీఐ రేటు తగ్గింపుపై అంచనాలు తగ్గడం, బలమైన జీడీపీ వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణ పరిస్థితుల మధ్య సెంట్రల్ బ్యాంకు రేట్లను స్థిరంగా ఉంచవచ్చనే ఊహాగానాలు పెరిగాయి. దీనికి తోడు రూపాయి జీవితకాల కనిష్టానికి చేరడం, అమెరికాతో వాణిజ్యంపై ఆందోళనలు మార్కెట్ల బలహీనతకు కారణమయ్యాయి. దీంతో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 64.77 పాయింట్లు పడిపోయి 85,641 వద్ద, నిఫ్టీ 27.20 పాయింట్లు తగ్గి 26,175 వద్ద ముగిశాయి. సెన్సెక్స్ ఇండెక్స్‌లో టీఎంపీవీ, మారుతీ సుజుకి, బీఈఎల్, కోటక్ బ్యాంక్, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాలను దక్కించుకున్నాయి.

## ప్రస్తుతం ప్రభుత్వం ముందు బ్యాంకుల విలీన ప్రతిపాదన లేదు



ప్రభుత్వ బ్యాంకుల విలీన ప్రక్రియకు సంబంధించి ప్రస్తుతానికి ప్రభుత్వం ముందు ఎటువంటి ప్రతిపాదన లేదని సోమవారం ఆర్థిక శాఖ పార్లమెంటుకు సమాచారం అందించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానంగా చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 2020లో ప్రభుత్వ రంగ బ్యాంకులను 27 నుంచి 12కి తగ్గించింది. ఆ తర్వాత మళ్లీ ఇటీవల మరోసారి చిన్న పీఎస్‌బీలను పెద్ద బ్యాంకుల్లో చేయవచ్చనే కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే బ్యాంకు డిపాజిటర్లతో పాటు ఉద్యోగులు, వాటాదారులలో నెలకొన్న సందేహాలను తొలగిస్తూ ఆర్థిక శాఖ స్పష్టత ఇచ్చింది. మరొక ప్రశ్నకు సమాధానమిచ్చిన పంకజ్ చౌదరి.. ఐసీఈఏ ఆమోదం ప్రకారం ఐడీబీఐ బ్యాంక్‌లో పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతుందని తెలిపారు. ఐడీబీఐ బ్యాంకులో పెట్టుబడుల ఉపసంహరణతో పాటు నిర్వహణ నియంత్రణ అధికారాన్ని కూడా బదిలీ చేసేందుకు 2021లోనే ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ(సీసీఈఏ) ఆమోదం తెలిపింది. ఐడీబీఐ బ్యాంకులో ఎల్ఐసీ, ప్రభుత్వానికి కలిపి 94.72 శాతం వాటా ఉంది. ఇందులో 60.72 శాతం వాటాను విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, ఈ ఏడాది మార్చి నాటికి ఐడీబీఐ బ్యాంకు దాదాపు రూ. 4.11 లక్షల కోట్ల బకాయిలు ఉండగా, అంతే మొత్తంలో ఆస్తులు కూడా ఉన్నాయని పంకజ్ చౌదరీ పేర్కొన్నారు.

## ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ బ్రాండ్ అంబాసిడర్లుగా రణ్‌బీర్, రష్మిక




ఇటీవల యూనివర్సల్ బ్యాంకుగా భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) నుంచి ప్రాథమిక ఆమోదం పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. సినీ నటులు రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నలను బ్యాంకు బ్రాండ్ అంబాషిడర్లుగా నియమించినట్టు సోమవారం ప్రకటనలో తెలిపింది. పట్టణ, మెట్రో సహా దేశవ్యాప్తంగా మార్కెట్లలో మరింత చొచ్చుకుపోయి, ప్రాధాన్యత కలిగిన జాతీయ బ్యాంకింగ్ బ్రాండ్‌ను నిర్మించాలనే ప్రయత్నంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకుంది. సేవింగ్స్ అకౌంట్లు, కరెంట్ ఖాతాలలో మరింత ప్రాధాన్యతను పెంచడంపై దృష్టి సారించేందుకు ఈ సహకారం బలపరుస్తుందని బ్యాంకు తెలిపింది. యూనివర్సల్ బ్యాంకుగా ఎదిగేందుకు మేము సిద్ధమవుతున్నాం. బ్యాంకు అందించే ఆఫర్‌లను కస్టమర్లకు మరింత చేరువ చేయడానికి ఈ సమయం ఎంతో కీలకం. ఇందుకు రణ్‌బీర్, రష్మిక దేశంలోని వివిధ ప్రాంతాలతో, అనేక మార్గాల్లో లోతుగా కనెక్ట్ అవుతారని ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండీ, సీఈఓ సంజయ్ అగర్వాల్ అన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా బ్రాండ్ విలువను పెంచడం, కీలక మార్కెట్లలో విస్తరణకు వీలవుతుందని, బ్యాంకు తదుపరి దశ వృద్ధికి ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.

## వివాదంలో హర్షిత్ రాణా..



ఇండియా–సౌతాఫ్రికా వన్డే మ్యాచ్‌లో హర్షిత్ రాణా, విరాట్ కోహ్లీ వివాదాస్పద ప్రవర్తనకు సంబంధించిన సంఘటన సోషల్ మీడియాలో చర్చకు కారణమైంది. తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేక ప్రత్యర్థి ఆటగాడిపై నోరు పారేసుకున్నారు. సౌతాఫ్రికాతో రాంచీ వేదికగా ఆదివారం జరిగిన తొలి వన్డేలో ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఔటైన తర్వాత హర్షిత్ రాణా, విరాట్ కోహ్లీ చేసుకున్న సంబరాలు వివాదాస్పదమయ్యాయి.ముఖ్యంగా హర్షిత్ రాణా ప్రత్యర్థి ఆటగాడి పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ సెండాఫ్ ఇవ్వగా.. అతనికి కోహ్లీ వత్తాసు పలికాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లోనే హర్షిత్ రాణా అద్భుతమైన బౌలింగ్‌తో రెండు వికెట్లు తీసాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ దూకుడుగా ఆడాడు. తనదైన బ్యాటింగ్‌తో సిక్సర్లు బాదాడు. ముఖ్యంగా హర్షిత్ రాణా బౌలింగ్‌లో అతను కొట్టిన నోలుక్ సిక్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా మారింది. దాంతో అసహనానికి గురైన హర్షిత్ రాణా.. అతనికి కట్టుదిట్టంగా బౌలింగ్ చేశాడు. తాను వేసిన 22వ ఓవర్‌లో వరుసగా మూడు బంతులు డాట్ చేసాడు. ఒత్తిడికి గురైన డెవాల్డ్ బ్రెవిస్(37) నాలుగో బంతికి చెత్త షాట్‌తో రుతురాజ్ గైక్వాడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దాంతో హర్షిత్ రాణా ఎగిరి గంతేసాడు. పెవిలియన్ వైపు నడుస్తున్న డెవాల్డ్ బ్రెవిస్‌పై నోరు పారేసుకున్నాడు. క్రీజు నుంచి వెళ్లాలని సైగలు చేస్తూ సెండాఫ్ ఇచ్చాడు. కోహ్లీ కూడా అతనికి వత్తాసు పలుకుతూ అతిగా సంబరాలు చేసుకున్నాడు. ఐసీసీ రూల్స్ ప్రకారం బ్యాటర్ ఔటైన తర్వాత అతిగా ప్రవర్తించడం నేరం. ఇప్పటికే ఐపీఎల్‌లో ఫ్లయింగ్ కిస్ సెలెబ్రేషన్స్‌తో హర్షిత్ రాణా ఓ మ్యాచ్‌లో నిషేధాన్ని ఎదుర్కొన్నాడు. అతని మ్యాచ్ ఫీజులో కోత విధించడం లేదా డీమెరిట్ పాయింట్స్ కేటాయించడం, మందలించడం వంటి చర్యలు తీసుకోవచ్చు. విరాట్ కోహ్లీని కూడా మ్యాచ్ రిఫరీ హెచ్చరించే అవకాశాలు ఉన్నాయి.

## కోహ్లీ కెప్టెన్‌గా ఉన్న సమయంలోనే తన కెరీర్ ప్రారంభమైందని వెల్లడి



దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడిన ఇన్నింగ్స్ చూస్తే దాదాపు ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలు వెనక్కి వెళ్ళినట్లు అనిపించిందని టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పేర్కొన్నాడు. 2016–2019 మధ్యకాలంలో మాజీ కెప్టెన్ కోహ్లీ ఎలా బ్యాటింగ్ చేశాడో, ఈ ఇన్నింగ్స్‌లోనూ అదే విధంగా ఆడాడని కుల్దీప్ ప్రశంసించాడు.రాంచీలోని జేఎస్‌సీఏ ఇంటర్నేషనల్ స్టేడియం కాంప్లెక్స్‌లో దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లలో భాగంగా మొదటి వన్డే జరిగింది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 135 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు.కోహ్లీ ఇన్నింగ్స్‌పై కుల్దీప్ యాదవ్ స్పందిస్తూ, కోహ్లీ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఆడాడని కొనియాడాడు. కోహ్లీ కెప్టెన్‌గా ఉన్న సమయంలోనే తన క్రికెట్ కెరీర్ ప్రారంభమైందని గుర్తు చేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి వన్డేలో అతని ఆట చూశాక తాను దాదాపు ఒక దశాబ్దం వెనక్కి వెళ్ళినట్లు అనిపించిందని అన్నాడు.2016, 2017, 2018, 2019 సంవత్సరాలలో కోహ్లీ బ్యాటింగ్ చేసిన విధానం కూడా ఇలాగే ఉండేదని కుల్దీప్ గుర్తు చేసుకున్నాడు. కీలక సమయంలో కోహ్లీ ఎంతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడని పేర్కొన్నాడు. సందర్భం వచ్చినప్పుడల్లా కోహ్లీ తన సహచరులకు సూచనలు చేస్తుంటాడని తెలిపాడు. కోహ్లీ చాలా మంచి వ్యక్తి అని, అతని నుండి ఎంతో నేర్చుకోవచ్చని కుల్దీప్ యాదవ్ అన్నాడు.

## టెన్నిస్ ప్లేయర్ కన్నుమూత



ప్రపంచ టెన్నిస్ రంగంలో చిరస్థాయిగా నిలిచిన ఇటలీ దిగ్గజ ఆటగాడు నికోలా పియట్రాంగెలీ (92) మంగళవారం కన్నుమూశారు. ఆయన మరణాన్ని ఇటలీ టెన్నిస్ ఫెడరేషన్ అధికారికంగా ప్రకటించింది. పియట్రాంగెలీ తన ప్రతిభతో టెన్నిస్ ప్రపంచంలో అజరామరమైన గుర్తింపు తెచ్చుకున్నారు.1933లో జన్మించిన నికోలా, స్వదేశం ఇటలీకి మాత్రమే కాకుండా యూరోపియన్ టెన్నిస్ చరిత్రకూ ప్రత్యేకమైన ముద్ర వేశారు. రష్యాకు చెందిన తల్లి, ఇటలీ తండ్రి దంపతులకు జన్మించిన ఆయన చిన్న వయస్సులోనే టెన్నిస్ నేర్చుకున్నారు. ఫ్రెంచ్ ఓపెన్‌ను రెండుసార్లు (1959, 1960) గెలుచుకున్న ఈ లెజెండ్, టెన్నిస్ ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. తన కెరీర్‌లో 44 సింగిల్స్ టైటిళ్లను సొంతం చేసుకున్న పియట్రాంగెలీ, డేవిస్ కప్‌లో కూడా ఇటలీకి అనేక విజయాలు అందించారు. ఆయన నాయకత్వంలో ఇటలీ జట్టు పలు సార్లు ఫైనల్స్ చేరింది. ప్రపంచ టెన్నిస్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకున్న మొదటి ఇటలీ ఆటగాడు కావడం ఆయనకు ప్రత్యేక గౌరవం. పియట్రాంగెలీ మరణం ఇటలీ క్రీడాభిమానులకే కాకుండా ప్రపంచ టెన్నిస్ సమాజానికి అపూర్వ నష్టం. ఆయన పేరు టెన్నిస్ చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది.

## ఐపీఎల్-2026కి మరో భారీ షాక్..

### గ్లెన్ మ్యాక్స్‌వెల్ మినీ వేలంలో దూరం!

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు క్రికెట్ అభిమానులకు వరుస దెబ్బలు తగిలాయి. తాజాగా, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ రాబోవు మినీ వేలం కోసం రిజిస్టర్ చేసుకోలేదని సమాచారం అందుతోంది. దీంతో ఆయన వచ్చే సీజన్‌లో



ఐపీఎల్ ఆడే అవకాశం దాదాపు కనుమరుగైనట్లు కనిపిస్తోంది. ఈ విషయం లీగ్‌లో హై–వోల్టేజ్ ప్లేయర్ల లిస్ట్‌ను మరింత కుదించేసింది.గత రెండు సీజన్లుగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఆడిన మ్యాక్స్‌వెల్‌ను జట్టు రిటైన్ చేసుకోలేదు. పంజాబ్ కింగ్స్ కూడా ఆయనను వదులుకుంది. ఇప్పుడు మినీ వేలం నుంచి తప్పుకోవడంతో మ్యాక్సీ ఐపీఎల్ కెరీర్‌పై పెద్ద ప్రశ్నార్థకం ఏర్పడింది. గత కొన్నేళ్లుగా వరుస గాయాలు, ఫామ్ డౌన్‌తో ఇప్పటికే ఆయన ఆట తీరు విమర్శలు ఎదుర్కొంటోంది.

## టీమిండియాకు రిలీఫ్..

### ఆ భయంకరమైన ప్లేయర్లు వచ్చేస్తున్నారు!

భారత జట్టుకు బిగ్ రిలీఫ్ దక్కింది. గాయాల కారణంగా భారత జట్టుకు దూరమైన వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, డేంజర్ ప్లేయర్ హార్దిక్ పాండ్యా ఇద్దరు రీ–ఎంట్రీ ఇవ్వబోతున్నారట.ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లు గాయాల నుంచి కోలుకున్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగే టి20 సిరీస్ లో హార్దిక్ పాండ్యా ఆడేందుకు బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అటు శుభ్‌మన్ గిల్ కు కూడా ఇవాళ లేదా రేపు అనుమతి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే దక్షి



ణాఫ్రికాతో జరిగే టి20 సిరీస్ లో వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, డేంజర్ ప్లేయర్ హార్దిక్ పాండ్యా ఇద్దరు స్టార్ ఆటగాళ్లు చోటు దక్కించుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ఇద్దరు తుది జట్టులోకి వస్తే, భారత జట్టుకు అడ్వాంటేజ్ ఉంటుంది. ఓపెనర్ సమస్యతో పాటు ఆల్ రౌండర్ సమస్య కూడా తొలగిపోనుంది. కాగా ఆసియా కప్ సందర్భంగా హార్దిక్ పాండ్యా గాయం బారిన పడ్డాడు. అటు శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో బాధపడుతున్నాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ గాయంపై ఇంకా క్లారిటీ రాలేదు. అతనికి మరికొన్ని రోజుల పాటు రెస్ట్ ఇవ్వబోతున్నారట. ఇది ఇలా ఉండగా భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మొత్తం ఐదు టీ 20లు జరగనున్నాయి. డిసెంబర్ 9వ తేదీన మొదటి టి20 కటక్ వేదికగా జరగనుంది.

# చక్కని ఆరోగ్యం

## శీతాకాలంలో ఈ పండ్లు తినడం విషంతో సమానం



శీతాకాలంలో శరీర జీర్ణవ్యవస్థ మందగిస్తుంది. అందువల్ల కొన్ని పండ్లు తినడం ఆరోగ్యానికి హానికరం. వీటిని తినడం వల్ల అనారోగ్యానికి గురవుతారు. జలుబు, దగ్గు వచ్చే అవకాశం ఉంది. అవి జీర్ణవ్యవస్థను సైతం ప్రభావితం చేస్తాయి. అందువల్ల శీతాకాలంలో కొన్ని పండ్లు తినడం మానేయాలి. పుచ్చకాయ, కీర దోస, మస్క్ మిలాన్ వంటి పండ్లు శరీరాన్ని చల్లబరుస్తాయి. జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉన్నప్పుడు శీతాకాలంలో ఈ పండ్లు జీర్ణం కావడం కష్టం. ఇది శ్లేష్మం పెంచుతుంది. ఇది జలుబు, గొంతు నొప్పి పెంచుతుంది. దీనిలోని అధిక నీటి శాతం చల్లని వాతావరణంలో శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది.పైనాపిల్ సున్నితమైన పండు. శీతాకాలంలో ఈ పండును ఎక్కువగా తినడం వల్ల గొంతు నొప్పి, నోటి పుండ్లు, అలెర్జీలు వంటి సమస్యలు వస్తాయి. శీతాకాలంలో దీన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అరటిపండ్లు చలి కాలంలో శ్లేష్మాన్ని పెంచుతాయి. చాలా మందికి ఉదయం అరటిపండ్లు తిన్న తర్వాత శరీరం బరువుగా అనిపిస్తుంది. అందుకే శీతాకాలంలో వాటి తీసుకోవడం పరిమితం చేయడం మంచిది. ద్రాక్ష శరీరాన్ని చల్లబరుస్తుంది. తరచుగా దగ్గు, జలుబుకు కారణమవుతుంది. వాటిలో చక్కెర అధికంగా ఉంటుంది కాబట్టి, శీతాకాలంలో వీటిని అధికంగా తీసుకోవడం హానికరం. శీతాకాలంలో ఏ పండ్లు తినాలంటే.. ఆపిల్, నారింజ, జామ, దానిమ్మ, కివి వంటి పండ్లు శీతాకాలంలో తినాలి. ఈ పండ్లు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. శరీరానికి వెచ్చదనం, శక్తిని అందిస్తాయి.

## ఇంత అందమైన పండు.. లాభాలు తెలిస్తే షాక్ అవుతారు..

శీతాకాలంలో ఎన్నో రకాల పండ్లు మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. చాలా మంది పండ్లను ఇష్టంగా తింటారు. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. ఇది నక్షత్ర ఆకారంలో ఉండి, పసుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఈ పండు రుచిలో అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యపరంగా కూడా అంతే ప్రయోజనకరం. స్టార్ ఫ్రూట్ రుచిలో తియ్యగా ఉండి క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకుంటే ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహార శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గిపోతుంది. స్టార్ ఫ్రూట్‌లోని విటమిన్ బి6 శరీరమెటబాలిజంనుపెంచుతుంది. అందువల్ల క్యాలరీలు వేగంగా ఖర్చయ్యి కొవ్వు తగ్గిపోతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో సీజనల్ వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది.ఇంకా,ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, చర్మం పగలకుండా ఉంటుంది. 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో సుమారు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,అసిడిటీ నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. నాడీ మండల వ్యవస్థ కూడా మెరుగు పడుతుంది, నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తితో పాటుగా పాటు కళ్ళను కూడా సంరక్షిస్తుంది. కంటి చూపు మెరుగు పడటానికి సహాయం చేస్తుంది. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కళ్లలో శుక్లాలు రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.



## ఉదయం బ్రేక్ ఫాస్ట్ మానేస్తే..?

ఆరోగ్యకరమైన జీవితానికి ఉదయం తీసుకునే అల్పాహారం అత్యంత ముఖ్యమైనది. మీ ఆరోగ్యం ఉదయం పూట అల్పాహారంగా ఏమి తింటారనేదానిపై ఆధారపడి ఉంటుంది. చాలా మంది ఉదయం తొందరలో బ్రేక్ ఫాస్ట్ తీసుకోకుండానే హడావిడిగా వెళ్లిపోతుంటారు. ఆరోగ్యకరమైన జీవితానికి ఉదయం తీసుకునే అల్పాహారం అత్యంత ముఖ్యమైనది. మీ ఆరోగ్యం ఉదయం పూట అల్పాహారంగా ఏమి తింటారనేదానిపై ఆధారపడి ఉంటుంది. చాలా మంది ఉదయం తొందరలో బ్రేక్ ఫాస్ట్ తీసుకోకుండానే హడావిడిగా వెళ్లిపోతుంటారు. ఈ అలవాటు ఆరోగ్యానికి ప్రమాదకరం. ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్



దాటవేసే అలవాటు క్రమంగా జీవక్రియ సింప్రోమ్‌కు దారితీస్తుంది. దీంతో బొడ్డు కొవ్వు, అధిక రక్తపోటు, అధిక చక్కెర, చెడు కొలెస్ట్రాల్ ఒకేసారి పెరుగుతాయి. నిజానికి, ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. కాబట్టి ఉదయం అల్పాహారం తీసుకోకుండా ఇంటి నుంచి బయటకు వెళ్లకండి. ఏది ఏమైనా అల్పాహారం తీసుకోవడం అవసరం. కొంతమందికి బ్రేక్ ఫాస్ట్ తీసుకోకుండా ఇంటి నుండి బయటకు వెళ్లిపోతారు. ఆ తర్వాత బయట రోడ్డు పక్కన దొరికే ఏదైనా చిరుతిళ్లు తినడం అలవాటు. అయితే, ప్రతిరోజూ ఇలా బయట తినడం ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రేక్ ఫాస్ట్‌గా ఉదయం తీసుకునే ఆహారం రోజు మొత్తం మీ శక్తిని నిర్ణయిస్తుంది. అందుకే ఉదయం పూట ఆరోగ్య కరమైన ఆహారాలు మీ బ్రేక్ ఫాస్ట్‌లో ఉండేలా చూసుకోవాలి. ఎందుకంటే ఇది మీకు రోజంతా ఉత్సాహంగా ఉండటానికి సహాయపడుతుంది. అలాగే ఉదయం అల్పాహారంలో జ్యూస్ కూడా తీసుకోవచ్చు.

## చలికి చర్మం పగులుతోందా.. స్కిన్‌ను మృదువుగా చేసుకునే టిప్స్

చలికాలం వచ్చిందంటే చాలు.. చేతులు, కాళ్లు, ముఖం, పెదవులు – ఎక్కడ చూసినా పగుళ్లు, ఒళ్లు బొబ్బ, దురద! మార్కెట్లో లభించే మాశ్చరైజర్లు, క్రీమ్‌లు రాస్తే ఒక్క రోజు మాత్రమే రిలీఫ్, మళ్లీ తిరిగి అదే సమస్య రిపీట్? అవుతుంది. చలికాలం వచ్చిందంటే చాలు.. చేతులు, కాళ్లు, ముఖం, పెదవులు –ఎక్కడ చూసినా పగుళ్లు, ఒళ్లు బొబ్బ, దురద! మార్కెట్లో లభించే మాశ్చరైజర్లు, క్రీమ్‌లు రాస్తే ఒక్క రోజు మాత్రమే రిలీఫ్, మళ్లీ తిరిగి అదే సమస్య రిపీట్? అవుతుంది. చలికాలంలో ఉష్ణోగ్రత తగ్గడం, తేమ తగ్గిపోవడం వల్ల చర్మం పొడిబారి, పగుల్లు పడుతూ ఎర్రగా, దురదగా మారిపోతుంది. ముఖ్యంగా చేతులు, పాదాలు, పెదాలు, మోకాళ్లు దీనివల్ల ఎక్కువగా ప్రభావితం అవుతాయి. చిన్న పగుళ్లతో మొదలై లోతైన గాట్లు, రక్తం కారడం వరకూ వెళ్తే అసౌకర్యం, ఇన్ఫెక్షన్ భయం కూడా పొంచి ఉంటుంది. అయితే ఇది అనారోగ్యం కాదు, సరైన సంరక్షణతో ఈ సమస్యను పూర్తిగా తగ్గించవచ్చు. ఒక 5 చుక్కల నిమ్మరసం కలిపి పగుల్ల మీద రాసి 15 నిమిషాలు ఉంచి గోరువెచ్చని నీళ్లతో కడగాలి. ఇలా వారానికి రెండు మూడు సార్లు చేయడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. గ్లిజరిన్, రోజ్ వాటర్?ను సమంగా కలిపి చేతులు, ముఖం, పెదాలకు రోజూ రెండు సార్లు రాయాలి. ఇది అద్భుతమైన మాయిశ్చరైజర్?లా పనిచేసి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. 2 టీస్పూన్ల పాలు కలిపి పేస్ట్ చేసి పగుళ్ల మీద రాసి 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల దురద, పొడిబారడం తగ్గుతాయి.రాత్రి పడుకునే ముందు మాయిశ్చరైజర్ రాసిన తర్వాత కాటన్ సాక్స్, గ్లౌజెస్ వేసుకుంటే చర్మం మెత్తబడుతుంది. చలికాలంలోనూ నీళ్లు ఎక్కువగా తాగాలి. గోరువెచ్చని నీళ్లతోనే స్నానం చేయాలి. ఎక్కువ వేడినీళ్లతో స్నానం చేస్తే చర్మం మరింత పొడిబారుతుంది. మరెందుకు ఆలస్యం.. ఇప్పుడే ట్రై చేసి చూడండి!

టీస్పూన్ చొప్పున ఆలివ్ ఆయిల్?, తేనె, అలోవెరా జెల్?ని ఒక గిన్నెలో తీసుకుని బాగా కలిపి రాత్రి ముఖం, చేతులు, కాళ్లపై రాసి బాగా మర్దన చేయాలి. ఉదయాన్నే స్నానం చేస్తే చర్మం మృదువుగా మెరుస్తుంది.రెండు టేబుల్ స్పూన్ల షియా బట్టర్‌ను డబుల్ బాయిలర్ పద్ధతిలో కరిగించి, ఒక టేబుల్? స్పూన్? కొబ్బరి నూనె, రెండు విటమిన్? జు టాబెట్లు వేసి బాగా కలిపి చల్లార్చాలి. ఒక గాజు సీసాలో స్టోర్ చేసి రోజూ రెండుసార్లు ముఖానికి, కాళ్లు, చేతులకు రాస్తే ఒక్క వారంలోనే పగుళ్లు పూర్తిగా మాయమవుతాయి. కొబ్బరి నూనె పగిలిన చర్మానికి చక్కని ఔషధంలా పనిచేస్తుంది. 2 టీస్పూన్ల కొబ్బరి నూనె, 1 టీస్పూన్ చక్కెర కలిపి రోజూ రాత్రి చేతులు, పాదాలకు జెంటిల్‌గా రుద్ది 5 నిమిషాలు మసాజ్ చేసి కడిగేయాలి. ఇలా చేయడం వల్ల మృతకణాలు తొలగిపోయి మెత్తదనం వస్తుంది. 2 టీస్పూన్ల తేనె, ఓట్‌మీల్ పౌడర్,



## స్థూలకాయంపై డబ్ల్యుహెచ్ఓ మార్గదర్శకాలు

ప్రపంచవ్యాప్తంగా ఏటా లక్షలాది మరణాలకు కారణమవుతున్న స్థూలకాయం సమస్యపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఊబకాయం చికిత్సలో వాడుతున్న గ్లూకాగాన్–లైక్ పెప్టైడ్–1 రకం మందులు సమర్థవంతమైనవే అయినప్పటికీ, కేవలం వాటితోనే ఈ ప్రపంచ ఆరోగ్య సంక్షోభాన్ని పరిష్కరించలేమని సోమవారం విడుదల చేసిన నివేదికలో స్పష్టం చేసింది.మందులతో పాటు జీవనశైలి మార్పులు కూడా అంతే ముఖ్యమని తేల్చిచెప్పింది.ప్రపంచవ్యాప్తంగా వంద కోట్లకు పైగా ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. పెద్దవారిలో బాడీ మాస్ ఇండెక్స్ 30 లేదా అంతకంటే ఎక్కువగా ఉండటాన్ని స్థూలకాయంగా పరిగణిస్తారు. దీని చికిత్స కోసం లిరాగ్లుటైడ్, సెమాగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి జీఎల్‌పీ–1 మందుల వాడకానికి డబ్ల్యూహెచ్ఓ షరతులతో కూడిన సిఫార్సులు చేసింది. ఈ మందులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు బరువు తగ్గడానికి, గుండె, కిడ్నీ సమస్యల ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడతాయి.అయితే, ఈ మందులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ విపరీతంగా పెరగడంతో నకిలీ, నాణ్యతలేని ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయని డబ్ల్యూహెచ్ఓ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో రోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గదర్శకాలను విడుదల చేసింది.స్థూలకాయం ఒక దీర్ఘకాలిక వ్యాధి. దీనికి సమగ్రమైన చికిత్స అవసరం. కేవలం మందులతోనే ఈ సమస్యను అధిగమించలేం. అయితే, లక్షలాది మందికి చికిత్సలో జీఎల్పీ–1 మందులు ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయి అని డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ తెలిపారు.ఈ మందులు వాడే వ్యక్తులు తప్పనిసరిగా ఆరోగ్యకరమైన ఆహార నియమాలు, క్రమం తప్పని వ్యాయామం వంటి జీవనశైలి మార్పులను అనుసరించాలని, ఆరోగ్య నిపుణుల పర్యవేక్షణలో ఉండాలని గైడ్‌లైన్స్‌లో స్పష్టం చేశారు. స్థూలకాయం వల్ల గుండె జబ్బులు, టైప్–2 డయాబెటిస్, కొన్ని రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. ఈ సమస్యకు పరిష్కార మార్గాలు కనుగొనకపోతే 2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఏటా 3 ట్రిలియన్ డాలర్ల భారం పడుతుందని అంచనా వేసింది.



## రోజూ బ్రెడ్ ఆమ్లెట్ తింటే..

దేశంలో చాలా మందికి బ్రెడ్ ఆమ్లెట్ అంటే ఇష్టంగా తింటారు. ఇది త్వరగా సులభంగా చేసుకోవచ్చు. అంతేకాకుండా మంచి రుచితో కూడిన అద్భుతమైన అల్పాహారం. అయితే ఈ ఇష్టమైన ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవడం మన ఆరోగ్యానికి మంచిదేనా అనే సందేహం చాలామందిలో ఉంది. ప్రతిరోజూ బ్రేక్ ఫాస్ట్‌గా బ్రెడ్ ఆమ్లెట్‌ను తీసుకోవడం కామన్. బ్రెడ్ ఆమ్లెట్ ఆరోగ్యకరమైనదని పోషకాహార నిపుణులు వలను రాలు డాక్టర్ రోహిణి పాటిల్ తెలిపారు. అయితే అందులో వాడే బ్రెడ్ రకం, నూనె పరిమాణం చాలా ముఖ్యం. గుడ్డు అనేది ప్రోటీన్, విటమిన్లతో నిండిన ఆరోగ్యకరమైన ఆహారం. ఇది కండరాలు పెరగడానికి, మెదడుకు బాగా పనిచేయడానికి సహాయపడుతుంది. బ్రెడ్ ఆమ్లెట్ ఎంత ఆరోగ్యకరం అనేది మీరు ఎంచుకునే బ్రెడ్‌పై ఆధారపడి ఉంటుంది. తెల్ల రొట్టె: ఇందులో ఫైబర్ ఉండదు. ఇది త్వరగా జీర్ణమై, రక్తంలో చక్కెరను పెంచుతుంది. త్వరగా ఆకలి వేస్తుంది. హోల్ వీట్ బ్రెడ్ (గోధుమ బ్రెడ్): ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. జీర్ణక్రియ నెమ్మదిగా జరుగుతుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అందుకే ఇది ఉత్తమం. బరువు నియంత్రణ: గుడ్లలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి త్వరగా కడుపు నిండిన అనుభూతిని ఇచ్చి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. హోల్ వీట్ బ్రెడ్ తో పాటు తక్కువ నూనె ఉపయోగిస్తే బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు పెరుగుదల ప్రమాదం: తెల్ల రొట్టెతో పాటు ఎక్కువ నూనె లేదా వెన్న ఉపయోగించడం వల్ల కేలరీలు పెరిగి, బరువు పెరిగే అవకాశం ఉంటుంది. ఆమ్లెట్‌లో ఎక్కువ కూరగాయలను కలపడం, తృణధాన్యాల బ్రెడ్‌ను ఎంచుకోవడం ద్వారా పోషక విలువ పెంచవచ్చు. అలాగే అధిక నూనె లేదా వెన్న వాడకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. వీధి పక్కన లేదా క్యాంటీన్లలో కొనుగోలు చేసిన ఆమ్లెట్‌లను నివారించాలని డాక్టర్ పాటిల్ హెచ్చరిస్తున్నారు. షుగర్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు మితంగా తీసుకోవడంపై వైద్యుల సలహా తీసుకోవడం తప్పనిసరి.



# సినిమా

## విడుదలకు ముందే 'దృశ్యం 3' రికార్డులు..




మలయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం ''దృశ్యం 3'' విడుదల కాకముందే ఘనమైన వాణిజ్య విజయాన్ని అందుకుంది. జీతూ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మిస్టరీ థ్రిల్లర్ చిత్రానికి సంబంధించి వచ్చిన అప్‌డేట్ మలయాళ పరిశ్రమ మొత్తం దృష్టిని ఆకర్షిస్తోంది. సమాచారం ప్రకారం, ఈ ప్రాజెక్ట్ రూ.350 కోట్ల ప్రీ-బిజినెస్ సాధించి, ఇప్పటివరకు మలయాళ సినిమాకు దక్కని రికార్డును సృష్టించింది. జార్జ్‌కుట్టి పాత్రలో మోహన్‌లాల్ చూపించిన సహజ నటనతో 'దృశ్యం' కథ ప్రేక్షకుల మనసుల్లో చిరస్థాయిగా నిలిచింది. మొదటి భాగం ఉత్కంఠను రేపితే, రెండో భాగం ఆ స్థాయిని మరింత పెంచింది. ఇప్పుడు మూడో భాగంపై ఆసక్తి తారస్థాయికి చేరింది. ఫ్రాంచైజీకి దక్కిన దేశవ్యాప్త గుర్తింపు కారణంగా ఈసారిగా మేకర్స్ రీమేక్ హక్కులను అమ్మకుండా, మలయాళం, తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఒకేసారి విడుదల చేయాలని నిర్ణయించారు. 'దృశ్యం 3' భారీ బిజినెస్ జరగడానికి ప్రధాన కారణం మోహన్‌లాల్ స్టార్‌డమ్ మాత్రమే కాదు, జీతూ జోసెఫ్ రాసిన బలమైన కథా నిర్మాణం కూడా. వీరిద్దరి కాంబినేషన్‌కు ప్రేక్షకుల్లో ఉండే నమ్మకం ఈ విజయంలో కీలకం. దక్షిణ చిత్ర పరిశ్రమలో కూడా ఇప్పుడు ఈ సినిమా చర్చనీయాంశంగా మారింది. మలయాళ తెరపై రూ.100 కోట్ల మార్క్‌ని మొదట తెచ్చిన హీరో మోహన్‌లాల్ కావడం తెలిసిందే. 'పులిమురుగన్'తో అప్పుడే ఆయన క్రేజ్ మరోస్థాయికి వెళ్లింది. ఇప్పుడు మళ్లీ అదే మ్యాజిక్‌ను 'దృశ్యం 3'తో సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశ్లేషకుల అంచనా ప్రకారం, ఈ చిత్రం విడుదలైన తర్వాత రూ.500 కోట్ల మార్క్ చేరడం ఆశ్చర్యకరం కాదని అంటున్నారు.

## హాలీవుడ్‌లో నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది



భారత చిత్ర పరిశ్రమ నుంచి హాలీవుడ్‌కు వెళ్లి గ్లోబల్ స్టార్‌గా ఎదిగిన నటి ప్రియాంక చోప్రా. తాజాగా తన కెరీర్ గురించి ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. బాలీవుడ్‌లో ఎన్నో విభిన్న పాత్రలు పోషించినప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో, ముఖ్యంగా ఇంగ్లీష్ సినిమాల్లో తన ప్రయాణం ఇప్పుడే మొదలైందని ఆమె అన్నారు. ఒక నటిగా తనలోని సృజనాత్మక దాహం ఇంకా తీరలేదని, చేయాల్సింది చాలా ఉందని స్పష్టం చేశారు. 2015లో అమెరికన్ టీవీ సిరీస్ 'క్వాంటికో'తో హాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన ప్రియాంక.. ఆ తర్వాత 'బేవాచ్', 'ది మ్యాట్రిక్స్ రీసరెక్షన్స్', 'సిటాడెల్' వంటి ప్రాజెక్టులతో అంతర్జాతీయ ప్రేక్షకులను మెప్పించారు. ''ఒక కళాకారిణిగా హాలీవుడ్ సినిమాల్లో నేను ఇంకా ఎంతో చేయాల్సి ఉంది. నిజం చెప్పాలంటే, ఇప్పటివరకు నేను చేసింది చాలా తక్కువ,'' అని ఆమె ఒక అంతర్జాతీయ మీడియాకు సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. నటిగానే కాకుండా, నిర్మాతగా కూడా తనదైన ముద్ర వేయాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. సమాజంలో మార్పు తెచ్చే కథలను తెర కెక్కించాలనే ఉద్దేశంతో 2015లో 'పర్పుల్ పెబుల్ పిక్చర్స్' అనే నిర్మాణ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. ''నేను పరిశ్రమలోకి అడుగు పెట్టినప్పుడు నాకు మార్గనిర్దేశం చేసేవారు ఎవరూ లేరు. ఆ లోటును భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే ఈ సంస్థను ప్రారంభించాను. నాకు దొరకని అవకాశాన్ని, అందను ఇతరులకు అందించడమే నా లక్ష్యం. 'పానీ', 'వెంటిలేటర్', 'టు కిల్ ఎ టైగర్' వంటి చిత్రాల ద్వారా మేం అదే ప్రయత్నం చేస్తున్నాం,'' అని ప్రియాంక చోప్రా తన మనసులోని మాటను పంచుకున్నారు. రెండు జాతీయ అవార్డులు అందుకున్న ఈ గ్లోబల్ ఐకాన్.. తన ప్రయాణాన్ని మరింత విస్తృతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారు.

## చైతన్య షాకింగ్ పోస్ట్!

నాగ టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత రెండో పెళ్లి చేసుకున్నారు. నాగచైతన్యకు విడాకులు ఇచ్చిన తర్వాత దాదాపు 4 సంవత్సరాల పాటు సింగిల్ లైఫ్ లీడ్ చేసిన సమంత, సోమవారం రోజున రెండో పెళ్లి చేసుకొని అందరికీ షాక్ ఇచ్చారు. రాజ్ నిడిమోరుతో చాలా రోజులుగా లవ్ లో ఉన్న సమంత, అతనితోనే పెళ్లి పీటలెక్కింది. సమంత, రాజ్ నిడిమోరు వివాహం చాలా సీక్రెట్ గా, సన్నిహితుల మధ్య జరిగింది. ఇక సమంత రెండో పెళ్లి గురించి సోమవారం సోషల్ మీడియా మొత్తం వార్తలు అవుతున్న నేపథ్యంలో అక్కినేని నాగచైతన్య షాకింగ్ పోస్ట్ చేశారు.తన కెరీర్, సినిమా గురించి ప్రస్తావిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సృజనాత్మకమైన కథను ఎంచుకొని నిజాయితీగా నటిస్తే ప్రేక్షకులు ఖచ్చితంగా కనెక్ట్ అవుతారంటూ వ్యాఖ్యానించారు నాగచైతన్య. తాను నటించిన దూత సిరీస్ ఈ విషయాన్ని నిరూపించినట్లు తెలిపారు. దూత రిలీజ్ అయి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈ పోస్ట్ పెట్టారు. ఈ ప్రాజెక్టులో నటించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో నాగచైతన్య చేసిన ఈ పోస్ట్ వైరల్ గా మారింది. సమంత పెళ్లి రోజే, ఇలా రియాక్ట్ కావడం అవసరమా? అని కొంతమంది అంటుంటే, మరికొంతమంది దూత కోసం మాత్రమే నాగచైతన్య స్పందించాడని అంటున్నారు. దూత సీజన్ 2 ఎప్పడంటూ మరి కొందరు రియాక్ట్ అవుతున్నారు. కాగా చైతూ కూడా శోభితాను రెండో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.



## ఆషిక రంగనాథ్ ఇంట్లో తీవ్ర విషాదం



టాలీవుడ్ హీరోయిన ఆషిక రంగనాథ్ ఇంట్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆమె మేనమామ కూతురు అచల్ ఆత్మహత్య చేసుకుని నవంబర్ 22న మరణించగా.. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇంజినీరింగ్ పూర్తి చేసి ఉద్యోగంలో చేరబోతున్న అచల్‌కు తన దూరపు బంధువైన మయాంక్‌తో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారి పెళ్లి చేసుకుంటానని కూడా అచల్ డిసైడ్ అయింది. కానీ మయాంక్ మాత్రం తనను శారీరకంగా మానసికంగా వేధించేవాడని తెలుస్తోంది. మాదకద్రవ్యాలకు బానిసైన అతను పలువురు యువతులతో కూడా ఎఫైర్ పెట్టుకోగా.. అచల్‌ను లైంగికంగా వేధించడంతో పాటు పలుమార్లు చేయి చేసుకున్నాడట. ఇక అచల్‌కు మయాంక్ ఎఫైర్స్ తెలియడంతో తనను మోసం చేసినట్లు గ్రహించిన ఆమె ఎవరికీ చెప్పుకోలేక అతడిని మర్చిపోలేక తీవ్ర మనస్తాపానికి గురై సూసైడ్ చేసుకుంది. అచల్ తల్లిదండ్రులు మయాంక్‌తో పాటు అతని తల్లి మైనాపై కూడా పుట్టెనహల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అయితే ఈ ఘటన జరిగి చాలా రోజులే అవుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కుమార్తెకు న్యాయం చేయాలంటూ నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటనతో ఆషిక రంగనాథ్ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కానీ ఈ విషయంపై మాత్రం ఆమె ఎక్కడా అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం.

## సైకో థ్రిల్లర్ 'నయనం' స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్



వరుణ్ సందేశ్ ఓటీటీ డెబ్యూ 'నయనం' డిసెంబర్ 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సీట్ ఎడ్జ్ సైకో థ్రిల్లర్‌ను స్వాతి ప్రకాశ్ డైరెక్ట్ చేశారు. మనుషుల్లోని నిజ స్వభావానికి, ఏదో కావాలని తపించే తత్వానికి మధ్య ఉండే సున్నితమైన అంశాలను ఇందులో చూపిం చారు. ఈ సిరీస్ ఫస్ట్ లుక్ తాజాగా విడుదల కాగా ఆకట్టుకుంటోంది. ఆరు ఎపిసోడ్స్ కలిగిన జీ5 ఒరిజినల్.. నటుడిగా తన సరికొత్త ప్రయాణంగా మారిందన్నాడు వరుణ్ సందేశ్. ఇప్పటి వరకు చేయనటువంటి విభిన్నమైన పాత్రలో డాక్టర్ నయన్‌గా కనిపించబోతున్నానని... పోస్టర్‌ను గమనిస్తే తన పాత్రలో ఇంటెన్సిటీ అర్థమవుతుందన్నాడు. ఓటీటీలో యాక్ట్ చేయటం వల్ల ఇలాంటి పాత్రలో డెప్త్‌ను మరింతగా ఎలివేట్ చేసినట్లయ్యిందన్న వరుణ్.. ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారో చూడాలని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నానని చెప్పాడు.

## 'ద్రౌపది 2' నుంచి మెలోడి సాంగ్ 'నా నెలరాజే'

రిచర్డ్ రిషి హీరోగా వస్తున్న భారీ బడ్జెట్ చిత్రం 'ద్రౌపది 2'. నేతాజీ ప్రొడక్షన్స్, జీఎం ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్‌పై సోల చక్రవర్తి నిర్మిస్తున్న ఈ చిత్రానికి మోహన్.జి దర్శకులు. కాగా మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. ద్రౌపది పాత్రలోని రక్షణ ఇందుచూడన్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రీసెంట్‌గానే విడుదల చేయగా సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా నుంచి 'నెలరాజె..' పాటను మేకర్స్ విడుదల చేశారు. కాబోయే వరుడిని మనసులో ఊహించకుంటే పాడే ఈ పాటకు జిబ్రాన్ సంగీతం అందించగా.. సామ్రాట్ లిరిక్స్ అందించారు. పద్మలత ఆలపించారు. నట్టి నటరాజ్, వేల రామమూర్తి, చిరాగ్ జాని, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, వై గీ మహేంద్రన్ తదితరులు ముఖ్యపాత్రల్లో కనిపించబోతున్నారు.



## 'దేశం కోసం మనలో ఒక్కడు' ప్రారంభం

గోపీవర్మ దర్శకత్వంలో రాజశేఖర్ నిర్మాతగా హరివర్మన్ హీరోగా రాబోతున్న చిత్రం 'దేశం కోసం మనలో ఒక్కడు'. నటరాజన్ అండ్ కృష్ణమాల్ సమర్పణలో టి. గోపీవర్మ ఫిలిమ్స్ బ్యానర్‌లో వస్తున్న ఈ చిత్రానికి సంబంధించి శుభ ముహూర్తం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ప్రముఖ నటుడు సత్య ప్రకాశ్ హాజరై క్లాప్ కొట్టగా.. ప్రముఖ కొరియో గ్రాఫర్ గణేష్ మాస్టర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. గోపీవర్మ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్ర శుభ ముహూర్తంను పూజతో షూటింగ్ స్టార్ట్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపీవర్మ మాట్లాడుతూ.. నా మొదటి చిత్రం 'రాయలసీమ ప్రేమ కథ'. దర్శకత్వం వహిస్తున్న రెండవ చిత్రం 'దేశం కోసం మనలో ఒక్కడు' అని తెలిపారు. నిర్మాత రాజశేఖర్ గారికి ఎంతో రుణపడి వున్నానని.. ఎందుకంటే 'దేశం కోసం మనలో ఒక్కడు' చిత్రానికి సంబంధించి ప్రొడ్యుసర్స్ రావడం అంటే చాలా అరుదు. కానీ నన్ను నమ్మి ప్రొడ్యూసర్ ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తమిళ్ లో మొదటి సినిమా పూర్తి చేసిన హరి వర్మన్ హీరోగా తెలుగు సీమకు పరిచయం చేస్తున్నాను. అలాగే మొదటి సాంగ్ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ గారు చాలా బాగా చేశారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులకి నచ్చుతుంది. మరి కొద్ది రోజుల్లోనే ఈ చిత్రానికి సంబంధించి సెకండ్ షెడ్యూల్ స్టార్ట్ చేయబోతున్నామని చెప్పారు.



# ప్రసూతి, శిశు మరణాలు తగ్గించడమే లక్ష్యం

- ఇందులో భాగంగా గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకం
- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శన





**కర్నూలు, డిసెంబర్ 02 వుదయం న్యూస్ ప్రతినిధి :** ప్రసూతి మరణాలు, శిశు మరణాలు తగ్గించడానికి గర్భిణుల ముందస్తు గుర్తింపు కీలకమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి వార్డులను, మందుల గడువు తేదీని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఓపీ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఎటువంటి కేసుల మీద ఇక్కడ ఎక్కువగా ప్రజలు వస్తుంటారనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు... ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజలు నమ్మకంగా వచ్చే ప్రదేశాలని రోగుల పట్ల సిబ్బంది మరింత శ్రద్ధ చూపి వైద్య సేవలు అందించాలన్నారు.. వైద్య సిబ్బంది అందరూ సమయానికి విధుల్లో ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ఉండకూడదన్నారు..ప్రెగ్నెంట్ రిజిస్టర్ ను పరిశీలిస్తూ ఇక్కడ ఎన్ని డెలివరీలు అయ్యాయి అని అడిగి తెలుసుకున్నారు... హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతాయనే విషయాన్ని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకున్నారు.. ఆరోగ్య కేంద్రంలోని ప్రతి విభాగాన్ని కలెక్టర్ సందర్శిస్తూ రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో వివరాలు తెలుసుకున్నారు..ఫార్మసీ ను పరిశీలిస్తూ త్వరలో గడువు ముగియనున్న మందులు ఏవి ఉన్నాయని కలెక్టర్ వెరిఫై చేశారు.. మందుల కొరత చోటు చేసుకోకుండా ముందుగానే స్టాక్‌ను అంచనా వేసి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఆశా వర్కర్లతో మాట్లాడుతూ గర్భవతులను 3 నెలల తర్వాత రిజిస్టర్ లో నమోదు చేయకుండా, ముందుగానే గుర్తించి వెంటనే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డా.భాస్కర్ రాజు, మెడికల్ ఆఫీసర్ అఫ్రోజ్ జహాన్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలి**

జిల్లాలో 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలని అదే విధంగా 10 వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం చిప్పగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిస్తూ 10 వ తరగతి లో డ్రాప్ ఔట్ అయిన విద్యార్థులు ఎంత మంది ఉన్నారనే విషయాన్ని కలెక్టర్ హెడ్ మాస్టర్ ను ఆరా తీశారు? ఎట్టి పరిస్థితుల్లోనూ 10 వ తరగతి విద్యార్థుల డ్రాప్ అవుట్ శాతం జీరో ఉండాలన్నారు. విద్యార్థులతో కలెక్టర్ నేరుగా మాట్లాడుతూ జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకోవాలని టీవీ లు చూడటానికి, ఫోన్ లు వాడటానికి ఎక్కువ సమయం కేటాయించకుండా, ఈ దశలో చదువుకు ఎక్కువ సమయం కేటాయించి బాగా శ్రద్ధగా కష్టపడి చదువుకొని జీవితంలో స్థిరపడి అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని తెలిపారు... ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు బాగానే అర్థం అవుతున్నాయా?? సబ్జెక్ట్ పరంగా ఏమైనా సందేహాలు ఉంటే ఓపికతో వివరిస్తున్నారా ?? ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. మధ్యాహ్న భోజన వంట నాణ్యతను కలెక్టర్ పరిశీలిస్తూ వంటగదిని పరిశుభ్రంగా ఉంచాలని, భోజన రుచిని మరింత మెరుగుపరచాలని కలెక్టర్ వంట సిబ్బందిని ఆదేశించారు.. చిప్పగిరి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువును మానేసిన తేజకుమార్, రోహిణి విద్యార్థులతో కలెక్టర్ ఫోన్ కాల్ ద్వారా నేరుగా మాట్లాడారు. కాంపౌండ్ వాల్, త్రాగు నీరు, టాయిలెట్ సమస్యలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా? సంబంధిత సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. పాఠశాలకు నీటి సమస్య లేకుండా వారం రోజుల్లో అదనంగా ట్యాప్ కనెక్షన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు...కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ / మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగనాథ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ , ఎంఈఓ సావిత్రి, చిప్పగిరి ఇంచార్జి తహసిల్దార్ ఏజాజ్ అహ్మద్, ఎంపిడిఓ అల్లబకాష్, హెడ్ మాస్టర్ లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి:** డ్రైవింగ్ లో ఫోన్ వాడితే ఒక క్షణంలో జీవితం చీకటిలోకి జారిపోతుంది. సెల్ ఫోన్ వాడడం వల్ల మీకే కాదు – ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు. జనవరి నుండి నవంబర్ 30 వరకు 925 సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశాం... జిల్లా ఎస్పీ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని సూచించారు. సెల్‌ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని, లేని పక్షంలో అమాయక ప్రజలు రోడ్డు ప్రమాదాలకు బలికావాల్సి వస్తుందన్నారు. రహదారి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రైడర్ బాధ్యతగా ఉండాలన్నారు. ఫోన్ మాట్లాడే ముందు ఆలోచించాలన్నారు. అత్యవసరమైతే వాహనం ప్రక్కకు ఆపి మాట్లాడం చేయాలన్నారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడవద్దని గమ్యానికి సురక్షితంగా చేరాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంవత్సరం 2025 జనవరి నుండి నవంబర్ 30 వరకు సెల్ ఫోన్ డ్రైవింగ్ కేసులు 925 నమోదు చేశామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు.



## సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్

**దేవగుడి, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి) :** జమ్మలమడుగు నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం దేవగుడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్వహణలోకి తీసుకువచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్‌ను జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నిర్వహణ ఎలా సాగుతోందని అడిగి తెలుసుకుంటూ, స్మార్ట్ కిచెన్ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు.రాష్ట్రానికే ఆదర్శంగా జిల్లాలో నిర్మిస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ హాళ్లను జిల్లాలోని అన్ని మండలాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో ఆదిమూలం సాయి శ్రీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి శ్రీకారం చుట్టిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి:** ఆత్మకూరు పట్టణంలో మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మకూరు అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు నిర్మాణాల ప్రతి పాదాలను అధికారులతో పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను స్వయంగా పరిశీలించి ప్రజల అవసరాలను అడిగి తెలుసుకున్నారు. గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. అధికారులతో సమీక్ష సమావేశాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తన పరిశీలనలో తెలియ వచ్చిందని రెండు విడతల్లో రోడ్డు నిర్మాణాలకు నిధులు వెచ్చిస్తానని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులతో ఆత్మకూరు అభివృద్ధికి శ్రీకారం చుట్టామని విడతల వారీగా అభివృద్ధి పనులు జరుగుతాయి తెలిపారు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామీణ అభివృద్ధిలో భాగంగా కోట్ల రూపాయలు వెచ్చించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్ అధికారులు ఆర్డీవో పావని, డిఎస్పి వేణుగోపాల్ సిఐ గంగాధర్, కమిషనర్ గంగా ప్రసాద్ పార్టీ నాయకులు తుమ్మల చంద్ర రెడ్డి, తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దావ పెంచలరావు కౌన్సిలర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పులివెందుల హాస్టల్ వ్యవస్థపై ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సమావేశం

**పులివెందుల, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** పులివెందుల లోని ఆర్ అండ్ బి వసతిగృహంలో మంగళవారం పులివెందుల నియోజకవర్గానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల మొత్తం 22 హాస్టల్ వార్డెన్లతో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో హాస్టళ్లలో అందిస్తున్న ఆహార నాణ్యత, ఆహార పట్టిక అమలు, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల భద్రత, శుభ్రత,వసతి సౌకర్యాలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విద్యార్థుల సంక్షేమ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి రాజీ లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల పొట్ట కొడితే సహించేది లేదు. హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు" అని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు.అన్ని హాస్టళ్లలో వచ్చిన సమస్యలను ఒక్కో వార్డెన్ నుండి ప్రత్యక్షంగా వివరాలు తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.హాస్టల్ నిర్వహణలో పారదర్శకత, సమయపాలన ఆహార సరఫరా, అవసరమైన మరమ్మతులపై వేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**ఆత్మకూర్ రూరల్ అనంతసాగరం డిసెంబర్ 2 వుదయం ప్రతినిధి** కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో పాల్గొన నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాక్టివిటీ సెక్రటరీ బట్టెడ్డి జనార్ధన్ రెడ్డి . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ మేకపాటి విక్రమ్ రెడ్డి పిలుపు మేరకు అనంతసాగరం మండలంలో బట్టెడ్డి జనార్ధన్ రెడ్డి మరియు మండల కన్వీనర్ పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మమ్మరంగా కొనసాగింది. కార్యక్రమంలో ఫయాజ్, శ్రీను, షమీర్, ఖాజా, చందు, హిదాయితుల్లా, నియాజ్, జావిద్, కాలేషా, జై ఆంధ్రా, గయాజ్, మున్నా, సందానీ, పార్టీ కార్యకర్తలు పాల్గొని కూటమి ప్రభుత్వం చేస్తున మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు.



## వాటర్ ప్లాంట్ ప్రారంభం చేసిన పూర్వ విద్యార్థులు

**కలసపాడు, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** మండల కేంద్రమైన కలసపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 1986 – 87 సంవత్సరం లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ప్రహూకరించారు. ఈ సందర్భంగా హై స్కూల్ హెడ్మాస్టర్ రమణయ్య మాట్లాడుతూ పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బి. మాట్లాడుతూ తమ పాఠశాల అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే ఆకాంక్ష మేరకు పాఠశాల యొక్క అభ్యున్నతికి కృషి చేసేందుకు అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు కృషి చేస్తామని విద్యార్థుల భవిష్యత్తుకు శక్తి సామర్థ్యం మేరకు కృషి చేస్తామని ఎంపీడీవో మహబూబ్ బీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు విద్యా కమిటీ చైర్మన్,సావిత్రి రాంబాబు, పూర్వ విద్యార్థులు కృష్ణవేణి, సునీత, రత్న ప్రభాకర్, నారాయణ, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మస్తాన్, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి :** మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు చంద్ర రాజేశ్వరరావు కాలనీలో దాదాపు 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది దుప్పట్లు పంపిణీ చేసిన సంస్థ సర్వనౌ సంస్థ డైరెక్టర్ సుప్రజిత్తు పాస్టర్ జాకోబ్ సిపిఐ నగర కార్యదర్శి పి. రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ వీరి ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కాలనీలో అందరు కూడా నిరుపేదలు కావడంతో సర్వనౌ సమస్త ఈ కాలనీ లో ఉన్న పేదలను గుర్తించి వారికి సేవ చేసే దాంట్లో భాగంగా ఇక్కడ ఉన్న వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేయడం అలాగే భవిష్యత్తులో కూడా మెడికల్ క్యాంపులు వాటర్ సంబంధించి సప్లై చేయడం కార్యక్రమాన్ని కూడా చేపడతామని చెప్పడం చాలా సంతోషించదగ్గ విషయమని ఈ సంస్థ కు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అభినందనలు తెలియజేసింది ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అశోకు శేషు మాణిక్యం మరియు వృద్ధులు పాల్గొన్నారు.



## చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

రిమ్స్ ఎస్ఐ సుభాష్ చంద్రబోస్

**కడప, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రిమ్స్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ రామకృష్ణ మఠం స్కూల్ లో మంగళవారం విద్యార్థులకు అవగహన సదస్సు నిర్వహించారు. సమాజంలో జరిగే నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సైబర్ మోసాలు, రహదారి భద్రత నియమాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశలో చదువుతోపాటు సమాజంలో చోటు చేసుకుంటున్న ప్రతి సంఘటన గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా అధిగమించాలి, పోలీస్ వారి నుండి ఏ విధంగా సహాయం పొందాలి మొదలైన విషయాల గురించి తెలుసుకోవాలని ఎస్ఐ తెలిపారు. ప్రలోభాలకు గురి చేసే వారి చేతుల్లో చిక్కుకోవద్దని మన భవిష్యత్తు మనకు ప్రధానమని మనపై నమ్మకాన్ని పెట్టుకొని జీవిస్తున్న తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని గుర్తు చేశారు.

అక్రమాలకు పాల్పడుతున్న

## బీఈడీ కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

**రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు వినపత్రం అందజేసిన ఆర్ఎస్ఏ, డీఎస్‌వైఏ**



**కర్నూలు డిసెంబర్ 2 వుదయం న్యూస్ ప్రతినిధి:** స్థానిక కర్నూలు జిల్లా రాయలసీమ యూనివర్సిటీ నందు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న బీఈడీ కళాశాలల రద్దు చేయాలని కోరుతూ రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బండెల ఓబులేసు డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న బీడీ కళాశాలలు కేవలం జిరాక్స్ పేపర్లు చూసి అనుమతులు అడగడం దీనికి యూనివర్సిటీ అధికారులు సైతం తూతూ మంత్రంగా వెరిఫికేషన్ చేసి నట్లు చేసి అనుమతులు ఇవ్వడం సరైనది కాదని అలాగే ఉమ్మడి జిల్లాలోని కొన్ని కళాశాలలకు బిల్డింగులు లేకుండా కేవలం అప్లేషన్ కు మాత్రమే బిల్డింగులు చూపి ఆ తర్వాత ఏదో ఒక కమర్షియల్ కాంప్లెక్స్ లో ఆఫీసు తీసుకుని అక్కడ అడ్మిషన్ ప్రక్రియ మొదలు పెట్టడం ఆ సంవత్సరం మొత్తం పూర్తి చేస్తున్నారని అదేవిధంగా కొన్ని కళాశాలలకు అర్హత గల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది లేదని విద్యార్థులకు తరగతులు కూడా నిర్వహించడం లేదని సరైన సిబ్బంది లేక కొంతమందితో సర్టిఫికెట్లు వారికి అడపాదడపా నామమాత్రంగా కొంత డబ్బు చెల్లించి వారి సర్టిఫికెట్లు వాడుకొని అనుమతులు పొంది లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు అదేవిధంగా బీఈడీ కళాశాలలకు సంబంధించి ఏదైతే ఎన్సీఈఆర్టీ నిబంధనలు ఉన్నాయో ఉన్నాయో ఆ నిబంధనలు ఏ ఒక్క కళాశాల కూడా పాటించడం లేదని అలాంటి కళాశాల పైన ఉన్న భూములను సైతం అమ్ముకొని పేపర్లు మాత్రమే చూపుతున్నారని ఏ ఒక్క కళాశాల కూడా ఎఫ్ డి ఆర్ లు కూడా ఉండవని అదేవిధంగా బ్లాక్ టీచింగ్ సంబంధించి సంబంధిత పాఠశాలల హెచ్ఎం లతో కొంత డబ్బు ఎర చూపి బ్లాక్ టీచింగ్ చేయకపోయినా చేసినట్లు చూపి ప్రాక్టికల్స్ జరపకపోయినా జరిపినట్లు చూపి ఆ ఆ ప్రధానోపాధ్యాయులకు ఏదైనా సమస్య అవుతుందని తెలిపారు యూనివర్సిటీ అధికారుల అండదండలు మాకు ఉన్నాయని మీకు ఏమీ కాకుండా మేము చూసుకుంటామని పాఠశాలల ఉపాధ్యాయులను సైతం ప్రలోభ పెడుతున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపి ఎవరైతే దీనిలో యూనివర్సిటీ అధికారుల హస్తముందో వారిపై చర్యలు తీసుకుని అదే విధంగా నిబంధనలను పాటించని కళాశాలలకు ఆ అనుమతులు ఇవ్వద్దని రాయలసీమ యూనివర్సిటీ రిజిస్టర్ విజయ్ కుమార్ నాయుడు కోరడం జరిగిందని వీడికి ఆయన స్పందిస్తూ అలాంటి ఏ కళాశాలలో ఉన్న తీసుకురావాలని వారు తెలిపారని ఇటువంటి కళాశాలలపై చర్యలు తీసుకోకపోతే భారీ ఎత్తున విద్యార్థులతో కలిసి రాయలసీమ యూనివర్సిటీ ని ముట్టడిస్తామని వారు తెలిపారు.

## కడప బాలోత్సవం వేదికపై మెరిసిన బీరం విద్యార్థులు

- సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక గెలుపు
- ప్రతిభను చూపించడం మరో గెలుపు : బీరం సుబ్బారెడ్డి



**ఖాజీపేట, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** సెయింట్ జోసెఫ్ బాలికల పాఠశాల, మరియాపురం ఆవరణలో నవంబర్ 29, 30 తేదీలలో గుర్రాల గోపాలరావు (మాజీ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ చైర్మన్) గారి అధ్యక్షతన నిర్వహించిన కడప బాలోత్సవం – పిల్లల పండుగ 3.0 లో బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు మెరిసి తమ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. వివిధ విభాగాలలో పాల్గొన్న విద్యార్థులు అత్యధిక గెలుపులను సాధించి, బీరం విద్యాసంస్థల పేరును కడప జిల్లాలో ఘనంగా ప్రతిధ్వనింపజేశారు.ఈ బాలోత్సవ పోటీలలో బీరం విద్యాసంస్థల నుండి మొత్తం 60 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 45 మంది విద్యార్థులు విజేతలుగా నిలవడం విశేషం విభాగాల వారీగా గెలుపొందిన విద్యార్థులు.సబ్ జూనియర్స్ విభాగం 1. తెలుగు రైమ్స్ – డి. గ్రీష్మ2. కథలు చెప్పడం (తెలుగు) – కె. మనస్విత జూనియర్స్ విభాగం 1.బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ – జి. హసిత్ 2.సైన్స్ ఎగ్జిబిషన్ – పి. సుహానా 3.వ్యాసరచన – బి. దేవి ప్రసన్న 4.మట్టితో బొమ్మలు – కె. తేజ వర్ధన్ 5.ఫాన్సీ డ్రెస్ – కె. రిషిక 6.ఉత్త లేఖనం – ఆర్. ప్రణవ్ 7.కోలాటం – ఎం. జాహ్నవి, బి. నిషిత్ లింగారెడ్డి, సి.వి. పవన్ కుమార్, కె. రిషిక, డి. దుర్గా తన్వి, డి. దేదీప్య, జి. మోక్ష, కె. చందు, కె.వి. నివేదిత యాదవ్, జి. ప్రహర్షిని, టి. మనశ్విత, డి. రిషిత, బి.వి. మనస్విని. సీనియర్స్ విభాగం.1.బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ – కె. బిల్వని 2.సైన్స్ ఎక్స్‌పిరమెంట్ – ఎం. ప్రణతి 3.దేశభక్తి గేయం – పి. రిషిత, పి. దీక్షిత 4.చిత్రలేఖనం – ఎస్. గురు రాఘవ కార్తీక్ 5.జానపద నృత్యం – బి.పి. లక్ష్మీ సాధన, జి. దీప్తిక, ఎస్. అక్షయ, బి. చైత్ర, పి.వి. అక్షయ, ఎం. హరిణి, సి. జై. భవజ్ఞ, ఎం. తనీషా, పి. శ్రీపాద, ఎ. అక్షయ 6.వ్యాసరచన – ఆర్. జ్ఞానేశ్వరి.విజేతలకు బాలోత్సవం నిర్వాహకులు సర్టిఫికెట్లు, మెడల్స్, షీల్డులను అందజేశారు.బీరం విద్యాసంస్థల అధినేత, కడప జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేతా విద్యార్థులను అభినందించారు. వారు మాట్లాడుతూ: "బీరం విద్యాసంస్థల విద్యార్థులు చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా అగ్రస్థానాలను సాధించడం గర్వకారణం. బాలోత్సవం నిర్వహించిన నిర్వాహకులను మనమంతా అభినందించాలి. అన్నారు.ఈ కార్యక్రమాలకు విద్యార్థులను సన్నద్ధం చేసిన ఆర్ట్ & క్రాఫ్ట్ టీచర్ పవన్, డాన్స్ మాస్టర్ సుదీర్, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ప్రశంసించారు.

## దొరస్వామి నాయుడుకు పాఠశాల ఉపాధ్యాయులు నివాళి



**పులివెందుల, డిసెంబర్ 02 (వుదయం ప్రతినిధి)** పులివెందుల ప్రాంతమందు ప్ర ప్రథమ ప్రధాన ఉన్నత పాఠశాల (1989) వ్యవస్థాపకులు విద్యా దాత దివంగత పాళెం దొరస్వామి నాయుడు స్వర్గస్థులై వందేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆయనకు నివాళులర్పించే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, దొరస్వామి నాయుడు ముని మనవల్లు, మనవరాళ్ళు బలరామ నాయుడు, శివశంకర్ నాయుడు, ప్రభాకర్, విజయ రాఘవ, ధర్మేంద్ర,వరుణ్ కుమార్, కిరణమై, ప్రత్యూష, వారి పాయి, ప్రవలిక, లోకేష్, నవీన్, ప్రత్యూష తదితరులు పాల్గొని దొరస్వామి నాయుడు చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దొరస్వామి నాయుడు ముని మనమడు బలరామ నాయుడు మాట్లాడుతూ దొరస్వామి సాయుడు చిత్తూరు జిల్లా వాస్తవ్యులైనప్పటికీ వంద సంవత్సరములు క్రితం పులివెందుల ప్రాంత నివాసి లక్ష్మి రెడ్డితో ఏర్పడిన సన్నిహితంతో దొరస్వామి నాయుడు పులివెందుల పట్టణానికి వచ్చి స్థిరపడ్డారన్నారు. 1909 బ్రిటీషువారి పరిపాలనలో పులివెందులలో ఉన్నత పాఠశాల లేని కారణంగా ఇక్కడ పేద ప్రజల పిల్లలు ప్రతిభ పాటవాలు ఉన్నప్పటికీ ఉన్నత విద్యనభ్యసించడానికి సరైన రవాణా సదుపాయం లేక ఇబ్బందులు పడే వారన్నారు. గత రెండేళ్లుగా ఆయన వర్ధంతి సందర్భముగా ఈ ఉన్నత పాఠశాలలో చదివిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం ఆయన చేసిన సేవలను తరతరాల వారు చేసేందుకు ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్వపు విద్యార్థులు గానీ, ఆర్థిక స్తోమత కలిగిన విద్యార్థులు విరాళాలు ఇవ్వాలన్నారు. ఇచ్చే దాతలు 7032942306 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

## ఎస్టీజీ ఖాళీలన్నీ భర్తీ చేయాలి

**జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శంషుద్దీన్‌కి వినతిపత్రం అందజేత**



**కడప, డిసెంబర్ 02, (వుదయం ప్రతినిధి)** అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల ద్వారా ఉమ్మడి జిల్లాలోని ఎస్జిటి ఖాళీలనన్నింటిని భర్తీ చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శంషుద్దీన్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయ బదిలీల చట్టం తీసుకువచ్చి బదిలీలు జరిపి ఐదు నెలల పూర్తయినప్పటికీ రిలీవర్ లేని కారణంగా పాత పాఠశాలల్లోనే కొనసాగించడం వల్ల బదిలీ పొందిన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించుకోవడానికి అవకాశం కల్పించినప్పటికీ జిల్లాలో 200 మంది ఎస్జిటి ఖాళీలన్నీ భర్తీ చేయాలి.యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల ద్వారా ఉమ్మడి జిల్లాలోని ఎస్జిటి ఖాళీలనన్నింటిని భర్తీ చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కోరారు. మంగళవారం సాయంత్రం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ శంషుద్దీన్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, ప్రకాష్ బాబు, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# ఇక సేవాతీర్థ్‌గా పీఎంవో

- కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలు న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి..
- కొత్త భవనంలోకి మారనున్న ప్రధానికి కార్యాయలం



**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయాన్ని (పీఎంవో) ఇకనుంచి సేవాతీర్థ్‌గా పిలవనున్నారు. దశాబ్దాలుగా సౌత్‌బ్లాక్‌లోని పీఎంవో నుంచి ప్రధానులు విధులు నిర్వర్తిస్తుండగా.. ఆ కార్యాలయం కొత్త భవనంలోకి మారనుంది. ఈ నేపథ్యంలోనే పేరు మార్పుపై ప్రకటన వచ్చింది. రాజ్‌భవన్ పేరుతో కొనసాగుతోన్న గవర్నర్ల అధికారిక నివాసాలను ఇకపై 'లోక్‌భవన్'గా మార్చాలని కేంద్రం ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఒడిశా, త్రిపుర, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాల గవర్నర్లు తమ బంగ్లాలను లోక్‌భవన్‌గా మార్చారు. మిగతా రాష్ట్రాలు కూడా పేరు మార్చాలని కేంద్రం నుంచి సూచనలు వచ్చాయి. వలసవాదానికి చిహ్నాలుగా ఉన్న పేర్లను తొలగించి ప్రజాస్వామ్య పంథాలో పేర్లను పెడుతున్నట్లు సమాచారం. సెంట్రల్ విస్టా అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలను న్యూ ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌లోకి మార్చనున్నారు. వాయుభవన్‌కు పక్కన ఉన్న ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్–1లో ఒక భవనాన్ని సేవాతీర్థ్–1గా పిలవనున్నారు. దానిలో పీఎంవో కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నారు. మిగిలిన రెండు భవనాలు సేవాతీర్థ్–2, సేవాతీర్థ్–3 నుంచి క్యాబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా సలహాదారు కార్యాలయం పనిచేయనున్నాయి. ఇప్పటికే ఎన్‌క్లేవ్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.

# 'సర్'పై చర్చకు ప్రభుత్వం అంగీకారం

- 9న లోక్‌సభలో డిబేట్!
- డిసెంబర్ 8న వందేమాతరంపై చర్చ

కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడి



**న్యూ ఢిల్లీ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చర్చించేందుకు అధికార పక్షం అంగీకరించింది. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాతో మంగళవారం సమావేశమైన అనంతరం కాంగ్రెస్ నేత కె.సురేశ్ వెల్లడించారు. డిసెంబర్ 8న వందేమాతరంపై, 9న ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో చర్చ జరగనున్నట్లు తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలిరోజే 'సర్'పై చర్చించాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ ఆందోళనల మధ్య సభ మంగళవారానికి వాయిదా పడింది. అటు రాజ్యసభలోనూ ఇదే అంశంపై చర్చకు విపక్షం పట్టుబట్టి చివరకు వాకౌట్ చేసింది. చర్చకు ప్రభుత్వం విముఖం కాదని, కాలపరిమితిని నిర్దేశించాలనుకోవడం మాత్రం తగదని అధికారపక్షం పేర్కొంది. రెండోరోజు సమావేశాల్లోనూ ఇవే అంశాలపై విపక్షాలు ఆందోళనకు దిగడంతో స్పీకర్ అఖిలపక్ష సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎట్టకేలకు అధికార పక్షం చర్చకు అంగీకరించింది. అయితే, ప్రత్యేకంగా 'సర్'పై కాకుండా.. ఎన్నికల సంస్కరణలు అనే విస్తృత అంశాన్ని సభ ముందు ఉంచనున్నట్లు తెలుస్తోంది.



# అక్రమంగా ప్రవేశించే వారికి.. రక్షణలు కల్పించాలా..?

- రోహింగ్యాల అక్రమ వలసలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు

**న్యూ ఢిల్లీ :** రోహింగ్యా శరణార్థుల అదృశ్యంపై దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్ విచారణ సందర్భంగా.. సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలోకి అక్రమంగా ప్రవేశించే వారికి.. న్యాయ స్థానం అసాధారణ రక్షణలు కల్పించాలా అని ప్రశ్నించింది. రోహింగ్యాలు అదృశ్యమవుతున్నారని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా 'వారికి రెడ్‌కార్పెట్ వేసి.. ఆహ్వానించాలని మీరు కోరుకుంటున్నారా' అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. రోహింగ్యాలు సొరంగ మార్గాల ద్వారా భారత్‌లోకి వచ్చి.. ఆహారం, ఆశ్రయం వంటి హక్కులను డిమాండ్ చేస్తున్న విషయా న్ని ప్రస్తావించింది. 'ఉత్తర భారతదేశంలో మనకు చాలా సున్నితమైన సరిహద్దు ఉంది. చొరబాటుదారులు చట్టవిరుద్ధంగా ప్రవేశిస్తే.. వారిని ఇక్కడ ఉంచాల్సిన బాధ్యత మనకు ఉందా?' అని వ్యాఖ్యానించింది.

# బీజేపీ తరపున బరిలో 'సోనియా గాంధీ'

- ఆమెకూ కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పేరే
- బీజేపీ అభ్యర్థిగా మున్నార్ పంచాయతీ ఎన్నికల్లో బరిలోకి..



**కొచ్చి :** కేరళలో వచ్చే నెలలో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో మున్నార్ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మహిళ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పేరే ఆమెకూ ఉండడమే దానికి కారణం. బీజేపీ అభ్యర్థి 'సోనియా గాంధీ' తండ్రి, దివంగత దురే రాజ్ గతంలో కాంగ్రెస్ కార్యకర్తగా పని చేశాడు. తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీపై ఉన్న అభిమానంతో తన కుమార్తెకు ఆమె పేరును పెట్టుకున్నాడు. కొన్నేళ్ల క్రితం ఆమెకు బీజేపీ కార్యకర్త, పంచాయతీ ప్రధాన కార్యదర్శి సుభాష్‌తో వివాహం అయింది. భర్త మద్దతుతో సోనియా గాంధీ త్వరలో జరగనున్న మున్నార్ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు.

మున్నార్ పంచాయతీ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మంజుల రమేష్‌కు ఇది తలనొప్పిగా మారింది. కాంగ్రెస్ ప్రత్యర్థికి తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ పేరుండడం వల్ల ఎన్నికల సమయంలో ఓటర్లు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల ఎన్నికల ఫలితాలూ ప్రభావితం అయ్యే అవకాశం ఉన్నట్లు పేర్కొంటున్నాయి. ఇక కేరళలో రెండు దశల్లో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 9, 11 తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. 13న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఈ నెల 18న నెల్లూరు మేయర్‌పై అవిశ్వాస తీర్మానం

**నెల్లూరు :** డిసెంబర్ 18న నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం పెట్టనున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 54 మంది కార్పొరేటర్లలో తెదేపాకి 42 మంది మద్దతు పలికారు. దీంతో కొత్త మేయర్‌ను ఎన్నుకోవాలని కార్పొరేటర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానం తేదీని ప్రకటించారు. నెల్లూరులోని 54 డివిజన్లలో వైకాపా కార్పొరేటర్లు గెలిచారు. వారిలో 40 మందికిపైగా కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే.

# రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధం

- ఏడు గ్రామాల్లోని 16,666.57 ఎకరాలు
- ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

అమరావతి 2 : ఏపీ రాజధాని అమరావతిలో రెండో విడత ల్యాండ్ పూలింగ్‌కు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. రాజధాని ప్రాంతంలోని ఏడు గ్రామాల్లోని 16,666.57 ఎకరాల ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ల్యాండ్ పూలింగ్ చేయనుంది. అమరావతి మండలంలోని వైకుంఠపురంలో, పెద్దమద్దూరు, ఎండ్రాయి కర్లపూడి, లెమల్లె గ్రామాల్లోని 7465 ఎకరాలను సమీకరించనున్నారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలోని వడ్లమాను, హరిశ్చంద్రపురం, పెద్దపరిమి గ్రామాల్లో 9,097 ఎకరాలను సేకరించనున్నారు.

# పీఎం కుసుమ్.. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు వేగంగా అమలు చేయాలి



మొదటి పేజీ తరువాత

విద్యుత్ రంగాన్ని గత పాలకులు అస్తవ్యస్తం చేశారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పీపీఏ రద్దుతో రూ.9వేల కోట్ల భారాన్ని వైకాపా ప్రభుత్వం ప్రజలపై మోపిందన్నారు. విద్యుత్ వినియోగించకుండానే ప్రజాధనాన్ని కంపెనీలకు చెల్లించిందని చెప్పారు.

# కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో లోకేశ్, అనిత భేటీ

- మొంథా తుపానుతో ఏపీలో తీవ్ర పంట నష్టం జరిగిందని వెల్లడి
- 1.61 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని వివరణ
- 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారని కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన మంత్రులు

**వుదయం, అమరావతి**

మొంథా తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ, ఉద్యాన రంగాలకు అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో వారు సమావేశమై, రాష్ట్రంలో తుపాను సృష్టించిన నష్టంపై వివరాలు అందజేశారు. గత నెల 28, 29 తేదీల్లో సంభవించిన మొంథా తుపాను వల్ల రాష్ట్రంలోని 24 జిల్లాల్లో 443 మండలాల పరిధిలోని 3,109 గ్రామాలు ప్రభావితమయ్యాయని మంత్రులు వివరించారు. ఈ ప్రకృతి విపత్తు కారణంగా సుమారు 9.53 లక్షల మంది ప్రజలు నష్టపోయారని తెలిపారు. భారీ వర్షాలు, వరదల వల్ల పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారని పేర్కొన్నారు.



మంత్రులు అందించిన వివరాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.61 లక్షల హెక్టార్లలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ వంటి వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లింది. దీనివల్ల 3.27 లక్షల మంది రైతులు ప్రభావితమయ్యారు. వ్యవసాయంతో పాటు, 6,250 హెక్టార్లలో అరటి, బొప్పాయి, కొబ్బరి, మిరప వంటి ఉద్యాన పంటలు కూడా ధ్వంసమయ్యాయని కేంద్ర మంత్రికి తెలిపారు. పంట నష్టంతో పాటు చెరువులు, కాలువలు, నర్సరీలు, షేడ్‌నెట్‌లు వంటి మౌలిక సదుపాయాలు కూడా దెబ్బతిన్నాయని వివరించారు. తుపాను సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించిందని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, సహాయక శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టిందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించి ప్రాణ నష్టాన్ని నివారించగలిగామని కేంద్ర మంత్రికి వివరించారు.

# రేపు జిల్లా వ్యాప్తంగా రైతన్న మీకోసం గ్రామ సభలు

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**వుదయం, నరసరావు పేట:**

రేపు జిల్లా వ్యాప్తంగా 347 రైతు సేవా కేంద్రాల వద్ద రైతన్న మీకోసం గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వెబెక్స్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతన్న మీకోసం గ్రామ సభలలో 2025–26 రబీ, 2026 ఖరీఫ్, 2026–27 రబీ సీజన్ ల పంట ప్రణాళికలపై రైతులతో చర్చించాలన్నారు. రానున్న ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రాల ( నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాలు) ఆధారంగా పంట ప్రణాళిక తయారీలో అధికారులు, రైతులు భాగస్వాములు కావాలన్నారు.

# దుబ్బ రూప కుటుంబానికి అండగా ఉంటాం..

ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్



**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మ హేష్ కుమార్ గౌడ్ లు హామీ ఇచ్చారు. మంగళవారం గాంధీ భవన్ లో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావ్ ఆధ్వర్యంలో దుబ్బ రూప కూతురు సాత్విక కాంగ్రెస్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెతో మాట్లాడి కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.

# ప్రతిపక్షాల మెడలో కట్టిన భారీ మొద్దు.. రాహుల్ గాంధీ నాయకత్వం

మొదటి పేజీ తరువాత..

నుంచి ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి, అరాచాకాల నుంచి పార్టీని కాపాడుకోవాల్సి వస్తుందన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రాష్ట్రాన్ని అద్భుతమైన ప్రగతి వైపు తీసుకెళ్లడానికి మాకు అనేక అవకాశాలు దొరికాయి. తెలంగాణ రాష్ట్రం పట్ల నిబద్ధతతో అభివృద్ధి వైపు తీసుకెళ్లాము. అందుకే స్థూల దేశీయ ఉత్పత్తి నుంచి మొదలుకొని తలసరి సగటు ఆదాయం వరకు అన్ని రంగాల్లో దేశంలో అగ్రస్థానంలో నిలిచాము. 12వ స్థానంలో ఉన్న ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ లాంటి రాష్ట్రాలను తలదన్ని దేశంలోనే అగ్రస్థానాన్ని సాధించాం. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాము. బెంగళూరు వంటి ఐటీ దిగ్గజ నగరాలకి పోటీగా అనేక రంగాల్లో ఆయా నగరాలను దాటుకుని ముందుకు పోయాం. అద్భుతంగా పది సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో అగ్రస్థానంలో నిలిపినా.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు, ఆచరణ సాధ్యం కాని హామీలన్నీ ప్రజల పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపించాయని, ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల్లో ఓటమి అనంతరం కారణాలను విశ్లేషించుకొని ప్రజలకు అండగా నిలబడుతూ ముందుకు పోతున్నామన్నారు. ప్రజలకు మరింతగా అందుబాటులో ఉండడం లేదన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొని ఉండిందన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునాతనమైన టెక్నాలజీలను అందుకునేందుకు తెలంగాణ రాష్ట్రంలో మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్నోవేషన్ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాము. అందుకే టీ–వర్క్స్ వంటి అనేక కొత్త సంస్థలను ఏర్పాటు చేశాము. మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ఉద్యోగాల పైన స్వల్పకాలమే ఉంటుందని, రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వలన కొత్త ఉద్యోగాలు మరిన్ని ఐటీ రంగంలో వస్తాయన్న విశ్వాసాన్ని కేటీఆర్ వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు ఫిన్‌టెక్, హెల్త్ టెక్, ఫార్మా వంటి రంగాలను సమ్మిళితం చేసి ముందుకు వెళితే అనేక కొత్త ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. అయితే పరిశ్రమలకు ఉపయోగపడే విధంగా ఉద్యోగ అర్హతలు కలిగిన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను కాలేజీలలో తయారు చేసుకోవడం, ఆ దిశగా కరికులమ్, శిక్షణ వంటి అంశాలను ఎప్పటికప్పుడు మార్చుకోవడమే అతిపెద్ద సవాల్ అన్నారు. మన దేశంలో ఉన్న శక్తి సామర్థ్యాలకు అనుగుణంగా వాటిని వెలికి తీసుకువచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి శక్తి సామర్థ్యాలతో పనిచేయడం లేదని కేటీఆర్ అన్నారు. 'మేక్ ఇన్ ఇండియా', 'డబుల్ ఇంజిన్' వంటి నినాదాలతో మాత్రమే ఇది సాధ్యం కాదు అని, ఆచరణలో కూడా నిబద్ధత చూపించాల్సిన అవసరం ఉందన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానాలు

మొదటి పేజీ తరువాత..

వెళ్లాలో సీఎం నిర్ణయించారు. ఈ నెల 4 వ తేదీన మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన లేఖలు అందిస్తారు. ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులు, గవర్నర్లకు మన రాష్ట్ర ఎంపీ లు ఆహ్వానం అందిస్తారు.

**ఆహ్వానించే మంత్రుల జాబితా ఇదే..**

జమ్మూ కాశ్మీర్ , గుజరాత్ –ఉత్తమ్ కుమార్ రెడ్డి
పంజాబ్ ,హర్యానా –దామోదర్ రాజనర్సింహ
ఆంధ్రప్రదేశ్ –కోమటిరెడ్డి వెంకటరెడ్డి
కర్ణాటక, తమిళనాడు–దుద్దిళ్ల శ్రీధర్ బాబు
ఉత్తర ప్రదేశ్ –పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
రాజస్థాన్ –పొన్నం ప్రభాకర్
చత్తీస్ గడ్ –కొండా సురేఖ
వెస్ట్ బెంగాల్ –సీతక్క
మధ్యప్రదేశ్ –తుమ్మల నాగేశ్వరరావు
అస్సాం –జూపల్లి కృష్ణా రావు
బీహార్ –వివేక్ వెంకటస్వామి
ఒడిశా –వాకిటి శ్రీహరి
హిమాచల్ ప్రదేశ్ –అడ్లూరు లక్ష్మణ్ కుమార్
మహారాష్ట్ర –మహమ్మద్ అజారుద్దీన్

# మహా ధర్నా ఎవరికోసం? ఎందుకోసం?

మొదటి పేజీ తరువాత..

ఉండి అదే ప్రభుత్వం పై ధర్నాలకు ప్రోత్సహించడం కన్న విడ్డూరం మరొకటి ఉండబోదన్నారు. మీడియా అకాడమీ నిర్దిష్టమైన లక్ష్యాలతో ఏర్పడిందని, దానికి చైర్మన్ గా నియమించే వ్యక్తులకుఆ బాధ్యతలు కాకుండా సమాచార శాఖ నిర్వహించే బాధ్యతలు కూడా అప్పగించడం ప్రస్తుత దుస్థితికి కారణమని ఆయన అన్నారు. ఇకపై మీడియా అకాడమీకి నియమించే వ్యక్తులను కేవలం అకాడమీ పనులకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాహితం కోసం ప్రభుత్వం చేస్తున్న పనులకు తెలంగాణ జర్నలిస్టుల మద్దతు కూడ కట్టడంలో వైఫల్యం చెందిన కొందరు నాయకులు ఒకటి రెండు నెలల్లో ముగియబోతున్న తమ పదవులు కాపాడుకునేందుకు కొత్త వేషాలతో ముందుకు వస్తున్న విషయాన్ని రాష్ట్రంలోని జర్నలిస్టులు గమనించాలన్నారు. అలాంటి వ్యక్తులు జర్నలిస్టు సంఘాల కంటే, డ్రామా కంపెనీలు నడుపుకుంటే బాగుంటుందని సూచించారు. సమావేశంలో డబ్ల్యుజేఐ జిల్లా అధ్యక్షుడు దారం జగన్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మొగురం రమేష్, కోశాధికారి చిటుమల్ల మహేందర్ పాల్గొన్నారు.

# బహిరంగ సభను జయప్రదం చేయండి

మొదటి పేజీ తరువాత..

సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, సిఐటియు అఖిల భారత అధ్యక్షులు కె.హేమలత, జాతీయ కోశాధికారి ఎం. సాయి బాబులు ముఖ్య అతిథిలుగా హాజరు కానున్నారు. మహాసభను సిఐటియు అఖిల భారత ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ ప్రారంభిస్తారు. రాష్ట్రంలోని కార్మిక సంఘాల నేతలు కూడా హాజరవుతారని వారు తెలిపారు. ఈ మహాసభ నిర్వహణకు జిల్లాల్లో అసంఘటిత రంగ కార్మికుల నుండి, స్కీం వర్కర్లతోపాటు ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు సహాయ సహకారాలు అందిస్తున్నారని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సభలకు వచ్చే ప్రతినిధులకు బస ఏర్పాట్లు కూడా చేస్తున్నారని తెలిపారు.

మహాసభలను ఒక కీలకమైన సందర్భంలో జరుపుకుంటున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మొత్తం కార్మిక వర్గానికి ఉచ్చు బిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. యాజమానుల, కార్పొరేట్ల గరిసెల్లోకి లాభాల వరద పారించేందుకు నేడు లేబర్ కోడ్లను అమలు చేస్తున్నామని ప్రకటించందన్నారు. కార్మిక హక్కులను తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయకుండా తిరస్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు 4 లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఎస్వీ రవ, బి.ఎస్.రావ్, రాష్ట్ర కార్యదర్శులు ఎం.పద్మశ్రీ, వి.శ్రీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న, వి. సుధాకర్, ఎ. సునిత తదితరులు పాల్గొన్నారు.



# పనుల్లో వేగం పెంచాలి

మొదటి పేజీ తరువాత..

డిజిటల్ మీడియా కమ్యూనికేషన్ కమిటీల అధ్యక్షులు, టీం సభ్యులతో ప్రత్యేకంగా భేటీ అయి డిప్యూటీ సీఎం సమీక్షించారు. అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ప్రతి విభాగంలో పనిచేస్తున్న బృంద సభ్యుల తో డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా వారి వద్దకు వెళ్లి మాట్లాడి పనులు జరుగుతున్న తీరును, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనుల్లో వేగం పెంచడంతోపాటు నాణ్యత, స్పష్టత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గత కొద్దిరోజులుగా వార్ రూమ్ లో విజన్ డాక్యుమెంట్ రూపకల్పన పై సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వార్ రూమ్‌ను సందర్శించారు. రేపటి నుంచి మంత్రులు సైతం వార్ రూమ్ ను సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించనున్నారు. డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశంలో సీనియర్ అధికారులు సవ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సందీప్ కుమార్ సుల్తానియా, అజిత్‌రెడ్డి, ప్రభుత్వ మీడియా సలహాదారు శ్రీరామ్ కర్రీ తదితరులున్నారు.

# 'డిఫెన్స్ స్ట్రాటజిక్ హబ్ ఆఫ్ ఇండియా'గా తెలంగాణ



మొదటి పేజీ తరువాత..

పరిస్థితుల్లో డ్రోన్ల తయారీలో స్వయం సమృద్ధిని సాధించడం జాతీయ భద్రతకు అత్యంత అవసరమన్నారు. 2030 నాటికి దేశీయ డిఫెన్స్ యూఏవీ, డ్రోన్ మార్కెట్ వాల్యూ 4.4 బిలియన్ డాలర్లు, 5 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశముందన్నారు. ఈ పరిస్థితులను మనకు అనుకూలంగా మార్చుకునేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఎల్బిట్ సిస్టమ్స్, షీబెల్ లాంటి అంతర్జాతీయ డిఫెన్స్ దిగ్గజ సంస్థల తయారీ కేంద్రాలు హైదరాబాద్ లో ఉండటం 'రైజింగ్ తెలంగాణ'కు నిదర్శనమన్నారు. ఈ 16 ఎకరాల స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీలో ఏటా 300 వరకు వీటీఏటీ డ్రోన్లు తయారవుతాయన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి ఇక్కడ ఉత్పత్తి మొదలవుతుందని, ప్రొడక్షన్, రీపేర్, టెస్టింగ్... ఇలా అన్ని ఒకేచోట అందుబాటులో ఉంటాయన్నారు. కొత్తగా 300 మందికి హైవాల్యూ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో జేఎస్ డబ్ల్యూ డిఫెన్స్ ఫౌండర్ పార్థ్ జిందాల్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మోడల్ స్కూల్ టీచర్లకు సమ న్యాయం

టీఎస్‌యూటీఎఫ్ హర్షం

**వుదయం, హైదరాబాద్ ప్రతినిధి**

ఒకే పరీక్ష ద్వారా ఎంపికై రెండు విడతల్లో నియామకమైన మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు మెరిట్ ఆధారంగా సమన్యాయం జరిగేలా నోషనల్ సీనియారిటీని కల్పిస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ( టిఎస్ యుటిఎఫ్) హర్షం వ్యక్తంచేసింది. 12 సంవత్సరాలుగా జరిగిన అన్యాయం సరిదిద్దబడింది కానీ నోషనల్ సీనియారిటీ వలన కలిగే ఆర్థిక ప్రయోజనాలను వాస్తవంగా నియామకమైన తేదీ నుండి కల్పించాల్సి ఉండగా అందుకు భిన్నంగా 1.04.2025/1.07.2025 నుండి మాత్రమే కల్పించడం అన్యాయం. రాష్ట్ర ప్రభుత్వం తన ఉత్తర్వులను సవరించి నిబంధనల మేరకు నియామకపు తేదీ నుండి ఆర్థిక ప్రయోజనం కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ వెంకట్ డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.